# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, నవంబరు 11, 2002

11వ శా. స. **IX** స. వాల్యూం -- **VIII** నంబరు -- 1

శక సంవత్సరము - 1924, కార్తీకం - 20

## MONDAY, THE 11th NOVEMBER , 2002

**11 L.A. IX S. VOL-- VIII No. - 1**

20 - KARTIK , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( తొమ్మిదవ సమావేశము : ఒకటవరోజు )
సోమవారము, నవంబరు **11, 2002**
సభ ఉ. గం. **9.30** ని. లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. ప్రకటన

   పానెల్ ఛైర్మన్ నియామకం గురించి
4. సంతాప ప్రతిపాదనలు

   కొంతమంది మాజీ శాసనసభ్యుల మృతిపట్ల
5. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
6. లఘుచర్చ

   ''రాష్ట్రంలో నెలకొని వున్న అనావృష్టి పరిస్థితి మరియు ప్రభుత్వం తీలకున్న సహాయక చర్యలు'' గురించి

------------

## సభా కార్యక్రమము

(సభ ప్రారంభం కాగానే కాంగ్రేస్, బి.జె.పి., సిపిఐ–ఎం, టిఆర్ఎస్ కు చెందిన గౌరవ సభ్యులు ఒక్కుమ్మడిగా లేచి నిలుచున్నారు. '' కరువు ప్రాంతాలలో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.1500 చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలి'', ''కరువు ప్రాంతాలలో బలవంతపు వసూళ్లను నిలిపివేయాలి'', ''మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే ప్రారంభించాలి'', ''కరువు ప్రాంతాలలో విద్యుత్ బకాయిలను మాఫీ చేయాలి'', రైతులకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలి'' అని నినాదాలు చేస్తూ నినాదాలు వ్రాసిన

ప్లేకార్డ్స్‌ను కాంగ్రెస్ సభ్యులు ప్రదర్శించారు. కాంగ్రెస్, బి.జె.పి., సిపిఐ-ఎం సభ్యులు తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలపై మాట్లాడడానికి ప్రయత్నించారు)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట): అధ్యక్షా, రాష్ట్రంలో కరువు ఉంది, పశువులకు గడ్డి కూడా లేదు. కరువు పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయి......

శ్రీ పి. వేణుగోపాల్‌రెడ్డి (కావలి): కరువుతో ప్రాణాలు పోతున్నాయి...

MADAM SPEAKER: There is one adjournment motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding failure of the Government in providing adequate relief to the people in the severe drought conditions prevailing in the State. There is another adjournment motion given notice of by Sri N.Indrasena Reddy and others regarding unprecedented drought conditions prevailing in the State. The third adjournment motion is given notice of by Sri Nomula Narsimhaiah and another regarding failure of the Government in providing adequate relief to the people in the severe drought conditions prevailing in the State.

All the adjounment motions are disallowed.

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయము)

ప్లీజ్, చెప్పేది వినండి, సివియర్ డ్రౌట్ కండిషన్ పైన డిస్కషన్‌కు ఎలా చేయాలని కోరుతూ గవర్నమెంట్ కూడా నాకు ఒక లెటర్ పంపించడం జరిగింది. క్వశ్చన్ అవర్ తరువాత డ్రౌట్ కండిషన్స్‌పై డిస్కస్ చేద్దాము........

SRI K.R. SURESH REDDY(Balkonda): Can the Government make a statement before that?

MADAM SPEAKER: I will allow discussion after Question Hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### కాలుష్యకారక వాహనాల రద్దు

ప్రశ్న నెం . 1 (5600)

శ్రీ డి. ఉమామహేశ్వరరావు(నందిగామ) : గౌరవనీయులైన రవాణాశాఖా మంత్రిగారుదయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) వాయు కాలుష్యాన్ని వెదజల్లుతున్నట్టి వాహనాలను మొదట రాష్ట్ర రాజధానిలో, అటుపిమ్మట జిల్లా ప్రధాన కార్యస్థానాలలో తొలగించాలనిప ప్రభుత్వం ఉద్దేశిస్తున్న మాట వాస్తవమేనా?

(ఆ) సదరు ప్రణాళికను అమలుపరచనట్లయితే జంట నగరాలలో, ఆ చుట్టుప్రక్కల సుమారు నాలుగువేల ప్రభుత్వ వాహనాలను తొలగించవలసివస్తున్న మాట వాస్తవమేనా?

(ఇ) అయితే సదరు ప్రణాళిక అమలు ప్రస్థుతం ఏ దశలో ఉంది?

**రవాణా శాఖా మంత్రి (శ్రీ ఎం . దామోదర్‌రెడ్డి) :**

(అ) లేదండీ

(ఆ) లేదండీ

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, కాలుష్య నివారణకు సంబంధించిన ప్రశ్నను మీరు మొట్టమొదటి ప్రశ్నగా అనుమతించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అసలు రాష్ట్ర వ్యాపితంగా ఎన్ని వాహనాలు ఉన్నాయి? జంట నగరాలలో ఎన్ని వాహనాలు ఉన్నాయి? ప్రజలు వాహన కాలుష్యం బారిన పడకుండా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటోంది? ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి ఏమి చర్యలు తీసుకొంటోంది? అదేవిధంగా పొల్యూషన్ కంట్రోలు బోర్డువారు శాస్త్రీయంగా సర్వే చేసిన ప్రకారం కాలం చెల్లిన వాహనాలు ఎన్ని ఉన్నాయి? ఆర్.టి.సి.పరంగా, ప్రభుత్వపరంగా వీటిని తొలగించడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు. ఇక కాలుష్య తనిఖీ కేంద్రాలను ఆధునీకరించడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు? రాష్ట్రంలో కాలుష్య తనిఖీ కేంద్రాలు ఎన్ని ఉన్నాయి? వీటి ద్వారా ఎన్ని వాహనాలను తనిఖీ చేసారు? వాహన కాలుష్యాన్ని అరికట్టడానికి ప్రజలలో ఏవిధంగా చైతన్యాన్ని తీసుకువస్తున్నారని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ యం . దామోదర్‌రెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర వ్యాపితంగా టూ వీలర్స్‌గాని, ఫోర్ వీలర్స్‌గాని, హెవీ వెహికిల్స్‌గానీ దాదాపు 46 లక్షల వెహికిల్స్ ఉన్నాయ్లు 15 సంవత్సరాలు దాటిన వెహికిల్స్ వల్ల పొల్యూషన్ వస్తుందనే ఉద్దేశంతో ఈమధ్యన సబ్-కమిటీ రెకమండేషన్స్ ప్రకారం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ కూడా ఒక సర్క్యులర్‌ను జారీ చేయడం జరిగింది . ప్రధానంగా ప్రభుత్వ శాఖలకు చెందిన 477 వెహికిల్స్‌ను ఐడెంటిఫై చేయడం జరిగింది. ఇప్పటికి 17 వెహికిల్స్‌ను కండమ్ చేయడం జరిగింది. పొల్యూషన్ వస్తున్న వెహికిల్స్ ఏవైతే ఉన్నాయో వాటిని దశలవారీగా కండమ్ చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పటివరకు ఆంధ్ర ప్రదేశ్‌లో 15 సంవత్సరాలు దాటి కాలుష్యానికి కారణమౌతున్న వాహనాలు దాదాపు 8 లక్షల 10 వేలు ఉన్నాయి. ట్విన్ సిటీస్‌లో దాదాపు 2 లక్షల 16 వెహికిల్స్ ఉన్నాయి. వాహన కాలుష్యాన్ని నివారించేందుకు రాష్ట్ర వ్యాపితంగా 312 పొల్యూషన్ టెస్టింగ్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాదులో దాదాపు 108 టెస్టింగ్ సెంటర్స్ ఉన్నాయి. అంతులో 95 టెస్టింగ్ సెంటర్స్‌ను కంప్యూటరైజ్ చేయడం కూడా జరిగింది. వీటిద్వారా ఇప్పటికి రాష్ట్ర వ్యాపితంగా 9 లక్షల 43 వాహనాలు పి.యు.సి. సర్టిఫికేట్లను తీసుకోవడం జరిగింది . మిగతా వెహికిల్స్‌కు కూడా పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికేట్ తీసుకొనేట్టు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ సర్టిఫికేట్లను తీసుకోని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. వేణుగోపాల్‌రెడ్డి : అధ్యక్షా, ఈ పొల్యూషన్ సమస్య ఎట్లా వుందంటే ఒక రకంగా ఇది ప్రజలకు హాని చేయడమే కాకుండా సేవింగ్ దృష్ట్యా చూసినా నష్టం వస్తోంది. ఎందుకంటే కాలుష్యం వెదజల్లే వాహనాలు మైలేజ్ తక్కువ ఇస్తున్నాయి.ఆయిల్‌గానీ, డీజీల్‌గానీ వాడినప్పుడు మైలేజ్ తక్కువ రావడంవల్ల ఫ్యూయల్ కన్జమ్షన్ ఎక్కువై నష్టం వస్తోంది. ఇక సిటీలో మనం చూస్తున్నాం, 30, 40 సంవత్సరాల క్రితం ఫోర్డ్ కంపెనీ వాహనాలు కూడా అక్కడక్కడా కనపడుతున్నాయి. వాటివల్ల యాక్సిడెంట్స్ కూడా జరుగుతుండడం పేపర్లలో చూస్తున్నాం .ఈరకంగా రకరకాల ఇబ్బందులు వున్నాయి కాబట్టి

జిల్లాలలోగాని, రాజధానిలోగాని 15 సంవత్సరాలుదాటిన వాహనాలనన్నింటినీ రద్దుచేసి పొల్యుషన్ బారినుండి, యాక్సిడెంట్ల బారినుండి ప్రజలను కాపాడవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి) : మేడం, వాయి కాలుష్యానికి కారణమౌతున్న నాలుగు వేల వాహనాలను రద్దు చేస్తామని మంత్రిగారు చెప్పారు. ఏ ప్రాతిపదికపై వాటిని రద్దు చేస్తున్నారు? ఇక రెండవది ఏమిటంటే పాత వాహనాలవల్లే కాదు, కొత్త వాహనాల వల్ల కూడా కాలుష్యం ఏర్పడుతోందనే మాట వాస్తవం . ఎందుకంటే ఈ మధ్యన లారీలుగాని, పెట్రోలుతో తిరిగే ఆటోలలోగాని, కార్లలోగాని కిరోసిన్‌ను వాడడం జరుగుతోంది. కిరోసిన్ వాడడంవల్ల కొత్త వాహనాల వల్ల కూడా కాలుష్యం ఏర్పడుతోంది. డిజీల్ ధర 21 రూపాయలు అయినందున కిరోసిన్ 8, 9 రూపాయలకే లీటరు దొరుకుతోంది కాబట్టి పెట్రోల్, డిజీల్‌కు బదులుగా కిరోసిన్‌ను వాడుతున్నారు. దీనిని అరికట్టకపోతే పాతవాహనాలకంటే కొత్త వాహనాలవల్లే కాలుష్యం పెరిగిపోయే ప్రమాదం ఉంది. ఇక మూడవ విషయం ఏమిటంటే ఈమధ్యన కాలుష్యం టెస్ట్ చేస్తున్నాం . అయితే కాలుష్యాన్ని వెదజల్లే వాహనాలవారికి విధించే పెనాల్టీ నామినల్‌గా వుంటోంది. దానిని పెంచితే తప్ప వాహన కాలుష్యం కంట్రోల్ కాదు. నేను చెప్పిన మూడు అంశాలపై చర్య తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

ఉ.9.40

శ్రీమతి ఎన్ . రాజ్యలక్ష్మి (వెంకటగిరి)- ఈ ప్రశ్న వాయుకాలుష్యానికి సంబంధించింది అయినా కూడా జంటనగరాలలో వాయుకాలుష్యంతోపాటు శబ్దకాలుష్యం కూడా ఎక్కువ వున్న విషయం అందరికి తెలుసు . వాయుకాలుష్యంతోపాటు శబ్దకాలుష్యాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నారో మంత్రిగారు తెలియచేయాలని కోరుతున్నాను .

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం)- రాష్ట్రంలో వాయుకాలుష్యంతోసహా రాష్ట్రంలో నాఫ్తా అక్రమ రవాణా బాంబె నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కోస్తా ఆంధ్ర ఏరియాలో అక్రమ రవాణా జరుగుతోంది . ఒఎన్‌జిసి క్రూడ్ అయిల్ ఉపయోగించడం వలన కాలుష్యం పెయగుతున్నది . నాఫ్తాను అక్రమ రవాణా చేయకుండా నివారించడానికి రవాణాశాఖ వారు చర్య లు తీసుకుంటున్నారా?

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్)- మంత్రిగారు పొల్యుషన్‌ను ఎక్కువగా విడుదల చేస్తున్న వాహనాల సంఖ్యను చెప్పారు . ప్రభుత్వం వాడుతున్న వాహనాలను కూడా ఆపు చేశారా లేదా? రెండవది - దానికి సంబంధించిన సమాచారం మీ దగ్గర వుందా? ఇప్పుడు వున్న పరిస్థితుల్లో హైదరాబాదుకు సంబంధించి పాత బోయిన్ పల్లిలో చెత్తను తీసుకెళ్లి అక్కడ తగలపెట్టడం వల్ల అక్కడ ప్రజలు రెండు,మూడు గంటలు ఇబ్బంధి పడుతున్నారు . ఇంకొక 5 కి .మి . దూరం పోవడానికి ఏమి ఇబ్బంధి వస్తుంది? అన్ని వర్గాల నాయకులు ప్రభుత్వానికి ఈ విషయం చెప్పారు . అది జరగడం లేదు . ఈ ప్రశ్నకు సంబంధం కాకపోయినా మంత్రిగారు సమాధానం చెప్పాలి

శ్రీ ఎం . దామెదర్ రెడ్డి- అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియచేసినట్లు, ఇంతకు ముందు నేను మీ దృష్టికి తెచ్చాను . రాష్ట్ర వ్యాప్తంగా 15 సంవత్సరాలు పైబడిన వాహనాలు 8 నుంచి 10 లక్షల వరకు వున్నాయి . ట్విన్ సిటిస్‌లో 2 లక్షల 16 వేల వాహనాలు ఐడెంటిఫై చేయడం జరిగింది . ప్రభుత్వానికి సంబంధించి ట్విన్ సిటిస్‌కు సంబంధించి 477 వాహనాలను ఐడెంటిఫై చేశాము . 10 వేల కేసుల్లో కండెం చేశాము . దశల వారిగా బడ్జెట్ లభ్యతనుబట్టి కొత్త వాహనాలను తీసుకోవడంగాని, పర్‌చేజ్ చేయడంగాని, రెంటు బేసిస్‌పై గాని తీసుకోవడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది . ట్విన్ సిటిస్‌లో ప్రభుత్వ పరంగా కండెం చేరిడానికి ప్రయత్నం చేస్తున్నాము . శ్రీ గద్దె బాబూరావుగారు తెలియచేసినట్లు కొత్త వాహనాలలో

కూడా పొల్యుషన్ వుంది . దానికి పొల్యుషన్ సర్టిఫికెట్ అవసరం లేదు . పొల్యుషన్ సర్టిఫికెట్ 6 నెలల వరకు వాలిడిటి వుంటుంది . ఆ తరువాత మళ్లి తీసుకోవాలి . ఈ పొల్యూషన్‌ను కంట్రోలు చేయడానికి 5 టాస్క్‌ఫోర్సు టీములను కూడా ఏర్పాటు చేశాము . వారు ప్రతి రోజూ చెక్ చేయడం , ఫైన్ వేయడం జరుగుతున్నది . వెంటనే రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు . కాలుష్యం గురించి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో చైతన్యవంతం చేయడం జరుగుతోంది . ఇది కేవలం ప్రభుత్వ బాధ్యత కాకుండా ప్రతి ఒక్కరు కూడా, అన్ని రాజకీయ పార్టీల వారు కూడా భాగస్వామ్యం పంచుకుని కాలుష్యాన్ని నివారించడానికి ప్రయత్నం చేయాలి . అందరు కృషి చేయాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . ప్రభుత్వం కూడా చిత్తశుద్దితో వుంది . ఓల్డు వెహికిల్స్ వాడినప్పటికి ఎప్పటికప్పుడు పొల్యుషన్ సర్టిఫికెట్ తీసుకోవాలి . లేనిచో సీరియస్ ఏక్షన్ తీసుకోవడానికి ప్రభుత్వం చిత్త శుద్ధితో వుంది.

## రాష్ట్రంలో వర్షాభావ మండలాలుగా ప్రకటించుటకు మార్గదర్శక సూత్రాలు

ప్రశ్న నెం . 2 (5440)

S/Sri M.V.Mysura Reddy(Kamalapuram), J.C.Diwakar Reddy(Tadipatri), T.,Jeevan Reddy(Jagityala), Kanna Laxmi Narayana(Pedakurapadu) and S.Chandra Sekhar(Palair) - Will the Minister for Revenue be pleased to state:

(a) Whether it is a fact that Government have issued certain guidelines for the declaration of drought mandals in the State.
(b) If so, what are they?

**MINISTER FOR REVENUE (SRI P.ASHOK GAJAPATHI RAJU):**

(a) Yes.
(b) As per the instructions of "Drought Manual", the proposals for declaration of drought should be examined with reference to the following 4 norms and the District Collectors should send specific report to the Government taking mandal as a unit.

1) Deficiency in rainfall of 25% and above in mandals where the annual normal rainfall is more than 1000 mm., 20% and above in mandals where the annual normal rainfall is 750 mm to 999.9 mm and 15% and above in mandals where the annual normal rainfall is less than 750 mm i.e., 740.9 mm.

2)Compression/reduction in the cropped areas of 50% and above under all principal crops.

3)Normal reduction in crop yields of 50% and above, comparative with average yields. However, in the case of high input oriented (seed rate heavy and cost also prohibitive) crops like groundnut, bengal gram, hybrid sunflower etc., reduction in yield of 40% and above also should be reckoned as affected by drought, yield compared with previous 5 years.

4)Dry spells and its impact on crop damages.

For considering declaration of drought, out of the four norms suggested, the first norm of rainfall deficiency must be compulsory and out of the remaining three norms any two norms must be fulfilled.

Madam Speaker, we are having a discussion on drought coming up after Question Hour. If this is also clubbed, it will be meaningful. That is my submission to you.

SRI J.C.DIWAKAR REDDY: There are specific questions, Madam.

డా . ఎం .వి . మైసూరారెడ్డి – స్పీకర్ మేడమ్, మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను . మంత్రిగారు మీరు ఇచ్చిన ఆన్సర్‌ను చూడండి? వార్షిక సాధారణ వర్షపాతం 1000 ఎంఎం. పైబడి వున్నట్టి మండలాలలో వర్షపాతంలో లోటు 25 శాతం, అంతకు పైబడి వార్షిక సాదారణ వర్షపాతం 750 ఎంఎం . నుండి 999.9 ఎంఎం . వరకు వున్నట్టి మండలాలలో వర్షపాతం లోటు 20 శాతం, అంతకు పైబడి వార్షిక సాధారణ వర్షపాతం 750 ఎంఎం . కంటె తక్కువ అంటె, 749.9 ఎంఎం . వరకు వున్నట్టి మండలాలలో వర్షపాతం లోటు 15 శాతం అంతకు పైబడి వున్నప్పుడు అని అన్నారు . జూలైలో జివొ నెం . 466 ఇష్యూ చేశారు . అందులో 836 మండాలలు డిక్లేర్ చేశారు . మళ్లీ ది . 8-10-2002న జి వొ నెం . 687 ఇచ్చారు . 89 మండాలాలను ఏడ్ చేశారు . మీరు సాధారణ వార్షిక వర్షపాతాన్ని తీసుకొని ఇస్తామని ఫస్టు గైడ్‌లైన్ పెట్టారు అనిచెప్పారు . అనావృష్టి ప్రాంతాలను ప్రకటించడాన్ని పరిశీలించడం కోసం, సూచించిన 4 షరతులకు గాను, మొదటి షరతు అయిన వర్షపాతం తగ్గుదల తప్పనిసరిగా వుండాలి . మిగిలిన మూడు షంతులలో ఏ రెండు షరతులైనా తప్పనిసరిగా కలిగి వుండాలి అని జులైలో డిక్లేర్ చేశారు . మొదటిది తప్పుగా తీసుకున్నారు . మిగతా రెండు షరతులలో ఏమి తీసుకున్నారు? అదిచెప్పితే, నా అనుబంధ ప్రశ్న వేస్తాను .

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam, I have already mentioned the criteria. It is the same criteria.

డా . ఎం .వి . మైసూరారెడ్డి – మీరు వార్షిక సాధారణ వర్షపాతానికి సంబందాంచిన దానికి జూలైలో జీవో ఇష్యూ చేశారు . మళ్లీ రెండవ కండిషన్ ఇచ్చారు . మీరు దీని గురించి చెప్పితే నేను అనుబంధ ప్రశ్న అడుగుతాను .

SRI P. ASHOK GAJAPTHI RAJU: Madam Speaker, Hon'ble Member knows and we also know that there are south-west and north-east monsoons.

డా . ఎం .వి . మైసూరారెడ్డి – నాలుగు షరతులలో మిగతా రెండు షరతులు వుండాలి అన్నారు .

మేడమ్ స్పీకర్ – డీటేల్డుగా కరువుపై చర్చలో మాట్లాడండి? ...

డా . ఎం .వి . మైసూరారెడ్డి – దాటవేసేది లేదు – ఆ షరగతుల గురించి చెప్పితే బాగుంటుంది . మిగతా షరతులు ఏమి అంగీకరించారు?

ఉ. 9.50

ఆ సమాధానం వస్తేనే అడగగలుగుతాము. మంత్రిగారు సమాధానం చెప్పకపోతే ఎట్లా? చెప్పమనండి.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు: మేడమ్ స్పీకర్, దురదృష్టం ఏమిటో కానీ ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రతినిధులందరూ కరవు సమస్య అంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగానే ఉంటారు. డెఫిసిట్ రెయిన్‌ఫాల్ ఉంది కనుకనే ప్రకటించారు. వారి లీడర్ కానీ వారు కానీ వ్యతిరేకంగానే మాట్లాడుతారు. ఏం చెయ్యమంటారు మమ్మల్ని?

డా. ఎం.వి. మైసూరా రెడ్డి: మేడమ్, మంత్రిగారు ఈ విధంగా సమాధానం ఇవ్వడం చాలా దురదృష్టం. కరవుతో ప్రజలు బాధ పడుతుంటే, కనీసం ఆ షరతులు ఏమిటి అనేది చెప్పాలి కదా? అనావృష్టి ప్రాంతాలను ప్రకటించడాన్ని పరిశీలించడం కోసం సూచించిన నాలుగు షరతులకు గాను మొదటి షరతు అయిన వర్షపాతం తగ్గుదల తప్పని సరిగా ఉండాలి, మిగిలిన మూడు షరతులలో ఏ రెండు షరతులయినా తప్పని సరిగా కలిగి వుండాలి అని చెప్పారు. ఆ రెండు షరతులు ఏమిటి? వారి సమాధానంలోనే షరతులు అని చెప్పారు. మూడవ ప్రశ్నకు సమాధానంగా ''సగటు దిగుబడులతో పోల్చినప్పుడు, పంట దిగుబడులలో50 శాతం అంతకు పైబడి తగ్గుదల ఏర్పడడం. అయితే, వేరుశెనగ, హైబ్రీడ్ సన్‌ఫ్లవర్ మొదలైనటు వంటి అధిక పెట్టుబడితో కూడిన పంటలు (విత్తనం రేటు ఎక్కువ, నిర్ధారణ లేని వ్యయం) విషయంలో దిగుబడిని గత 5 సంవత్సరాలతో పోల్చి చూడగా 40 శాతం, అంతకు పైబడిన తగ్గుదలను కూడా అనావృష్టి పీడితంగా లెక్కించాలి'' అని చెప్పారు. ఈ మూడవ లేదా నాలుగవ షరతులను ప్రభుత్వం అంగీకరించిందా? మొదటి షరతు మీదనే కరవును డిక్లేర్ చెయ్యడం కాదు. ఏ వర్షాభావ పరిస్థితుల వల్ల పంట నష్టం జరిగింది, ఏ ఏ జిల్లాలలో డిక్లేర్ చేశారు? జులైలో 836 మండలాలను, అక్టోబర్‌లో 89 మండలాలను డిక్లేర్ చేశారు. వాటికి సంబంధించి మూడు, నాలుగవ షరతులలో ఏదో ఒకటి ఉంటుంది కదా? వేరుశెనగకు పంట నష్టం జరిగింది. విత్తనం వేశారు. పంట నష్టపడింది. దానిని ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తారా? ఏమీ లేకుండా, రాజకీయం చేస్తున్నారని మమ్మల్ని అనడం ఏమిటి? రాజకీయం చేసింది ప్రభుత్వం కానీ మేము కాదు. పంట నష్టం జరిగిన దానికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారా?

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు: నష్టం జరిగిందనేది అందరికీ తెలిసిన విషయమే. నష్టం జరిగితే మనకు నార్మ్స్ ఉన్నాయి. వేరే ప్రశ్న అయినా డిస్కషన్ జరుగుతుంది కనుక డిస్కషన్‌లో చెబుతాము. Hon'ble Member has read it. I will also read out 3 and 4 norms again.

"Normal reduction in crop yields of 50% and above, comparative with average yields. However, in the case of high input oriented (seed rate heavy and cost also prohibitive) Crops like groundnut, Bengal gram, hybrid Sunflower etc., reduction in yield of 40% and above also should be reckoned as affected by drought, yield compared with previous 5 years. Dry spells and its impact on crop damages. It is in the Manual. We will be following it. In fact, if there is any error, it is in favouring the farmer. There is no other thing. People who are in distress are in need of Government succour. Let us be together in extending succour to the farmers. "

మేడమ్ స్పీకర్: డిస్కషన్ ఉంది కనుక అప్పుడు మాట్లాడండి.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి: కరవు మీద చర్చ జరిగితే చాలా విషయాలు వస్తాయి. అయితే ఈ ప్రశ్న క్రాప్ లాస్‌కు సంబంధించినది. నష్టం జరిగింది. పూర్తిగా పంట చేతికి రాలేదు. వేరుశెనగ కానీ వేరే పంటలలో కానీ కనీసం విత్తనాలకయినా రాలేదు. మేతకు కూడా రాలేదు. అటువంటి నష్టం జరిగింది. ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో సెంట్రల్ గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ఇచ్చింది. ఆ గైడ్‌లైన్స్ చూసుకోండి. F.No.39/2000 NDM అందులో ఇచ్చారు. అగ్రికల్చర్ క్రాప్స్‌కు, హార్టీకల్చర్ క్రాప్స్‌కు ఇన్‌పుట్ సబ్సిడీ హెక్టారుకు రు. 1000 ఇవ్వాలన్నారు. ఇచ్చారా, లేదా? జులైలో డిక్లేర్ చేసిన తరువాత, పంట నష్టం జరిగితే నష్ట పరిహారం ఇవ్వకపోతే ఎట్లా? అందరం కలసి కూర్చుందాము అంటే ఎట్లా? ఊరకే డిక్లేర్ చేస్తే సరిపోతుందా? నష్ట పరిహారం ఇచ్చారా అంటే మంత్రిగారు చెప్పాలి కదా?

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: అనంతపూర్ జిల్లాలో కంటిన్యుయెస్‌గా కరవు ఉందనేది ఈ సభలో చాలాసార్లు ఒప్పుకున్నారు. రాయలసీమ, తెలంగాణా జిల్లాలలో ప్రత్యేకించి అనంతపూర్‌లో కరవు పరిస్థితులలో ప్రథమ స్థానంగా ఉందని ప్రభుత్వమే చాలా సార్లు చెప్పింది. 63 మండలాలు ఉంటే ఒక మండలంలో మాత్రం కరవు డిక్లేర్ చెయ్యలేదు. దురదృష్టం కొద్దీ ఆ మండలం నా నియోజక వర్గంలో ఉంది. కనుకనే వివక్షతతో రాజకీయంగా డిక్లేర్ చెయ్యలేదా అనేది స్పష్టం చెయ్యాలి. అంతే కాదు. ఈ డ్రౌట్ మాన్యువల్ ఎప్పటిది? క్రొత్త మాన్యువల్ తయారు చేసే అభిప్రాయం ఉందా?5 సంవత్సరాలలో పెట్టిన పంటను చూసుకుని దానిలో 60 శాతం ఉంటే కరవు మండలం కాదనేది డిక్లేర్ చేస్తున్నారు. వేరుశెనగ ప్రధానమైన వాణిజ్య పంట. రాయలసీమలో మామూలు పంట అంటే ఎకరానికి 10 మూటలు వచ్చే అవసరం ఉంది. అనంతపూర్‌లో మాత్రం రెండు, మూడు మూటలు కూడా రావడం లేదు. ఒకటిన్నర, రెండు మూటలు వచ్చినా కరవుగా డిక్లేర్ చెయ్యడం లేదు. ఒకటి, రెండు మూటలు వచ్చాయి కనుక డిక్లేర్ చేసే అవసరం లేదనే మాట వస్తోంది. ఇన్స్యూరెన్స్ కూడా రావడం లేదు. దీనిపై ముఖ్యమంత్రిగారు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. పద్ధతి మార్చడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? ఇన్స్యూరెన్స్ స్కీమ్ మీద ప్రభుత్వం స్పష్టమైన విధానం చెప్పాలి.

శ్రీ టి. జీవన్ రెడ్డి: ఈ సంవత్సరం రాష్ట్రంలో ఉన్న ప్రతికూల వాతావరణ పరిస్థితులలో సాధారణంగా వచ్చే వర్షపాతం జూన్, జులై మాసాలలో రాకుండా అతి స్వల్ప వర్షపాతం నమోదయింది. ఆగస్ట్‌లో కరవు మండలాలను డిక్లేర్ చేశారు. మంత్రిగారు చెప్పినట్లుగా రెండు కండిషన్స్‌ను మాత్రమే పరిశీలించారు. వర్షపాతం, పంటల విస్తీర్ణం చూశారు. కరీంనగర్ జిల్లాలో 57 మండలాలకు 56 మండలాలలో అతి స్వల్ప వర్షపాతం నమోదయినట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. పంటల విస్తీర్ణత విషయానికి వస్తే 70 శాతం విస్తీర్ణత అని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. కరీంనగర్ జిల్లాలో పూర్తిగా కరవు డిక్లేర్ చేసి, సహాయ కార్యక్రమాలను చేపట్టవలసిన పరిస్థితిలో వివక్షత చూపుతున్నారు. వరంగల్ జిల్లాలో 50కి 50 మండలాలను కరవుగా డిక్లేర్ చేశారు. మాకేమో శ్రీరాంసాగర్ ఆయకట్టు ప్రాంతంలో ఉంది కనుక ఆ నెపంతో కొన్ని మండలాలను ఉపేక్షించారు. ఈ సంవత్సరం వర్షపాతం కొంత ఆగస్ట్‌లో వచ్చింది. ప్రభుత్వం కేవలం జూన్, జులైలో వర్షపాతం పరిగణనలోకి తీసుకుని, ఆగస్ట్ 1వ తేదీకి డిక్లేర్ చేశారు. కరీంనగర్ జిల్లాను పూర్తిగా వివక్షతకు గురి చెయ్యడం ఎంత వరకూ సమంజసం అని మంత్రిగారిని అడుగుతున్నాను. కరవు క్రింద ప్రకటించడానికి కొన్ని గైడ్‌లైన్స్ పెట్టారు. వాటిని ఉల్లంఘించడం ఎంత వరకూ సమంజసం?

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): కరవు క్రింద ప్రకటించడానికి ప్రధానమైనది వర్షపాతం. వర్షపాతాన్ని లెక్క వేసేందుకు మండలాలలోని ఎం.ఆర్.వో కార్యాలయంలో నమోదు కేంద్రాన్ని పెట్టారు. ఈ రోజు గల పరిస్థితులను చూస్తున్నాము. ఒక గ్రామంలో ఒక వీధిలో వర్షం పడితే, మరొక వీధిలో పడదు. ఒక ప్రాంతంలో వర్షపాతం తీసుకునేటప్పుడు దాని ప్రకారం లెక్క వెయ్యడం వల్ల మిగతా ప్రాంతాలు నష్టపోతున్నాయి. ఆ నియమం సడలించి, ఒక మండలంలో రెండు, మూడు ప్రాంతాలలో వర్షపాతం నమోదు చేసి, ఏవరేజ్ తీసుకుని చేస్తే, మేలు జరుగుతుంది. మంత్రిగారు దీనిని గురించి ఆలోచించాలి. మండలాన్ని కాకుండా, గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని చెయ్యాలనే ఆలోచన ఉన్నట్లు పత్రికలలో చూశాము. ఆ ఆదేశాలు జిల్లాలకు పంపారా? మండల వారీగా తీసుకుంటే చాలా వరకూ నష్టం జరుగుతుంది కనుక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుంటే, చాలా వరకూ మేలు జరుగుతుంది. ఆ విధంగా చెయ్యాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ 10.00

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మేడమ్. బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ ఉన్నాయి. మారుతున్న సీజనల్ కండిషన్స్‌కి అనుగుణంగా ఈ స్టాండింగ్ ఆర్డర్స్‌లో మార్పులు చేయాలి. అలా మార్పులు చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఉంటే దానిని ఎప్పటి లోగా ఈ మార్పులు చేసి కొత్త స్టాండింగ్ ఆర్డర్స్ తయారు చేస్తారు? నాగార్జున సాగర్ రైట్ కెనాల్స్ క్రింద ఈ మధ్య గాలంలో భగవంతుని మీద భారం వేసి నీరు వదులుతాము అని ఖరీఫ్ పంటకు నీరు వదిలారు. నీరు వదిలిన తరువాత కంటిన్యుయస్‌గా ఇస్తారనే నమ్మకంతో రైతులు దగ్గర దగ్గర 50 వేల ఎకరాల పైన నారు పోసుకున్నారు. సాగర్ నీరు వస్తుందనే ఉద్దేశంతో వారు నారు పోసుకున్న తరువాత భగవంతుని మీద భారం వేసి నీరు వదులుతామనుకున్నా నాగార్జున్‌సాగర్‌కు నీరు రాలేదు. కొన్ని ప్రాంతాలలో నాట్లు కూడా అయ్యాయి. నాట్లు అయిన తరువాత నీరు వదలడం ఆపేశారు. భగవంతుని మీద భారం వేసి నీరు వదులుతామని మీరు చెప్పిన దానిని బట్టి ఒక్కో రైతు మిమ్ములను నమ్ముకుని ఎకరానికి రెండు వేల రూపాయలు ఖర్చు పెట్టారు. ఆ ఖర్చులను ప్రభుత్వం రీఇంబర్స్‌మెంట్ చేస్తారా? ఇప్పుడు ఈ సాగర్‌లో నీళ్లు రాకపోవడం వల్ల ప్రభుత్వం కంటిన్యుయస్‌గా లాస్టియర్, ఈ ఇయర్ ఉన్న పరిస్థితులను బట్టి రైతులు ఎక్కువగా బావుల మీద ఆధారపడాలనే ఉద్దేశంతో మా ప్రాంతంలో బావులు తవ్వియచుకున్నారు. ఒక్కో బావికి రు.30, 40 వేలు ఖర్చు పెట్టిన పరిస్థితి ఉంది.

(బెల్)

మేడమ్ అందరికి కరవు రాకపోవచ్చు. కాని మా ప్రాంతంలో ఉంది. ఇప్పుడు ప్రశ్న వచ్చింది కాబట్టి అడుగుతున్నాము. అవకాశం ఇవ్వండి. ఈ డ్రౌట్‌కి ఇచ్చే రిలీఫ్ క్రింద బావులు తవ్వుకోవడానికి రైతులకు ఫైనాన్షియల్ ఎయిడ్ ప్రభుత్వం ద్వారా ఇస్తారా? రైతుల గురించి మనం ఆలోచన చేస్తున్నాము. రైతు కూలీల గురించి కూడా మనం ఆలోచన చేయాలి. రైతులు ఇంతకు ముందు ఒక పక్క నుంచి ఇంకో పక్కకు పని కోసం పోయేవారు. ఇప్పుడు ఎక్కడకు పోయినా పని దొరకని పరిస్థితి ఉంది. రైతు కూలీలను ఏ విధంగా ఆదుకుంటారు? రైతు కూలీలను ఆదుకోవడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తున్నదా? చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- అధ్యక్షా, కొంచెం కన్‌ఫ్యూజన్ వచ్చింది. ఇప్పుడు తమరు ప్రశ్న చూస్తే

a) Whether it is a fact that Government have issued certain guidelines for the declaration of drought mandals in the State.
b) If so, what are they?

అధ్యక్షా, తమరు కరవుపైన చర్చ గురించి దయతో అంగీకరించారు. అది క్వశ్చనవర్ తరువాత ఉంటుంది. దానిలో రావలసింది అంతా ఇక్కడ మాట్లాడితే we are converting the question hour into a discussion hour. This is the problem. I do not write questions for Dr.Mysura Reddy Garu, J.C.Diwakar Reddy Garu, Jeevan Reddy Garu, Kanna Laxmi Narayana Garu and S.Chandra Sekhar garu. I do not write their questions. They themselves have written their questions and they are asking the things beyond the scope.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మేము ఇప్పుడు అడిగిన దానికి సమాధానం చెప్పమనండి.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Since the discussion is coming up, I do not want to waste the time of the House. The only suggestion pertaining to Manual has come from Sri Atchannaidu. But village-wise, it might not be practicable. We will apply our minds to practical suggestions and see as to what can be done.

SRI J.C.DIWAKAR REDDY: What about my question? చాలా స్పెసిఫిక్‌గా అడిగాను. 62 మండలాలను కరవు మండలాలుగా డిక్లేర్ చేశారు. ఒక్క పెదమడుగూరు మండలం మాత్రం డిక్లేర్ చేయలేదు. అది ఎందుకు చేయలేదు? దానిని డిక్లేర్ చేసే ఆలోచన ఉందా అని అడిగాము. దానికి సమాధానం చెప్పకపోతే ఎలా?

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, J.C.Diwakar Reddy Garu is a signatory to this question. I do not draft his questions. He was kind enough to put them this way.

a) Whether it is a fact that Government have issued certain guidelines for the declaration of drought mandals in the States.

b) If so, what are they?

And I have answered them. The rest of it will come in the Debate. I have no intentions of hijacking the rights of the Members by coming in the way of Question hour.

SRI J.C.DIWAKAR REDDY: My question is very clear. చాలా స్పష్టంగా అడిగాము. 15 శాతం తక్కువ ఉంటే వాటిని కరవు మండలాలుగా డిక్లేర్ చేస్తామని వారు చెప్పారు. నేను అడుగుతున్నాను. అనంతపురం జిల్లాలో పెదమాడుగూరు మండలం కరవు మండలంగా డిక్లేర్ చేయాలి. కడప జిల్లాలో కూడా కొన్ని మండలాలు డిక్లేర్ చేయవలసి ఉంది. ఇవి కరవు మండలాలుగా రావా? వచ్చి ఉంటె ఎందుకు చేయలేదు? ఇప్పుడేమైనా చేస్తారా? 63 మండలాలకు గాను 62 మండలాలను డిక్లేర్ చేశారు. ఆ ఒక్క మండలం నా కాన్‌స్టీ్యయన్సీలో ఉందని చేయలేదా? ఇది రాజకీయమా? లేకపోతే ఏమైనా ఉందా? దానికి సమాధానం చెప్పండి.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- ప్రశ్న నేను అడగను. మేము రాజకీయం చేయడం లేదు. మీ విద్య మాకు రాదు. మీ నాయకురాలు ఇచ్చిన స్టేట్‌మెంట్ మేము ఇవ్వలేము. ప్రజలకు నిజంగా ఆంధ్ర రాష్ట్రంలో కరవు ఉంది. మేము నమ్ముతున్నాము. We have to extend succour to them. తమరు దయచేసి కలసి వస్తారని ప్రార్థిస్తూ, నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- ( తమ సీటు వదిలి ముందుకు వచ్చి ) 63 మండలాలను డిక్లేర్ చేయాలి. 62 మాత్రమే చేశారు. ఆ ఒక్క మండలం ఎందుకు చేయలేదని అడుగుతున్నాము. ఏ నారమ్స్ క్రింద ఇచ్చారు. The Hon'ble Minister has to answer for this question. My question is very clear.

SRI P.ASHOK GAJAPATHI RAJU: What is it that we have against one Mandal? First of all, what is the rainfall there? తమరు చెప్పి ఉంటే తెలిసి ఉండేది. తమరు చెప్పలేదు. నేను తెలుసుకుంటాను. First parametre is rainfall. Only then come other parametres.

శ్రీ జె. సి. దివాకర రెడ్డి:- అసలు రెయిన్ ఫాలే లేదు. పంటలు వేయలేదు. వేసిన పంట ఎండిపోయింది.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- కూర్చోండి. డిస్కషన్ ఉంది కదా. మీరు ఏమి మాట్లాడతారో అప్పుడు చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఏమి చెప్పినా గైడ్‌లైన్స్ ప్రకారం చేశారు. మీరు ఇక్కడ చెప్పారు. డిస్కషన్ జరుగుతుంది. డిస్కషన్‌లో క్లారిఫై చేస్తాము. అంత లోపల ఇన్‌ఫర్మేషన్ తెప్పిస్తాము.

SRI J.C.DIWAKAR REDDY: It is over. అంతే కాని మంత్రి గారు అలా ప్రొవొకేటింగ్‌గా మాట్లాడితే ఎలా?

MADAM SPEAKER: Question No.3(5384) is postponed at the request of the Member.

## అర్బన్ అగ్లోమరేషన్ బెల్టులోని మొరము త్రవ్వి తీయుటకై లీజుకిచ్చుట

ప్రశ్న నెం .4 ( .5207-H )

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి – గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?
అ)రాష్ట్రంలో పట్టణ విస్తరణ పరిధిలోని ప్రభుత్వ భూములను మైనింగ్ గ్రావెల్ (మొర్రం) కోసం కౌలుకిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ)అయితే అట్టి భూములు కౌలు కివ్వడం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం కాదా?
ఇ)బెల్ట్ భూమిగా ప్రకటించినట్టి రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ మండలం తొర్రూరు గ్రామ సర్వే నెం.383/1 లోని భూమిని కౌలు కిస్తున్న విషయం వాస్తవమేనా?
ఈ)అయితే అందుకు గల కారణాలేమిటి?

**గనులు, భూగర్భ శాఖ మంత్రి ( శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి)**

అ, ఆ) అవునండి. దరఖాస్తు చేసుకున్న ప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకుని రెవిన్యూ శాఖ నుంచి పూర్వానుమతి పొందిన తరువాత విధానాన్ని అనుసరించి అట్టి కౌళ్లను మంజూరు చేయడమైనది.
ఇ) లేదండి. సర్వే నెం.383/1 లో ఎటువంటి క్వారీ కౌలును మంజూరు చేయలేదు. అయితే ఈ గ్రామ సర్వే నెం.383 లో మొర్రం కోసం ఒక క్వారీ కౌలును మంజూరు చేయడమైంది.
ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– అధ్యక్షా, గవర్నమెంట్ ఈ సిటీ చుట్టుపక్కల ఉన్న మండలాల్లో రోజు రోజుకు కాలనీలు పెరుగుతున్నాయి కాబట్టి ఇవ్వకూడదు అన్నారు. మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు ఆ హక్కు లేదు. అందులో గవర్నమెంట్ ల్యాండ్స్ అసలు ఇవ్వకూడదు అని స్టాండింగ్ రూల్స్ ఉన్నాయి. ఉన్నా కూడా ఇన్‌డిస్క్రిమినేట్‌గా కొన్ని ప్లేసెస్‌లో ఇస్తున్నారు. రాయి కొట్టడానికి, మిగతా వాటికి ఇచ్చారు కాని గ్రావెల్‌కు ఇవ్వలేదు. అలాటిది ఇక్కడ ఎలా ఇచ్చారు? ఇచ్చిన దానిని మధ్యలో కాన్సిల్ చేస్తాము అన్నారు. కోర్టుకు పోయారు. కోర్టులో కూడా ఇవ్వడానికి ఆర్డర్స్ లేవు అన్నారు. ఇప్పుడు ఇచ్చాము కాబట్టి నార్మ్స్‌లో ఉన్నాయని చెప్పడం కరక్టు కాదు. వీటిని వెంటనే క్యాన్సిల్ చేసి ఈ రకంగా ఇచ్చిన వారిపైన గవర్నమెంట్ నార్మ్స్‌కు వ్యతిరేకంగా ఇచ్చిన వారి పైన ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీమతి ఏ. ఉమా మాధవరెడ్డి:– అధ్యక్షా, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ మండలంలో తొర్రూరు గ్రామంలో 9 ఎకరాలకు మొర్రం ల్యాండ్స్‌కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. బ్లాస్టింగ్‌కు ఎలాటి అవకాశం ఉండదు కాబట్టి రెవిన్యూ శాఖ వారిని అనుమతి కోరినప్పుడు రెవిన్యూ శాఖ వారు స్వయంగా తనిఖీ చేసి గ్రౌండ్ లెవల్ మేరకు మట్టి గుట్టలు తవ్వవచ్చని ఉన్న నిబంధన

మేరకు రెవిన్యూ శాఖ అనుమతి మేరకు మంజూరు చేయడం జరిగింది. తరువాత గనుల శాఖ వారు పబ్లిక్ ఇంటరెస్ట్‌తో లీజు రద్దు చేయడానికి ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. అది కోర్టులో ఉన్నందున లీజు రద్దు చేయలేకపోయాము. కోర్టు నుంచి వచ్చింది కాబట్టి లీజు రద్దు చేయడానికి కూడా నిర్ణయం తీసుకున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.
ఉ. 10.10

## ఎస్.సి. మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

ప్రశ్న నెం. 5 (5207-పై.)

సర్వశ్రీ మాతంగి నర్సయ్య(మైడారం), పి.వి. రత్నయ్య(సూళ్లూరిపేట), కె. జయరాం(సింగనమల), బి. రాజయ్య(పర్కాల్), ఎన్. స్వామిదాస్(తిరువూరు), శ్రీ శ్రీరామ్ భద్రయ్య(మహబూబాబాద్) - గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:-

(అ) షెడ్యూలు కులాల మహిళల ప్రయోజనం కోసం గ్రామీణ ప్రాంతాలలో స్వయం ఉపాధి పథకాలను అమలుపరచడానికి ప్రభుత్వ వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా?

(ఆ) అయితే, వాటి వివరాలేమిటి?

(ఇ) రాష్ట్రంలో డ్వాక్రా గ్రూపు క్రింద ఎంత మంది షెడ్యూలు కులాల మహిళలు ప్రయోజనం పొందారు?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జె.ఆర్. పుష్పరాజు)**

(అ) ఎ.పి.ఎస్.సి.సి.ఎఫ్.సి. తమ వార్షిక కార్యాచరణ ప్రణాళిక క్రింద గ్రామీణ ప్రాంతాలలోని షెడ్యూలు కులాల మహిళల కోసం వివిధ స్వయం ఉపాధి పథకాలను అమలుపరుస్తున్నది.

(ఆ) షెడ్యూలు కులాల మహిళలు ప్రయోజనం పొందుతున్న పథకాల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి:-

(ఐదు సంవత్సరాలకు)

| సంవత్సరం | భూమి కొనుగోలు | జోగినులు | మైక్రో క్రెడిట్ | ఇతర స్వయం ఉపాధి పథకాలు | ప్రయోజనం పొందిన షెడ్యూలు కులాల మహిళల మొత్తం సంఖ్య |
|---|---|---|---|---|---|
| 1998-99 | 7,372 | 1,873 | 48,535 | 21,579 | 79,359 |
| 1999-00 | 4,908 | 2,339 | 31,671 | 20,699 | 59,617 |
| 2000-01 | 4,435 | 652 | 21,952 | 10,386 | 37,425 |
| 2001-02 | 3,832 | 1,201 | 15,625 | 15,946 | 36,604 |
| 2002-03 (2002 సెప్టెంబర్ వరకు) | 1,411 | 1,709 | 6,246 | 5,772 | 15,138 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| మొత్తం | 21,958 | 7,774 | 1,24,029 | 74,382 | 2,28,143 |

------------------------------------------------------------------------------------------------

(ఇ) రాష్ట్రంలో డ్వాక్రా క్రింద ప్రయోజనం పొందినట్టి షెడ్యూలు కులాల మహిళల సంఖ్య 10.88 లక్షల మంది.

శ్రీ మాతంగి నర్సయ్య:- అధ్యక్షా, ప్రభుత్వం మహిళల అభ్యుదయం కోసం ఎన్నో పథకాలను ప్రవేశ పెడుతున్న ఈ తరుణంలో ప్రత్యేకంగా ఎస్.సి. మహిళల విషయంలో వారిని ముందుకు తీసుకుపోవడం కోసం ఏమైనా ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టే ఆలోచన వున్నదా? మన రాష్ట్రంలోని చాలా మంది మహిళలు ప్రభుత్వం చేపట్టిన ఎన్నో పథకాల ద్వారా చాలా అభివృద్ధిలోకి వచ్చారు. ఎస్.సి.లో చదువుకొనని మహిళలు చాలా మంది వున్నారు. చదువుకున్న కొందరికి ఉద్యోగాలు రాలేదు. అందరితో గాకుండా జనరల్‌గా ఎన్నో గ్రూపులలో ఒకరో, ఇద్దరో ఎస్.సి. మహిళలు వుంటే వుండవచ్చు కానీ అలా గాకుండా ఎస్.సి. మహిళలకు ప్రత్యేకంగా డి.ఆర్.డి.ఎ. ద్వారా కానీ, ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా కానీ ఏమైనా సహాయం చేయడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా?

డా. పి.వి. ర త్నయ్య:- అధ్యక్షా, ఇంతకు ముందు ఎస్.సి.లకు సెంట్ పర్శంట్ సెక్యూరిటీ లేకుండా ఎస్.ఎఫ్.సి.లో లోన్స్ ఇస్తూ వుండే వారు. కానీ ఈ రోజు75 శాతం సెక్యూరిటీ అడుగుతున్నారు. అలా గాకుండా ఎస్.సి. మహిళలకు సెంట్ పర్శంట్ సెక్యూరిటీ లేకుండా లోన్స్ ఇచ్చే ప్రతిపాదన ఏమైనా వున్నదా? అదే విధంగా డ్వాక్రా గ్రూప్స్‌కు ఇంతకు ముందు రూ.25,000 లు ఇచ్చే వారు. కానీ ఈ రోజు రూ. 10,000 మాత్రమే ఇస్తున్నారు. అలాగాకుండా ఎస్.సి.ల కోసం తిరిగి రూ. 25,000లు కేటాయించే ప్రతిపాదన ఏమైనా వున్నదా?

శ్రీ బి. రాజయ్య:- అధ్యక్షా, సమాజంలో సగభాగం స్త్రీలు వున్న ఈ తరుణంలో గతంలో ఏ ప్రభుత్వం స్త్రీలకు కేటాయించని విధంగా ఈ ప్రభుత్వంలో మన నారా చంద్రబాబునాయుడుగారు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి స్త్రీలలో చైతన్యంతో బాటు వారికి ఆర్థిక పరిపుష్టి కలిగించారు. రివాల్వింగ్ ఫండ్ అదే విధంగా మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వడం జరుగుతున్నది. గ్రూప్ లోనింగ్ వచ్చినప్పుడు డి.ఆర్.డి.ఎ. సబ్సిడీ ఇచ్చినప్పటికి అక్కడ వుండే బ్యాంక్స్ ముందుకు రాకపోవడం మూలంగా వాళ్లు అనుకున్న విధంగా ఎదగలేకపోవడం జరుగుతున్నది. గతంలో భర్త కానీ, తండ్రి కానీ బ్యాంక్స్‌లో అప్పు తీసుకుంటే అటువంటి వారికి తిరిగి లోను ఇచ్చే పరిస్థితి కనపడడం లేదు. అందుచేత ప్రభుత్వం జి.ఓ. ఇష్యూ చేసి వాళ్లకు ఎగ్జంప్షన్ ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? ఈ రోజు ఎస్.సి. మహిళలు వేరే గ్రూపుల తోటి కలిసి వున్నప్పుడు వాళ్లకు అనుకున్న విధంగా సహాయం అందలేకపోవడం జరుగుతున్నది కాబట్టి డి.ఆర్.డి.ఎ. ద్వారా సబ్సిడీగా రూ. 3,00,000లో లేదా రూ. 2,00,000లో ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేసే ప్రతిపాదన వున్నదా?

శ్రీ శ్రీ రామ్ భద్రయ్య:- అధ్యక్షా, మహిళలలో చైతన్యం తీసుకువచ్చి, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయాలనే మంచి ఉద్దేశ్యంతో ఎన్నో వినూత్నమైన పథకాలతో దాపరికంలేని నీతివంతమైన పరిపాలన అందిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం దళిత మహిళలను ఆదుకోవడం కోసం, వారు ఆర్థికంగా ఎదగడం కోసం ఒక ప్రత్యేక పథకాన్ని రూపొందించి, వారిని ఆదుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం. తిప్పేస్వామి:- అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో రాష్ట్రంలో మొత్తం మీద 10,88,000 మంది ఎస్.సి. మహిళలు డ్వాక్రా గ్రూపు క్రింద వున్నట్లు చెప్పారు. ఈ 10,88,000 మంది పొదుపు ఎంత? వాళ్లకు ప్రభుత్వం ఇచ్చిన డబ్బు ఎంత? నాన్ ఎస్.సి. మహిళల పొదుపు ఎంత? వాళ్లకు ప్రభుత్వం ఇచ్చిన డబ్బు ఎంత? 1998-99వ సంవత్సరంలో 79,359

మంది ఎస్.సి. మహిళలకు లోను ఇస్తే 2001-2002 సంవత్సరంలో 36,604కు తగ్గింది. సగానికి సగం మహిళలకు లోను ఇవ్వడం తగ్గిన కారణాలు ఏమిటి?
ఉ.10.20

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి: అధ్యక్షా, రాష్ట్రంలోని దళిత డ్వాక్రా మహిళలు చేసిన ఉత్పత్తులకు సంబంధించి , ఆ ఉత్పత్తుల విక్రయం కోసం మండల హెడ్‌క్వార్టర్స్‌లో యస్‌సి కార్పొరేషన్ వారు షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం చేపడతారా? రాష్ట్రంలోని యస్‌సి మహిళలు చేసే ఉత్పత్తులను యస్‌సి కార్పొరేషన్ ద్వారా, కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ ద్వారా అమ్మించడానికి ఏర్పాట్లు చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, రాష్ట్రంలో వున్నటువంటి దళిత మహిళలకు సంబంధించి జిల్లాల వారీగా ఎంతమంది యస్‌సి మహిళలకు ఉ పాధి అవకాశాలు కల్పించారనేది స్పెసిఫిక్‌గా చెప్పలేదు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికంగా బాగా వెనుకబడివున్న యస్‌సి మహిళలు ఉపాధి అవకాశాలు లేక యిబ్బందిపడుతున్న పరిస్థితి వుంది. ముఖ్యంగా స్వయం ఉపాధికి సంబంధించి , వారు కుట్టు మిషన్స్ పెట్టుకోవాలన్నా, బుట్టలు మొదలైనవి అల్లుకోవకాలన్నా, చిన్న కిరాణా షాపు పెట్టుకోవాలన్నా, మరేదన్నా చేయాలన్నా మార్జిన్ మనీ లేక బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అటువంటి మహిళల ప్రయోజనాల కొరకు ఏయే స్కీములు తీసుకురాబోతున్నది?

కుమారి అరుణతార: మేడం స్పీకర్, యస్‌సి కార్పొరేషన్ ద్వారా 1998 సంవత్సరం నుండి 2002 సంవత్సరం వరకు వివిధ స్కీముల ద్వారా యిస్తున్న సహాయం తగ్గుతూ వస్తూ వుంది. ఏ కారణాల వల్ల తగ్గించారు? డిఆర్‌డిఏ ద్వారా 80 శాతం మహిళలకు సహాయం లభిస్తూ వుండగా, అందులో 50 శాతం మహిళలు యస్‌సిలు వుండవలసి వుండగా, ఆ విధంగా వుండడం లేదు. ఇకముందయినా ఆ రకంగా 50 శాతం యస్‌సి మహిళలు వుండే విధంగా చూస్తారా?

శ్రీమతి కొండా సురేఖ(శ్యాంపేట): మేడం స్పీకర్, యస్‌సి మహిళలు లోన్స్ కోసం అడుగుతే, గ్రూప్ లోన్స్ తప్ప యిండివిడ్యువల్ లోన్స్ యివ్వము అని చెప్పడం జరుగుతోంది. ముఖ్యంగా యస్‌సిలలో కడుపేద వారు ఎక్కువ మంది వున్నారు. మొన్న ఆమధ్య ఎలక్షన్స్ సందర్భంగా నేను వెళ్లినప్పుడు వారు తినడానికి తిండి లేక గటక కాచుకొని త్రాగుతున్న పరిస్థితిని కళ్లారా చూశాను. యస్‌సి మహిళలకు యిండివిడ్యువల్ లోన్స్ యిచ్చే విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. విడోస్, వృద్ధులు, చాలామంది ఆర్థిక సహాయం లేక బాధపడుతున్నారు. అటువంటి వారికోసం ఒక ప్యాకేజ్ పెట్టి , వారికి రుణాలు అందేవిధంగా సహాయపడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్: మేడం స్పీకర్, '' యస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మహిళలకు అందించే స్వయం ఉపాధి పథకాలు ఏవయినా వున్నాయా'' అనేది ప్రశ్న. కానీ డ్వాక్రా గురించిన చర్చ సభలో జరుగుతోంది. యస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్ ఆవిర్భావం నుండి నేటివరకు 34 లక్షల 83 వేలమంది లబ్ధిదారులకు సహాయం చేయడం జరిగింది. టోటల్ ఔట్‌లే రు. 2,104 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అందులో మహిళల కవరేజ్ 13 లక్షల 79 వేల 900 మంది. దాదాపు 40 శాతం వరకు యావరేజ్‌న మహిళలు వుండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందనే విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అదే మాదిరిగా కేవలం మహిళల కోసమే వుద్దేశించబడిన పథకాల పట్ల యస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్ తగు శ్రద్ధ తీసుకోవడం జరిగింది. మైక్రో క్రెడిట్ కానీయండి, ల్యాండ్ పర్‌ఛేజ్ స్కీమ్ కానీయండి, వీటిని రాష్ట్రంలో పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. ల్యాండ్ పర్‌ఛేజ్ స్కీమ్‌లో లబ్దిదారులందరూ మహిళలే అనే విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అంతే కాకుండా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి బ్యాంక్స్ అసిస్టెడ్ స్కీమ్స్ కానీయండి, యన్‌యస్‌యఫ్‌డిసి అసిస్టెడ్ స్కీమ్స్ విషయంలో కానీయండి, ఉమెన్ కవరేజ్

ఖచ్చితంగా వుండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందనే విషయం మనవి చేస్తున్నాను. అదే మాదిరిగా డ్వాక్రా గ్రూప్స్‌కు సంబంధించి కూడా చెప్పడం జరిగింది. ఈనాడు మన రాష్ట్రంలో వుమెన్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ 4.40 లక్షలు వుండగా, తద్వారా 56 లక్షల 81 వేలమంది కవర్ కాగా, అందులో యస్‌సి కవరేజ్ 11 లక్షల 82 వేలమంది అని మనవి చేస్తున్నాను. అందులో డ్వాక్రా క్రింద 10 లక్షల 88 వేల మంది, యస్‌జియస్‌వై క్రింద 94 వేల మంది వున్నారనే విషయం తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. డ్వాక్రా గురించి కూడా సభ్యులు మరికొన్ని వివరాలు అడగడం జరిగింది. డ్వాక్రా గ్రూప్స్‌లో యస్‌సి వుమెన్ సేవింగ్స్ రు. 151.91 కోట్లు అని మనవి చేస్తున్నాను. అదే మాదిరిగా యస్‌సి వుమెన్ గ్రూప్స్ అసస్టెడ్ విత్ రివాల్వింగ్ ఫండ్, మార్జిన్ మనీ 44 వేల 77 మంది అని తెలియజేస్తున్నాను. యస్‌సి వుమెన్ గ్రూప్స్ అసిస్టెడ్ విత్ రివాల్వింగ్ ఫండ్ , మార్జిన్ మనీ రు. 66.11 కోట్లు అని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎంతో మంచి వుద్దేశంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ''వెలుగు'' ప్రోగ్రామ్‌ను ఈ రాష్ట్రంలో ప్రారంభించడం జరిగింది. ''వెలుగు'' ఫేజ్-1, ''వెలుగు'' ఫేజ్ -2 క్రింద రు. 3 వేల కోట్లు సమకూర్చడం జరిగింది. అందులో కమ్యూనిటీ యిన్‌వెస్ట్‌మెంట్ ఫండ్ అని వుంది. ఆ ఫండ్ ద్వారా పెద్ద ఎత్తున కార్పొరేషన్ సహాయం చేస్తోంది. దానికి అదనంగా '' వెలుగు'' ప్రోగ్రామ్ క్రింద సహాయం చేయడం జరుగుతోందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

మేడమ్ స్పీకర్: ప్రశ్న నం .6 (5207 )సభ్యుని అభ్యర్థన మేరకు వాయిదా వేస్తున్నాను.

## జూరాల ప్రాజెక్టు క్రింద ముంపునకు గురైన గ్రామాలకు నష్టపరిహారం చెల్లింపు

ప్రశ్న నం .7: ( 5206 – జె)

సర్వశ్రీ కె. దయాకర్ రెడ్డి(అమరచింత), జి. జైపాల్ యాదవ్ (కల్వకుర్తి)– గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టు క్రింద ముంపుకు గురియైన గ్రామాల సంఖ్య ఎంత?
(ఆ ) గ్రామస్థులకు ఎంత పరిమాణంలో నష్టపరిహారం చెల్లించారు?
(ఇ ) ఎంతమంది వ్యక్తులకు నష్టపరిహారం చెల్లించారు?
(ఈ) వారికి ఏదయినా వ్యవసాయ భూమిని యిచ్చారా?

**భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి( శ్రీ కడియం శ్రీహరి):**

(అ) ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు క్రింద మహబూబ్‌నగర్ జిల్లాలో ముంపుకు గురయిన 14 గ్రామాలకు నష్టపరిహారం చెల్లించడం జరిగింది.
(ఆ) ఆ 14 గ్రామాలలో భూములను, ఇళ్లను కోల్పోయిన వారికి రు. 34.90 కోట్లు నష్టపరిహారం చెల్లించడం జరిగింది.
(ఇ) ఇప్పటివరకు 6,054 మందికి నష్టపరిహారం చెల్లించడం జరిగింది.
(ఈ) లేదండి.

శ్రీ కె. దయాకర రెడ్డి: అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. 14 గ్రామాలలో సుమారు 11,504 ఎకరాలు ముంపుకు గురి అయినట్లు చెబుతున్నారు. ఆ ప్రాంతం అంతా ప్రభుత్వ అధీనంలో వుందా? రు. 35 కోట్ల దాకా పేమెంట్ అయిన తరువాత కూడా , ఆ భూమిలో 319 యఫ్ఆర్‌యల్ లెవెల్ వరకు వాటర్ పెట్టవలసి వుండగా, ఎందుకు

పెట్టలేదు? వెనుకబడిన కరువు జిల్లా అయిన మహబూబ్‌నగర్ జిల్లాలో గత 25, 30 సంవత్సరాలుగా జూరాల ప్రాజెక్టు నత్తనడక నడుస్తూ పూర్తి కాకుండా వుంది. 319 యఫ్‌ఆర్‌యల్ లెవెల్ వరకు నీటిని ఎప్పుడు పెడతారు? ఆ లెవెల్ వరకు పెట్టడానికి డబ్బు పే అయిందా? మొత్తం భూమిని ఆయకట్ క్రిందికి ఎప్పటివరకు తీసుకుంటారు? నాలుగవ ప్రశ్నకు 'లేదు' అని సమాధానం చెబుతున్నారు. 11,504 ఎకరాల భూమి సబ్‌మెర్జ్ అయిందని అంటున్నారు. 319 యఫ్‌ఆర్‌యల్ వరకు నీరు నింపవలసి వుండగా కేవలం 315 యఫ్‌ఆర్‌యల్ లెవెల్ వరకే నీరు నింపుతున్నారు. ఆ ప్రాంతంలోని కొంతమంది ఆ భూమిని సబ్‌లీజ్‌కు తీసుకొని రొయ్యల చెరువులు, చేపల చెరువులు తవ్వడానికి అనుమతి యిచ్చారా? జవాబు చెప్పవలసిందిగా మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. జైపాల్‌యాదవ్: అధ్యక్షా, జూరాల ప్రాజెక్టుకు చెందిన ముంపు భూముల విషయంలో అక్కడి ప్రజల్లో రకరకాల అభిప్రాయాలు వున్నాయి. అక్కడ 14 గ్రామాలు ముంపుకు గురి అయినాయి. సుమారు రు. 35 కోట్లు నష్టపరిహారం చెల్లించారు. 11,504 ఎకరాల ముంపు భూమి వుంది. దయాకరరెడ్డిగారు చెప్పినట్లుగా 319 యఫ్‌ఆర్‌యల్ నీరు నింపవలసి వుండగా 315 యఫ్‌ఆర్‌యల్ వరకే నీరు నింపడం జరుగుతోంది. 319 యఫ్‌ఆర్‌యల్‌కి వాటర్ లెవెల్ పెంచవలసిందిగా కోరుతున్నాను. కొంత భూమి ముంపుకు గురి కాకుండా వుంది. ఆ భూములు ప్రభుత్వానికి సంబంధించినవి. అటువంటి భూములలో కొంతమంది అక్రమంగా చేపల, రొయ్యల చెరువులు సాగు చేస్తున్నారు. ప్రభుత్వపరంగా వారికి కేటాయింపు యిచ్చారు.
ఉ.10.30

లేకపోతే అక్కడి అధికారులు ఎవరైనా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములను లీజ్‌కు ఇచ్చారా? ఎస్.సి., ఎస్.టి., బి.సి., చిన్నకారు రైతులకు ఎవరికయితే ఉపాధి లేదో వారందరూ ఇతర జిల్లాలకు వలస పోతున్నారు. అటువంటి వలసలను అరికట్టడానికి గాను వారికి ఇలాంటి భూముల్ని ఇవ్వడానికి అవకాశం ఉందా? దయచేసి ఈ విషయాల గురించి మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు(సిద్దిపేట) : అధ్యక్షా, జూరాల ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైన భూములు అటు కర్ణాటక రాష్ట్రంలో కూడ ఉన్నాయి. వాటికి ఎప్పటిలోగా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుంది? అదే విధంగా జూరాల ప్రాజెక్టు భూనిర్వాసితులకు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వం గతంలో చెప్పింది. వారి భూముల్ని అయితే ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది కాని, ఇప్పటి వరకు ఎటువంటి ఉద్యోగాలు ఇవ్వలేదు. కాబట్టి ఆ భూనిర్వాసితులకు ఎప్పటిలోగా ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తుంది?

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, జూరాల ప్రాజెక్టు కింద ముంపునకు గురయ్యే భూములకు నష్టపరిహారం చెల్లించి స్వాధీనం చేసుకున్న భూములను తిరిగి రైతులకు గాని, ఇతరులకు గాని కేటాయించి, చేపల చెరువులుగా గాని, ఇతరత్రాగా గాని ఉపయోగించుకోవడానికి ప్రభుత్వపరంగా ఏ రకమైన అనుమతి ఇవ్వలేదు అని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేసుకుంటున్నాను. 315 ఎఫ్.ఎల్.ఆర్.వరకు ప్రస్తుతం మనం జూరాల ప్రాజెక్టులో నీటిని ఇంపౌండ్ చేసుకుంటున్నాం . దాని వల్ల ఆరు టి.ఎం .సి.ల వరకు నీటి నిలువ సామర్థ్యం ఉంటుంది. వాస్తవానికి 318.5 ఎఫ్.ఆర్.ఎల్ .వరకు నీటిని నిలువ చేసుకోవలసిన అవసరం ఉంది. అంటే దాదాపు 11.24 టిఎంసిల వరకు నీటిని నిలువ చేసుకొనే అవకాశం ఉంది. చంద్రశేఖర్‌రావుగారు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో ముంపుకు గురైన భూముల గురించి అడిగారు. అక్కడ దాదాపు 559 ఎకరాల వరకు మనం ల్యాండ్‌ను అక్వయిర్ చేయవలసి ఉంది. రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ క్రింద కర్ణాటక రాష్ట్రం దాదాపు 30 కోట్ల రూపాయల ప్యాకేజ్ ఒక దానిని రూపొందించింది. అది ఎక్కువుగా ఉందని మనం అస్సెస్ చేస్తున్నాం . మనం అడ్వాన్స్‌గా 6 కోట్ల రూపాయాలను చెల్లించడం జరిగింది. ఇప్పటివరకు మొత్తం 60 వేల ఎకరాల వరకు సాగునీరు ఇస్తున్నాం . ఈ సంవత్సరం

అదనంగా మరో 20 వేల ఎకరాలకు నీటిసదుపాయం కల్పించేందుకు గాను కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేస్తున్నాం . ఎఐబిఎఫ్ క్రింద మనం ఫైనాన్షియల్ టై అప్ తీసుకున్నాం . కర్ణాటక రాష్ట్రంలోని భూముల స్వాధీనంకు సంబంధించి ప్రాబ్లమ్స్‌ను సార్ట్ అవుట్ చేసుకొని జూన్, 2003 కల్లా జూరాల ప్రాజెక్టు క్రింద ఒక లక్షా, రెండు వేల ఎకరాలకు కావలసిన 11.24 టిఎంసిల నీటిని స్టోరేజ్ చేసుకొనేందుకు తీసుకోవలసిన చర్యలన్నింటిని తీసుకుంటున్నాం . వాస్తవానికి అంచనాల ప్రకారం 2004 సంవత్సరం వరకు పనులు పూర్తి చేసుకోవలసి ఉన్నప్పటికీ, ఎఐబిఎఫ్ క్రింద ఫైనాన్షియల్ ఏయిడ్ తీసుకొని ఒక సంవత్సరం ముందుగానే పనులు పూర్తి చేసుకోవడానికిప్రణాళిక సిద్ధం చేసుకొని ముందుకు పోతున్నాం .

శ్రీ కె. దయాకర్‌రెడ్డి : కర్ణాటక రాష్ట్రం వారు 30 కోట్ల రూపాయలు ఇవ్వమంటున్నారు. ఈ సమస్య ఆరు సంవత్సరాల నుండి నలుగుతూ ఉండటం వల్ల పెండింగ్‌లో పడిపోయింది. దాని వల్ల 70 కోట్ల రూ.లతో పూర్తి కావలసిన ప్రాజెక్టుకు ఈ రోజున 500 కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నది. కాబట్టి ఆ 30 కోట్ల రూపాయలను కర్ణాటక రాష్ట్రానికి ఎప్పటిలోగా ఇస్తారు? ఎప్పటిలోగా మొత్తం భూములను సాగులోనికి తీసుకొని వస్తారు? ప్రాజెక్టు యొక్క పూర్తి ఎఫ్.ఆర్.ఎల్. వరకు నీటిని నింపి , వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాను ఎప్పటిలోగా ఆదుకొంటారు?

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, గౌ.సభ్యులు గత ఆరు సంవత్సరాలుగా ఈ సమస్య పెండింగ్‌లో ఉందని చెపుతున్నారు. గత అయిదు సంవత్సరాలుగా 6 కోట్ల 75 లక్షల రూపాయాలు చెల్లిస్తే, ఈ ఒక్క సంవత్సరంలోనే మనం 5 కోట్ల రూపాయాల వరకు చెల్లించడం జరిగింది. ఎఐబిఎఫ్ క్రింద ల్యాండ్ అక్విజిషన్‌కు ప్రొవిజన్ ఉంది. కాకపోతే కర్ణాటక రాష్ట్రం వాళ్లు 30 కోట్ల రూ.లతో ప్యాకేజ్ ఇచ్చారు. దానిని మం 20 కోట్ల రూపాయాల వరకే యాక్సెప్ట్ చేసే అవకాశాలున్నాయి. ఇప్పుడు ఫైల్ యాక్టివ్ కన్సిడరేషన్‌లో ఉంది. ఈ సమస్యలన్నింటిని ఓవర్ కమ్ అయ్యేందుకు కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి, తదనుగుణంగా చర్యలు తీసుకొని, ల్యాండ్ అక్విజిషన్ విషయంలో గాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసుకొనే విషయంలో గాని , ఇన్‌కంప్లీట్ వర్క్స్‌ను గాని పూర్తి చేసుకొని జూన్, 2003 కల్లా జూరాల ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగించుకొని, లక్షా, రెండు వేల ఎకరాలకు సాగునీటిని అందించే విధంగా అన్ని చర్యలు తీసుకొంటున్నాం .

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు : అధ్యక్షా, నేను మంత్రిగారిని సూటిగా అడిగాను -- ప్రాజెక్టు క్రింద భూములు కోల్పోయిన వేలాది మంది భూనిర్వాసితులు గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామిని దృష్టిలో పెట్టుకొని తమకు ఉద్యోగాలు కల్పించవలసిందిగా కలెక్టరు కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి బేజారు అవుతున్నారు. వారికి ఉద్యోగాలు ఇవ్వడానికి మీకు ఉన్న ఇబ్బంది ఏమిటి?

శ్రీ జి. జైపాల్‌యాదవ్ : ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూముల్లో ఇప్పటికీ కొంత మంది సాగు చేసుకొంటున్నారు. అందుకు అనుమతించినఅధికారులపై ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు?

శ్రీ కడియం శ్రీహరి : ప్రభుత్వ పరంగా నష్టపరిహారం చెల్లించిన తరువాత, ఆ భూముల్లో ఎవరైన అనాధికారికంగా సాగుచేసుకొంటున్న పరిస్థితులు ఉన్నట్లయితే, ప్రభుత్వ పరంగా విచారణ జరిపించి, వారందరినీ వెకేట్ చేయించి, ఆ ల్యాండ్స్‌ను అక్వయిర్ చేసుకొంటామని ఈ సందర్భంగా తెలియచేసుకొంటున్నాను.

అదే విధంగా చంద్రశేఖర్‌రావుగారు ఎంప్లాయిమెంట్ గురించి రేయిజ్ చేశారు. దానికి సంబంధించి ఒకసారి పరిశీలన జరిపి, వాస్తవాల్ని తెలుసుకొని తిరిగి తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేసుకొంటాను.

Madam Speaker : Now onwards only single supplementaries.

## వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు

ప్రశ్న నెం. 8 (5395)

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లరెడ్డి)– కార్మిక ఫ్యాక్టరీల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ)ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలను నిర్ధారిస్తూ, ఒక చట్టం చేసిన విషయం వాస్తవమేనా?
(ఆ) ఆ చట్టాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?
(ఇ)రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల కంటే తక్కువగా ఉన్న విషయం వాస్తవమేనా?
(ఈ ) ప్రభుత్వం పనిలేని వ్యవసాయ కూలీలకు పని కల్పించాలని ఆ చట్టం నిబంధిస్తున్నదా?

**కార్మిక, ఫ్యాక్టరీల శాఖ మంత్రి (శ్రీ పి. బాబూమోహన్ ):**

(అ) 14-10-2000 తేది గల కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల (కార్మిక -2) శాఖ ఎం .ఎస్. నెం .48 జి.ఓ. ద్వారా 1948, కనీస వేతనాల చట్టం ప్రకారం వ్యవసాయ కూలీలకు కనీత వేతనాలను నిర్ధారించడమయింది.
(ఆ) మండల స్థాయిలో 278 మంది అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు, జిల్లా స్థాయిలో 44 మంది లేబర్ ఆఫీసర్లు, 33 మంది లేబర్ అసిస్టెంటు కమీషనర్లు, జోనల్ స్థాయిలో 7 మంది డిప్యూటీ లేబర్ కమీషనర్లతో కూడిన లేబర్ కమీషనరేటుకు వ్యవసాయ కూలీల కనీస వేతన రేట్లనుఅమలుచేసే బాధ్యతను అప్పగించడమయింది. ప్రభుత్వం, వ్యవసాయ రంగంలో కనీస వేతనాల రేట్లను సమర్థవంతంగా అమలుపరిచేందుకు కార్మిక శాఖ అధికారులతోపాటు రెవిన్యూ, పంచాయితీరాజ్ శాఖల అధికారులను కూడా ఇన్‌స్పెక్టర్లుగా ప్రకటించింది.
(ఇ ) అవునండి. 1-10-2002 తేది నుండి కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం అతి తక్కువ వేతనం పొందే కార్మికునికి వి.డి.ఎ. తోపాటు కనీస వేతనం రూ. 87-00 , కాగా, రాష్ట్ర ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం రోజుకు కనీస వేతనం రూ. 52.00 . ప్రస్తుతం ఈ వేతనాన్ని సవరించడం జరుగుతున్నది.

(ఈ) లేదండీ. కనీస వేతనాల చట్టం క్రింద అట్టి నిబంధన ఏదీ లేదు.

శ్రీ గుమ్మడి నర్సయ్య : అధ్యక్షా, మంత్రిగారు ఎ ప్రశ్నకు సమాధానం చెపుతూ అవునండి అన్నారు. కనీస వేతనాల చట్టాన్ని 14-10-2000 అమల్లోకి తెచ్చారు. ఈ చట్టానికి వాస్తవానికి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సవరించాలనే నిబంధన ఉందని మనందరికీ తెలిసిన విషయమే. చట్టంలో అనేక లొసుగులున్నాయి, వాటన్నింటిని సవరిస్తూ చట్టానికి సవరణలు తీసుకొని వస్తేనే వ్యవసాయ కార్మికులకు, కూలీలకు న్యాయం జరగదు అనే విషయం మనందరికీ తెలుసు. కేంద్రం కూడ ఒక చట్టాన్ని తీసుకొని వచ్చింది. మన రాష్ట్రంలో దానికి భిన్నంగా మరో చట్టం ఉంది. రాష్ట్రం అతి తక్కువగా చెల్లిస్తుంది. కాబట్టి ఎక్కువ వేతనం ఖచ్చితంగా చెల్లించడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు? తరువాత కనీస వేతనాల చట్టాన్ని అమలు పరిచే బాధ్యతను పంచాయితీరాజ్ , రెవెన్యూ అధికారులకు కూడ అప్పజెప్పామని సమాధానంలో చెప్పారు. అయితే వాస్తవానికి ఆ అధికార్లు పట్టించుకోవడం లేదు. వాళ్లు ఎక్కడా పనిచేయడం లేదు అని గుర్తు చేస్తున్నాను. ''ఇ'' ప్రశ్నకు సమాధానంగా మంత్రిగారు అవునండీ అని చెప్పారు. కాని వాస్తవానికి పనిలేని వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించడం లేదు. ఉపాధి లేక వాళ్లు

వలసలు పోతున్నారు. కాబట్టి వలసలను ఆపాలంటే చట్టానికి సవరణ తీసుకొని వచ్చి, వారికి కనీస వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవలసిఉంది.........

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ వేయండి.

శ్రీ గుమ్మడి నర్సయ్య : కేంద్రం ఇటీవల రెండవ లేబర్ కమిషన్‌ను తీసుకొని వచ్చింది. మన దగ్గర దాదాపు 1 కోటి 50 లక్షల మంది వ్యవసాయ కార్మికులున్నారు.

ఉ 10 . 40

లేబర్ కమీషనర్‌గారు ఇచ్చిన వివరణలో చిన్న, సన్నకారు రైతులందరిని కూలీలుగా పరిగణించి కనీసవేతనాల చట్టం వర్తింపజేయాలి అన్నారు . అలా చూస్తే వీరిసంఖ్య రు 2 కోట్లు దాటింది . దీనిపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి ?

శ్రీ పి బాబూ మోహన్ : అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం 14 . 10 . 2000 సంవత్సరంలో ఈ కనీసవేతన చట్టం ఏర్పాటు చేసింది . ఇప్పుడు మనం 2002 లో వున్నాము . రెండు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే కనీసవేతనాల సవరణ చేయాల్సి ఉంటుంది . ఇందులో పార్ట్ వన్ క్రిందకు ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు వస్తారు . వీరికి 5 సంవత్సరాలకు ఒకసారి , పార్ట్ టు క్రిందకు వచ్చే వ్యవసాయ కార్మికులకు రెండు సంవత్సంపాలకు ఒకసారి సవరణ చేయడం జరుగుతుంది . ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తి అయినందున ఒక 6 మాసాల లోపు సవరణ చేయడం జరుగుతుంది . దీనిపై కనీస వేతనాల సలహా సంఘానికి నోటిఫికేషన్ పంపితే, వారు ఇచ్చిన సలహాలు, కేంద్రప్రభుత్వం జారీచేసిన ఆదేశాలు దృష్టిలో పెట్టుకుని ఈ సవరణ చేయడం జరుగుతుంది . ఆ ప్రాసెస్ ఇప్పటికే ప్రారంభం అయింది . అతి త్వరలో సవరణ చేస్తాము . గౌరవసభ్యులు మాట్లాడుతూ, అధికారులు దీనిపై ఎక్కడా చర్యలు తీసుకోవడంలేదని అన్నారు . జన్మభూమి కార్యక్రమంలో గ్రామసభలు పెట్టి కరపత్రాలు పంచుతూ, కార్మికుల సమస్యలు తెలుసుకుని వారిని మోటివేట్ చేస్తున్నారని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

## హైదరాబాద్‌లోని ఫలక్‌నుమా జూనియర్ కళాశాల సమీపానగల ప్రభుత్వ భూమి దురాక్రమణ

ప్రశ్న నెం . 9 ( 5352)

Sarvasri T.Jeevan Reddy, M.V.Mysoora Reddy and J.C.Diwakar Reddy - Will the Minister for Revenue be pleased to state

(a) whether it has been brought to the notice of the Government that the Government land near Falaknuma, Junior College (Old City) in Hyderabad has been encroached and sold by some local Rowdy-sheeters and Politicians with the help and co-operation from the officials; and
(b) if so, the action taken by the Government in this regard?

**SRI P. ASHOK GAJAPATHI RAJU**:

(a) No Madam.
(b) Does not arise.

శ్రీ టి జీవన్ రెడ్డి : గౌరవమంత్రిగారి జవాబు చాలా సింపుల్‌గా ఉంది . '' నో, డజ్ నాట్ ఎరైజ్ ''అని . మీకు తెలియంది కాదు . ఈరోజు రాష్ట్ర రాజధాని హైదరాబాదు నగరంలో ఏ విధంగా ప్రభుత్వ భూములను, శిఖం భూములను రౌడీ ఎలిమెంట్స్ ఆక్రమించుకుని అటు రాజకీయ నాయకుల అండగానీ, ప్రత్యేకించి ఐఏఎస్ అధికారుల అండతో స్వేచ్ఛగా విక్రయిస్తున్నారు . గౌరవ హోంమంత్రిగారు నగరంలో మాఫియాముఠా వ్యవస్థ నెలకొల్పబడలేదు, రౌడీలకే పరిమితం అయిందని వ్యాఖ్య చేస్తున్నారు . ఈ ప్రశ్న పాతనగరం ఫలక్‌నుమా జూనియర్ కాలేజి వద్ద శివాజీనగర్, కందికల్ గేట్, అంజద్ – ఎ – దేలా, మందగూడా, బండ్లగూడా రెవిన్యూమండల పరిధిలో గల గ్రామాల్లో ప్రభుత్వభూమి స్థానికరౌడీలు ప్రత్యక్షంగా రాజకీయ నాయకుల మరియు ఐఏఎస్ అధికారుల అండతో విక్రయించడమే కాదు . రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వలన రిజిస్ట్రేషన్ మార్పిడులు, నిర్మాణాలతో కూడా ముందుకు పోతున్నది . స్వయంగా హైదరాబాద్ జిల్లా కలక్టరు ఆ స్థలాన్ని పరిశీలించి ఈ అక్రమాలు నిలుపుదల చేసేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రకటించారు . గౌరవ మంత్రిగారు ఇటువంటివి వారి దృష్టికి రాలేదని అంటున్నారు . కందికల్ గౌటు తదితర గ్రామాలలో రాష్ట్ర అత్యధిక న్యాయస్థానం హైకోర్టు అక్రమనిర్మాణాలపై స్టేటస్‌కో ఇచ్చినప్పటికి యధాతధంగా కొనసాగుతున్నాయి . దీనిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ? ప్రభుత్వం డెలిబరేట్‌గా ఎలా చేసినట్లుగా కనిపిస్తున్నది . ఫలక్‌నుమా జూనియర్ కాలేజీ సమీపంలోని ప్రభుత్వ ఈనాం భూమి స్థానిక రౌడీషీటర్లు, నవయంగా ఐఏస్ అధికారి ప్రత్యక్ష ప్రోత్సాహంతో ఆక్రమించుకుని విక్రయించడం జరుగుతున్నది . దీనిని అరికట్టడానికి ఒక ఉన్నతస్థాయి కమీషన్‌కు ఆదేశించండి . విషయం పత్రికలలో కూడా వచ్చింది . దీనిపై ఒక హౌస్‌కమిటీ వేస్తే హైదరాబాదు నగర భూ ఆక్రమణలను నిలువరించడానికి తగు సూచన చేయడానికి అవకాశం ఏర్పడుతుంది . దయచేసి, గౌరవ మంత్రిగారిని కోరేది, వెంటనే ఫలక్‌నుమా జూనియర్ కాలేజి సమీపంలో జరుగుతున్న భూఆక్రమణలు నిలువరించేవిధంగా ఆదేశాలు జారీచేయాలని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ పి అశోక గజపతి రాజు : అధ్యక్షా, ప్రభుత్వభూములను కాపాడాల్సిన బాధ్యత, ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగానిది . దీనిపై ఎవరికీ అనుమానం లేదు . దీనిపై ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేయవలసిన అవసరం లేదు . In the case of litigation, it is for the Court to decide. The Hon'ble Member is a lawayer. I need not say to him. This Government will never encourage rowdy-sheeters to grab the Government land.

శ్రీ టి జీవన్ రెడ్డి : అధ్యక్షా, భూఆక్రమణలు జరుగుతుంటే ఏ మాత్రం బాధ్యత లేకుండా ...

మేడమ్ స్పీకర్ : జీవన్‌రెడ్డిగారూ, కూర్చోండి . ఇప్పటికే 10 . 40 అయింది .

## పట్టణ ప్రాంతాలలోని దేవాదాయ శాఖ భూముల విక్రయం

ప్రశ్న నెం .10 (5658)

శ్రీమతి పి వరలక్ష్మి(విశాఖపట్నం), సర్వశ్రీ డి శివరాం(కందుకూరు), కొండబాల కోటేశ్వర రావు (మధిర)– గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ)పట్టణప్రాంతాలలో దేవాదాయ శాఖకు చెందిన ఖాళీగావున్న భూములను విక్రయంచాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా ?
ఆ) ఆక్రమణలో వున్న దేవాదాయ శాఖకు చెందిన భూములను క్రమబద్ధీకరించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా ?

ఇ)ఆక్రమణదారులు దారిద్ర్యరేఖకు దిగువన వుండి ఇళ్ల పట్టాలు పొందుటకు అర్హులుగా వున్నచో వారికి దేవాదాయ శాఖ భూములను ఉచితంగా కేటాయించాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా ?

**దేవాదాయ శాఖ మంత్రి ( శ్రీ డి శివరామ రాజు):**

అ)లేదండీ
ఆ)అవునండీ
ఇ)లేదండీ

శ్రీమతి పి వరలక్ష్మి : దేవాదాయ భూములను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మంచిదే . హర్షణీయం . 99 డిసెంబరు 31 నాటికి కబ్జాలకు గురైన భూమిని క్రమబద్ధీకరించడానికి వీలుగా దేవాదాయ శాఖ కొన్ని సూత్రాలు జారీ చేసింది . ఇండ్లస్థలాల గురించి రిజిస్ట్రేషన్ శాఖ 1998 లో నిర్ణయించిన మార్కెట్‌రేటులో 70 శాతం ఫీజురూపంగా చెల్లించాలనీ, వాణిజ్య వ్యాపార సంస్థల క్రింద ఆక్రమణకు గురైన భూమికి 100 చెల్లించాలని చెప్పింది . పట్టణప్రాంతాలలో సుమారు 30 సంవత్సరాల పైబడి ఇండ్లు నిర్మించుకుని ఉన్నారు . వారిలో దాదాపు అందరూ మధ్య తరగతి, దిగువ మధ్య తరగతికి చెందిన వారు కావడంచేత 1998 రేటు చెల్లించాలంటే వారికి చాలా కష్టం . విశాఖపట్టణంలో వెంకటేశ్వర స్వామి ఆలయం తాలూకు భూమి ,. పూడివాని మాణ్యం భూములలో ఇండ్లు కట్టుకుని ఉన్నారు వారు 50 ఏండ్ల పైనుండి నివసిస్తున్నారు . కొంతమంది పట్టాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు . కొందరు శిస్తులు కూడా కడుతున్నారు . కాబట్టి గౌరవ మంత్రిగారిని కోరేది ఈ పేద, మధ్య తరగతి వారికి కొంత రేటు తగ్గింపు చేసి ఇచ్చే ప్రతిపాదన ఉందా అని అడుగుతున్నాను . అక్కడ సర్వే చేసేప్పుడు కూడా చాలా అవకతవకలు, అవినీతి చోటు చేసుకుందనే సమాచారం ఉంది . ఇది వాస్తవమా కాదా తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను . విశాఖపట్టణంలో సర్వే నెం . 275 భూమి సింహాచలం దేవస్థానానికి చెందింది . ఈ భూమిని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఉచితంగా ఇచ్చే ప్రతిపాదన ఉందా అని మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను .

శ్రీ డి శివరామ రాజు: అధ్యక్షా, జివో విడుదల చేసినందుకు వారు హర్షించామని అన్నారు . 1998 రిజిస్ట్రేషన్ రేటులో మరల రు 30 చెల్లించారు .
ఉ.10.50

రు.70/- లకే నివాసముంటున్న వారికందరికీ ఇస్తూ, ఎవరైతే వ్యాపారం చేసుకుంటున్నారో, వారికి మాత్రమే 1998 రిజిస్ట్రేషన్ రేటు ప్రకారం పూర్తిగా వసూలు చేయాలని ఈ జి.ఒ.లో నిర్దేశించడం జరిగింది. ఇంకా దానిని తగ్గించమంటే అది ఎంతవరకు సబబు ? పైగా దారిద్ర్య రేఖకు పైన వున్న వారికి ఇది లేదు. దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారికి కూడా ఉచితంగా మేము ఇవ్వడం లేదు. కలెక్టర్ గారు సర్వే చేసి, హౌజ్ సైట్స్ పొందడానికి ఎవరికైతే అర్హత ఉందని వారు అనుకుంటారో, నిర్ణయించిన రేటు ప్రకారం ధర మాకు చెల్లించి ల్యాండ్‌ను తీసుకుని, అటువంటి పేదవారికి మాత్రమే ఉచితంగా పట్టాలు ఇవ్వడానికి ఈ జి.ఒ.ను ఇవ్వడం జరిగింది. పైగా మేము మాట్లాడడానికి వీలు లేదు. The High Court of Andhra Pradesh has stayed the operation of the G.O.Ms.No. 405 issued by the Government on 28-10-2002.

కాబట్టి మేడమ్‌కు కాని, ఇంకా ఎవరికైనా కాని కావాలంటే, తమరు అనుమతిస్తే, ఆ జి.ఒ.ను టేబుల్ మీద పెడతాను. హైకోర్ట్ తీర్పు ఏ విధంగా చెప్పినా, దానిని శిరసావహించి అమలు చేయడానికి సిద్ధంగా వున్నామని తెలియజేసుకుంటున్నాను.

MADAM SPEAKER: Question Hour is over.

## ప్రకటన

## పానెల్ ఛైర్మన్ నియామకం గురించి

MADAM SPEAKER:I am to announce to the House that I have nominated the following members to be on the panel of Chairmen for the IX Session.

Sri M.V. Krishna Rao,
Smt. B. Shoba Nagi Reddy
Sri K. Jayaram
Sri R. Prakash Reddy
Sri D.S. Redya Naik
Sri K. Hari Babu

Now tea break for ten minutes.

(The House then adjourned for tea break )

( టీ విరామానంతరం సభ తిరిగి ఉ. గం. **11.30** లకు సమావేశమైనది. గౌ.ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సంతాప ప్రతిపాదనలు

## **1.** మాజీ శాసన సభ్యులు శ్రీ కె. రామచంద్రారెడ్డి మృతిపట్ల

Dr.M.V.MYSURA REDDY: I am on a Point of Order.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సంతాప ప్రతిపాదనల అనంతరం మీ పాయింటాఫ్ ఆర్డర్ చెప్పండి.

**" ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీ కె. రామచంద్రారెడ్డి గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది".**

శ్రీ రామచంద్రారెడ్డి గారు 1967-72 మరియు 1983-85 సంవత్సరాల్లో అనంతపురం జిల్లా నల్లమడ నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. 1985వ సంతవ్సరంలో హిందుపూర్ నియోజకవర్గం నుండి లోక్‌సభ సభ్యునిగా గెలుపొందారు. వృత్తి రీత్యా న్యాయవాది అయిన శ్రీ రామచంద్రారెడ్డి గారు కదిరి ' బార్ అసోసియేషన్' ప్రెసిడెంట్‌గా, అనంతపురం జిల్లా కోఆపరేటీవ్ సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్‌గా పనిచేశారు.

వీరు 2002, జూలై 26వ తేదీన మరణించారు. వీరి వయస్సు 73 సంవత్సరములు.

## **2.** మాజీ శాసన సభ్యులు శ్రీమతి ఈటి విజయలక్ష్మి మృతిపట్ల

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : " ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యురాలు శ్రీమతి ఈటి విజయలక్ష్మి గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది".**

శ్రీమతి ఈటి విజయలక్ష్మి గారు 1989-94 సంవత్సరంలో విశాఖపట్టణం-1 నియోజకవర్గమునకు శాసనసభ సభ్యురాలిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు విశాఖపట్టణం మునిసిపల్ కార్పోరేషన్ కార్పోరేటర్‌గా పనిచేశారు.

వీరు 2002, ఆగస్టు 5వ తేదీన మరణించారు. వీరి వయస్సు 51 సంవత్సరములు.

## 3. మాజీ శాసన సభ్యులు శ్రీ జి. మాధవరెడ్డి మృతిపట్ల

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : " ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీ జి. మాధవరెడ్డి గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది".**

శ్రీ మాధవరెడ్డి గారు 1983-85 సంవత్సరాల్లో కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు స్టేట్ ట్రేడింగ్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబరుగా పనిచేశారు. వీరు తమ పదవీకాలంలో చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2002, ఆగస్టు 10వ తేదీన మరణించారు. వీరి వయస్సు 70 సంవత్సరములు.

## 4. మాజీ శాసన సభ్యులు శ్రీ పి. కిషన్‌రావు మృతిపట్ల

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : " ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీ పి. కిషన్‌రావు గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది".**

శ్రీ పి. కిషన్‌రావు గారు 1972-78 సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజక వర్గమునకు శాసనసభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు చేవెళ్ల పంచాయతీ సమితి ప్రెసిడెంట్‌గా పనిచేశారు. "పేదల్లో ఒకడిగా జీవించాలని, పేదల అభివృద్ధికి పాటుపడాలని" తరచూ చెబుతూ వుండే శ్రీ కిషన్‌రావు గారు తన కళ్లను ఎల్.వి. ప్రసాదు కంటి ఆసుపత్రికి దానం చేశారు.

వీరు 2002, ఆగస్టు 21వ తేదీన మరణించారు. వీరి వయస్సు 80 సంవత్సరములు.

## 5. మాజీ శాసన సభ్యులు శ్రీ కె. భీంరావు మృతిపట్ల

**మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : " ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీ కె. భీంరావు గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది".**

శ్రీ భీంరావు గారు 1962 నుండి 1978 సంవత్సరం వరకు ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ నియోజకవర్గమునకు మరియు 1989-94 సంవత్సరాలలో ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ నియోజక వర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు ఎస్.టి. కమిటి ఛైర్మన్‌గా, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు. వీరు తమ పదవీకాలంలో గిరిజనుల సంక్షేమం కొరకు అనేక అభివృద్ధి క్యాక్రమాలు చేపట్టారు.

వీరు 2002, ఆగస్టు 29వ తేదీన మరణించారు. వీరి వయస్సు 69 సంవత్సరాలు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాము.

( సభ రెండు నిమిషాల సేపు మౌనం పాటించింది.)

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MR. DEPUTY SPEAKER: All papers are deemed to have been laid on the Table of the House.

1. A copy of the Andhra Pradesh Tenancy Laws (Amendment) Ordinance, 2002 (A.P. Ordinance No.8 of 2002), as required under clause 2 (a) of article 213 of the Constitution of India.

2. A copy of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2002 (A.P.Ordinance No.7 of 2002), as required under clause 2 (a) of article 213 of the Constitution of India.

3. A copy of the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Ordinance, 2002 (A.P. Ordinance No.9 of 2002), as required under clause 2 (a) of article 213 of the Constitution of India.

## సభా కార్యక్రమము

Dr.M.V.MYSURA REDDY: I am on a Point of Order. మన రాష్ట్ర రాజధానిలో కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సెమినార్ జరిగింది. దానికి ఈ సమావేశ మందిరాన్ని వాడుకున్నారు. దానికి మేము కూడా సంతోషిస్తున్నాము. ఇవ్వవద్దని మేము ఎవ్వరం అనడం లేదు. ఆ సెమినార్‌కి అన్ని రాష్ట్రాల సభాపతులు, పార్లమెంట్ సభ్యులు హాజరౌతారు. వారు ఉంటే బాగానే ఉంటుంది. కాని పేపర్‌లో, సమావేశ మందిరాన్ని నింపడానికి నర్సులను, సిబ్బందిని కూర్చోపెట్టారని ఫోటోతో సహా వచ్చింది. I am bringing it to your notice. As per Rule 312, the Chamber of the Assembly shall not be used for any purpose other than the sittings of the Assembly. మీరు ఉపయోగిస్తే ఫర్వాలేదు. కానీ నర్సులను తదితరులను కూర్చోపెట్టినట్లు పేపర్‌లో వచ్చింది. ఇలా చేయడం సభని అపవిత్రం చేయడమే అవుతుంది. దయచేసి ఈ విషయమై మీరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

## లఘు చర్చ

### "రాష్ట్రంలో నెలకొని వున్న అనావృష్టి పరిస్థితి మరియు ప్రభుత్వం తీలకున్న సహాయక చర్యలు" గురించి

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, రాష్ట్రములో నెలకొని ఉన్న తీవ్రమైన క్షమం గురించి నేడు చర్చిస్తున్నాము. గడచిన పది సంవత్సరాల్లో, 8 సంవత్సరాలపాటు రాష్ట్రం కరువుతో ఉంది. గత సంవత్సరం భయంకరమైన కరువు ఉంది. నాకు

తెలిసినంత వరకు ఇంత భయంకరమైన కరువు రాష్ట్రములో ఎన్నడూ రాలేదు. కరువు వచ్చినప్పుడు ప్రత్యామ్నాయ ప్రణాళికలు ప్రభుత్వం వద్ద ఉంటాయి. కానీ వీటి గురించి ప్రభుత్వం ఆలోచించకుండా ఉంటోంది. కరువు రక్కసి కబంధ హస్తాల్లో తప్పని సరిగా, ప్రతి సంవత్సరం ఎంతో కొంత మన రాష్ట్రం విల విల లాడుతోందనే విషయాన్ని గమనించాలి. సర్వ సాధారణంగా, షార్ట్‌టర్మ్, లాంగ్ టర్మ్ మెజర్స్ ఏమేమి చేపట్టాలనే ఆలోచనలు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేయాలి. దురదృష్టమేమంటే అటువంటి ఆలోచనలు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నట్లు కనిపించడం లేదు. ఖరీఫ్ సీజన్ చాలా అన్యాయంగా ఉంది. పంటలు వేసుకొనే పరిస్థితి లేదు. జూన్ మాసములో బాగానే వర్షాలు పడ్డాయి.
ఉ.11.40

రైతులంతా బాగా ఆశతో విత్తనాలు వేసుకున్నారు. జూన్ మాసంలో మొదటి రెండు వారాలూ వర్షాలు బాగానే వచ్చాయి. తర్వాత మళ్లీ దాదాపు నెల రోజులు రాష్ట్రంలో డ్రై స్పెల్ వచ్చింది. వేసిన పైర్లు వేసినట్లే ఎండిపోయాయి. చాలా చోట్ల పైరు వేసే పరిస్థితి కూడా లేదు. విత్తనాలు వేసిన పరిస్థితీ లేదు.

ముఖ్యంగా ఇక్కడ ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం చూస్తే , ప్రకాశం జిల్లాలలో 50 శాతం , చిత్తూరు జిల్లాలో 49 శాతం, కడప జిల్లాలో 48 శాతం, గుంటూరు జిల్లాలో 70 శాతం విత్తనాలు వేసిన పరిస్థితులు ఉన్నాయి. ఇదే అసెంబ్లీలో మేము ఈ విషయమై అడగడం జరిగింది. ఖరీఫ్‌లో వర్షాలు లేక అసలు విత్తనాలు వేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఒక వేళ వర్షాలు వచ్చినా , రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన మేరకు విత్తనాలను సబ్సిడీ ధరకు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని మేము అడిగాము. అందుకు అప్పుడు మీరు '' ఓ, తప్పనిసరిగా చేస్తాం,ఇస్తాం '' అన్నారు .

ఐతే ఆలస్యంగా వర్షాలు వచ్చిన చోట్ల ఈ ప్రభుత్వం ఏ మేరకు విత్తనాలను ఇచ్చిందో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఆ విషయమై ఒకసారి మీరు ఒకసారి మీ గుండెల మీద చేయి వేసుకుని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. పశుగ్రాసం గురించి కూడా నేను అప్పుడు చెప్పడం జరిగింది. నేనప్పుడు పశుగ్రాసానికి విపరీతంగా కరువు ఏర్పడే పరిస్థితి ఉందనీ, అందువల్ల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమైనా చేయాలనీ చెప్పడం జరిగింది. ఐతే ఆ రోజు ముఖ్యమంత్రి గారు స్పందించి స్వయంగా , '' పశుగ్రాసం గురించి ఏమీ చేయలేము. కానీ గడ్డి విత్తనాలను సరఫరా చేస్తాం '' అన్నారు .

అధ్యక్షా, అక్కడ రాష్ట్రంలో గడ్డి మొలచే పరిస్థితే ఉంటే పైర్లే పండుతాయి. పశువులకు కావలసిన మేత చేతికి వస్తుంది. పశుగ్రాసానికి ఏ విధమైన ఇబ్బందీ ఉండదు. ఈ రోజు లక్షలాది పశువులను రైతులు కబేళాలకు అమ్మవలసిన పరిస్థితి రాదు. రూ. 40 లేక రూ. 80 వేలు పెట్టి జత ఎద్దులను కొన్న రైతు ఈ రోజు వాటిని కబేళాలకు రూ. 4 వేలు లేక రూ. 8 వేలకు అమ్ముకోవలసిన పరిస్థితి ప్రస్తుతం ఉంది. అది ఉండేది కాదు.

నిజానికి రైతాంగాన్ని గురించి మాట్లాడాలంటే , ప్రస్తుతం వారి పరిస్థితి అతి దయనీయంగా ఉందని చెప్పాలి. ఆఖరికి త్రాగే నీరు కూడా వారికి లభించడం లేదు. గత శాసన సభ సమావేశంలో , 5 మాసాల క్రితం నీరు – మీరు కార్యక్రమం చాలా గొప్పగా ఈ రాష్ట్రంలో జరిగిందనీ, భూగర్భ జలాలు బాగా పైకి రావడం జరిగిందనీ , ఇంకుడు గుంటలకు గానీ, కాంటూరు కందకాలకు గానీ రూ. 2,400 కోట్లను ప్రభుత్వం ఖర్చు పెట్టడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమాలలో చాలా చోట్ల వాటర్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను చాలా పెద్ద ఎత్తున చేశామని వారు చెప్పారు. చెక్ డ్యామ్స్ కట్టామనీ, పాతాళ గంగలాగా నీరు బాగా పైకి రావడం జరుగుతోందని రకరకాలుగా మీరు చెప్పారు. మరి అలాంటప్పుడు ఈ రోజు రాష్ట్రంలో 4 వేల బోర్స్ ఎండిపోతే , కనీసం ఒక్క బోర్‌ను ఐనా మళ్లీ మీరు వేసే పరిస్థితి ఉందా, లేదు. మీరు వేయలేదు.

అధ్యక్షా, చివరకు కృష్ణా, గోదావరి డెల్టా భూములలో కూడా తీవ్రమైన క్షామం ఏర్పడింది. అక్కడ కూడా దిక్కు తోచని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం తప్పని సరిగా ఈ విషయంలో తగు విధంగా చర్యలు తీసుకోవాలి. " దేవుడు వరం ఇచ్చినా, పూజారి వరాలు ఇచ్చే పరిస్థితి " ఇప్పుడు లేదు. మీరు చెప్పిన మాటపై మీరు తప్పని సరిగా నిలబడాలి. రాష్ట్రంలో రైతాంగానికి 9 గంటలపాటు కరెంటు ఇచ్చే పరిస్థితిని ఖచ్చితంగా మీరు అమలు చేయాలి. మీ మాట మేరకు, మీ మీద నమ్మకంతో , ఈ రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకంతో , బోర్‌వెల్స్‌లోని నీటిని తమ పొలాలకు ఉపయోగించుకోగలమని రైతులు అనుకున్నారు. మీరు ఇచ్చిన మాట మేరకు రైతు కరెంటు దొరుకుతుందన్న నమ్మకంతో పంటలు వేసుకోవడం జరిగింది. ఐతే ఇప్పుడు మీరు కరెంటు ఇవ్వడం లేదు. దానితో బోర్ వెల్స్‌లోని నీటిని ఉపయోగించుకునే అవకాశం లేక రైతులు వేసిన పైర్లు అన్నీ, వరి మళ్లు కూడా నిట్ట నిలువునాఎండిపోయాయి. మీరిచ్చిన మాట మేరకు కాకపోయినా, కనీసం రెండు మూడు గంటల పాటైనా రైతులకు మీరు ఎక్కడా కరెంటు ఇచ్చిన పాపాన పోలేదు.

ఒక పాలక పక్షం సభ్యుడుః రోజుకు 9 గంటల పాటు కరెంటును ఇవ్వడం జరుగుతోంది .

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ః– అధ్యక్షా, వాళ్లను చెప్పమనండి.

(అంతరాయం )

అధ్యక్షా, రెండు, మూడు గంటల పాటు కూడా మీరు సక్రమంగా కరెంటును ఇచ్చిన పరిస్థితి ఎక్కడా లేదు. అందువల్ల పైర్లు నిట్టనిలువునా ఎండిపోయాయి. ముఖ్య మంత్రి గారు చెబుతూనే ఉంటారు. నిజానికి ఆయన రాష్ట్రంలో తిరిగినన్ని సార్లు ఇంత వరకూ ఏ ముఖ్యమంత్రీ తిరగలేదు. ఏ ఒక్కరూ తిరగలేదు. ఆయన గారు హెలికాప్టర్‌లో పర్యటించినన్ని పర్యటనలు ఈ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రీ ఇంతవరకూ పర్యటించలేదు. అది ప్రపంచ రికార్డు. అది గిన్నిస్ బుక్‌లో ఉందో లేదో నాకు తెలియదు. తప్పనిసరిగా అది అందులో ఉండవలసిన పరిస్థితి. ఒక వేళ గిన్నిస్ బుక్‌లోకి ఎక్కకపోతే దానిని ఎక్కించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేయాలి. ఆయన బాగానే తిరుగుతారు. ఆయనకు ఏ మేరకు పరిస్థితులు కనపడ్డాయో తెలియదు. వారు ఉదయం హెలికాప్టర్‌లో పర్యటనకు వెళితే మధ్యాహ్నానికల్లా హైదరాబాదుకు వెనుకకు రావడం జరుగుతుంది. మధ్యాహ్నం వెళితే సాయంత్రానికి తిరిగి హైదరాబాదుకు చేరుకుంటారు. వారలా రావడంలో, పర్యటించడంలో మాకు అభ్యంతరం లేదు. కాకపోతే ఇన్ని రోజులు తిరగడం జరిగింది గానీ, మీరు అక్కడ పర్యటించినపుడు ఏ మేరకు రైతుల ఆర్తనాదాలను , బాధలను విన్నారు? అసలు వారి ఆర్తనాదాలు వినపడతాయా? వినపడ్డాయా లేదా? ఆ విషయం చెప్పండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః– అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డి చెప్పినట్లుగా నాకు ప్రజలతో సన్నిహిత సంబంధాలున్న మాట వాస్తవం . ఏ సమస్య వచ్చినా నేను ఆ సమస్య వచ్చిన ప్రాంతాలకు వెడుతున్నాను. ప్రజల కష్టనష్టాలలో భాగం పంచుకుంటున్నాను. అందులో ఏ మాత్రం సందేహం లేదు. మీ ముఖ్యమంత్రి తిరగాలంటే తిరగలేరు. పాపం బైటకు పోతే ఎక్కడ కుర్చీ పోతుందోనని, కుర్చీని ఎవరైనా లాక్కుంటారోనని హైదరాబాదులోనే ఉంటారు. మాకు ఆ ప్రాబ్లెం లేదు. కాబట్టి నాకు భయం లేదు. నేను తిరిగిన మాట వాస్తవం . రైతుల ఆర్తనాదాలు నాకు వినపడ్డాయా లేదాని వారడిగారు. నాకు వినబడ్డాయి. ఆ విషయమై మేము ఆలోచించడం జరిగింది. అందువల్లనే ప్రజల వద్దకు పోతున్నాము. వారి కష్టనష్టాలలో పాలుపంచుకుని నేను ఏ మేరకు వారిని ఆదుకోగలనో ఆ మేరకు వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాను.

ఈ విషయం మీ కాంగ్రెసు పార్టీ వారికి తెలియడం లేదు. మీ నాయకురాలికి తెలియడం లేదని నేను తెలియజేస్తున్నాను. అంతే తప్ప ఇక్కడ ఎవరికీకాదని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇక్కడ ఎమ్.ఎల్.ఏలు అందరూ ఉన్నారు. మీరు ఇక్కడ ఎంతో బాగా మాట్లాడుతున్నారు. మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. చాలా సంతోషం . నేను ఒక విషయం అడుగుతాను. ఆంధ్ర రాష్ట్రంలో కూడా కరువు ఉందని , మీరు , మీ లీడరుకు ఎందుకు చెప్పలేకపోయారు? కనీసం మీ ఎ.ఐ.సి.సి. ప్రెసిడెంట్‌కు ఆంధ్ర గురించి ఒక్క మాట కూడా చెప్పలేని మీరు, ఇక్కడ మమ్మల్ని అడగడం ఎలా ఉందో ఒకసారి ఆలోచించుకోవాలి .

పార్లమెంట్‌లో ఒక ప్రతిపక్షనాయకురాలిగా ఉన్న మీ పార్టీ నాయకురాలు ఇటీవల ప్రధాన మంత్రి ని కలవడం జరిగింది. అప్పుడు కాంగ్రెసుపార్టీ పాలనలో ఉన్న రాష్ట్రాలలో కరువు ఉందని చెప్పారు తప్ప, ఆంధ్ర రాష్ట్రంలో కరువు ఉందని సానుభూ పలుకు పలుక లేదు. అలాంటి మీరు మమ్మల్ని ఇప్పుడు అడుగుతున్నారు .

నిన్న మౌంట్ అబూలో ఒక మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్‌లో కరువు గురించి మాట్లాడకపోతే పోయారు , గానీ ఆంధ్ర రాష్ట్రానికి వచ్చే సహాయాన్ని కూడా రాకుండా అడ్డుకొనడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది ఎంత దారుణం, ఎంత బాధాకరమో మీరు గమనించండి. నిన్న అబూ సదస్సులో మాట్లాడుతూ, కరువు సహాయంపై కేంద్రం రాజకీయం చేస్తున్నది. మేము తక్షణ సహాయం అందించవలసిందిగా ఎన్నోమాట్లు అడగడం, చెప్పడం జరిగింది. ఐతే దానిని వారు వినిపించుకోవడం లేదు. మీరు ఆంధ్ర ప్రదేశ్‌కు ఏమి చేశారు? పంజాబ్ విషయంలో ఏమి జరిగిందో మీరు పరిశీలించండి. రాజస్థాన్‌లో వరుసగా 5 ఏళ్లుగా కరువు వచ్చింది. ఏ మాత్రం ప్రభుత్వం నుండి సహాయం వారికి అంద లేదు. ఆంధ్ర ప్రదేశ్‌తో బాటు, రాజస్థాన్ తదితర రాష్ట్రాలలో ఇబ్బంది పడుతున్న వారు కూడా ప్రజలే కదాని నిలదీసే పరిస్థితి మీ నాయకురాలుకి ఉంది. నేను అడిగేది, ప్రతిపక్ష నాయకులుగా ఇక్కడ మీరు ఉన్నారు. మీ పార్టీ నాయకురాలు ప్రతిపక్ష నాయకురాలుగా అక్కడ ఉన్నారు. మీరు ఆవిడకు కనీసం సరిగా బ్రీఫ్ చేసి చెప్పండి. ఇక్కడ మాట్లాడటం కాదు, ఈ రాష్ట్రం మీద మీకు ఏమాత్రం అభిమానం ఉన్నా ఆవిడను కన్విన్స్ చేయండి. అప్పుడు మాట్లాడండి. అప్పుడు ప్రజలు నమ్ముతారుగానీ, ఈ విధంగా రెండునాల్కల ధోరణిలో మీరు మాట్లాడితే ప్రజలు నమ్మరని నేను తెలియజేస్తున్నాను.

ఉ.11.50

ఇదే కాదు, కరువు వచ్చిందని తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా చెప్పింది. కరువు చాలా బాగుందని ప్రతిపక్షనాయకులు ఇప్పుడే చెప్పారు. గత 8 , 10 సంవత్సరాల నుంచి కరువు వుందని చెప్పారు నేను కూడా అదే చెబుతున్నాను. నేను అడుగుతున్నాను మీ నాయకురాలు ఆంధ్రప్రదేశలో కరువు వచ్చిందని ఒక్క మాట మాట్లడలేదు. రేపు పార్లమెంటు వుంది అక్కడ మాట్లాడమని మీ నాయకురాలికి చెప్పండి, మేము కూడా మాట్లాడతాము. మేము చేసే సహాయం చేద్దాము. కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం రాబట్టడానికి కాంగ్రేస్ పార్టీ కూడా ప్రయత్నించవలసిన అవసరం వుంది. కేంద్ర ప్రభుత్వంలో ఉండే ప్రధాని మంత్రి మొదలుకొని మిగిలిన వాళ్లు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఎక్కువ సహాయం చేసిందని కాంగ్రేస్ పార్టీ క్రిటిసైజ్ చేసే పరిస్దిది వుంది. నేను ఒక్కటే చెబుతున్నాను, ఆంధ్ర రాష్ట్రానికి ఏమి చేశారో చెప్పండి . మీరే కాదు ఈ రోజు ప్రతిపక్ష నాయకురాలు కూడా చెప్పి తీరవలసిన అవసరం కూడా వుంది. ఔట్ ఆఫ్ ద వే ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఏమి చేశారో చెప్పాలని కూడా నేను డిమాండ్ చేస్తున్నాను. ఆ విధంగా మీరు ఆలోచించుకోండి. ఈ రోజు ఈ రాష్ట్రం కోసం తెలుగుదేశం పార్టీ వుంది. కాంగ్రేస్ పార్టీ ఆల్ ఇండియా పార్టీగా వుండి ఆంధ్ర రాష్ట్రంలో ఒక మాట, కర్నాటకలో ఒక మాట డిల్లీలో ఇంకొక మాట మాట్లాడతారు. ఇది మంచిది కాదు అని చెప్పి నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కరెంటు లేక పంటలు ఎండిపోయాయని వారు మాట్లాడారు, ఇండస్ట్రీస్‌కి, ఇండ్లకు కూడా కరెంటు కట్ చేసి మొత్తం వ్యవసాయానికి ఇచ్చి కాస్తో కూస్తో పంటలు కాపాడామంటే అది తెలుగుదేశం ప్రభుత్వం చేసింది తప్ప ఇంకొకటి కాదు. నీరు లేకపోతే పంటలు ఎండిపోయాయి తప్ప కరెంటు లేక పంటలు ఎండిపోలేదని చెప్పి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు అంతా ప్రతిపక్షంలో ఉన్నారు, మళ్లీ ఇన్ని స్థానాలు రావాలంటే ఆంధ్ర

రాష్ట్రానికి అన్యాయం చేస్తావుంటే మీరు చూస్తూవూరుకుంటే మళ్లీ ఇన్ని స్థానాలు రావు, దయచేసి ఆలోచించుకోండి, ఆత్మ విమర్శ చేసుకోండి, ఇక్కడే కాదు బయటకు పోతారు, అసెంబ్లీ హాలుకి వచ్చే పరిస్థితి లేదు. బయటనే వుంటారు అసెంబ్లీ హాలు లోపలికి కూడా రారు. దయచేసి ఆలోచించుకోండి, ఆలోచించకపోతే మీ విజ్ఞతకే వదిలి పెడుతున్నాను. మీ నిర్ణయానికి వదిలి పెడుతున్నాను అని తెలియచేస్తున్నాను.

Dr. M.V. MYSOORA REDDY: Point of Order. Sir, I want to attract your attention to Page 780 of Kaul & Shakdhar. ముఖ్యమంత్రిగారు మా అందరికి కూడా లీడరు. కాని నియమ నిబంధనలు పాటించవలసిన అవసరం వారికి కూడా వుంది. అటువంటి లీడరు గారే నియమనిబంధనలు పాటించకపోతే ఈ సభా గౌరవం ఏక్కడికి పోతుందో మీరు ఒక మారురూలింగ్ ఇవ్వాలి. Sir, you see the last paragraph. 'It was against the rules of parliamentary debate and decorum to make defamatory statements or allegations of incriminatory nature against any person and the position was rather worse if such allegations were made against persons who were not in a position …'. This is important. '..who were not in a position to defend themselves on the floor of the House. ఇక్కడ వారు మా పార్టీ లీడరు మీద చేసిన ఎలిగేషన్సు డిఫెండ్ చేసుకొనడానికి ఇక్కడ వారు లేరు. అక్కడే ఇంకొక పేజీ వుంది చూడండి, పత్రికల్లో వచ్చిన వార్తలను బేస్ చేసుకోకూడదని కూడా వుంది. అంధ్రప్రదేశ్‌లో కరువు ప్రాంతానికి సహాయం ఇవ్వవద్దని అనలేదు కాని కేంద్ర ప్రభుత్వం కాంగ్రేస్ పాలిత రాష్ట్రాల పట్ల వివక్షత చూపుతుంది అనే దానికి, ఆంధ్రప్రదేశ్ కరువుకు సంబంధం ఏమిటి? పత్రికల్లో వచ్చిన ప్రకటన డిస్టార్ట్ చేసి లీడరుగారే మాట్లాడడం ఈ సభకు అగౌరవంగా వుంటుంది. దీని మీద రూలింగ్ ఇవ్వండి అధ్యక్షా,

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, I would like to refer to Kaul &Shakdhar. 'A member has to be careful while making allegation. He has to satisfy himself that the source is …'. ఆయన కోట్ చేసిందే Page 780. 'A member has to be careful while making allegation. He has to satisfy himself that the source is reliable and the allegation is based on facts. ఇది ఏమంటే There is no defamation on anybody here. జరిగిన ఫ్యాక్టు ఏమిటి? మౌంటాబ్‌లో జరిగింది నిజము అవునా కాదా? కాంగ్రేస్ పార్టీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల మీటింగ్ జరిగిందా? లేదా? కాంగ్రేస్ పార్టీ అధ్యక్షురాలు అక్కడ లేరా? వుంటే ప్రెస్‌తో మాట్లాడ లేదా? మాట్లాడకుండా ప్రెస్ వాళ్లు రాస్తే కౌంటర్ రిజాయండర్ కూడా ఇవ్వవచ్చు. ప్రెస్ వాళ్లు అంత ఘోరంగా ఉంటారని నేను అనుకోను. కాంగ్రేస్ పార్టీ నాయకురాలు, 14 రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నారా? లేదా? పార్లమెంటరీ డెమోక్రసీ మనందరికి తెలుసు. దయచేసి ఇది కోట్ చేసి మా సమయం వృధాచేయవద్దని తమ ద్వారా ఆయన్ను ప్రార్థిస్తున్నాను.

డా. ఎం .వి. మైసూరారెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్

మిస్టర్ డిప్యూటి స్పీకర్: కరువు మీద చర్చ జరగనివ్వండి, కరువు మీద ఎక్కువ సమయం తీసుకోండి.

Dr. M.V. MYSOORA REDDY: Point of order. వారికి రూల్సు తెలియక కదూ స్పీకర్‌గారిని రూలింగ్ అడుగుతున్నాను. రూలింగ్ ఇవ్వాలి, అశోకగజపతిరాజు ఒక లైను క్రిందకు చదివితే 'A notice relating to an allegation based on newspaper reports is not allowed unless the member tabling it gives the Speaker substantial proof that the allegation has some factual basis. మిమ్ములను రూలింగ్ ఇవ్వమంటున్నాను. ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తిన్నాను. వారు ఒకటి లేవ నెత్తినారు. నేను మరొక పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తాను, I am not satisfied with the explanation given by Mr. P. Ashok Gajapathi Raju. మీరు రూలింగ్ ఇవ్వాలి, ఎటుబడితే అటు, అక్కడ వారి మీద ఎలిగేషన్సు చేసి కరువు మీద చర్చను ప్రక్కదారి పట్టిస్తున్నారు అనుకొంటే, కేంద్ర ప్రభుత్వం వివక్షత వేరు, ఆంధ్రప్రదేశ్ కరువు వేరు

(అధికార పక్షం నుంచి అంతరాయం)

నూటికి నూరు పాళ్లు నేరు, ఆ మాత్రం తెలియకపోతే నేను ఏమి చేస్తాను. ఆ జ్ఞానం లేకపోతే నేను ఏమి చేసేది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇదే మొదటిసారి కాదు గౌహతిలో ఇదే మాదిరి మీటింగ్ జరిగితే ఆ మీటింగ్‌లో ఆంధ్ర రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఎక్కువగా సహాయం చేస్తావుంది, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు ఎక్కువ వివక్షత చూపిస్తావుందని ఆ రోజు మాట్లాడారు. ఇప్పుడు అయితే ఒక అపోజిషన్ పార్టీ లీడర్‌గా కరువు కోసం రిప్రజంట్ చేయకపోయినా, మీ నాయకురాలు కనీసం ఆంధ్ర రాష్ట్రంలో కరువు వుందని కూడా మాట్లాడకపోతే ఏమి అనుకోవాలో ఆలోచించండి. ఈరోజు మీరు మాట్లాడడం కాదు. ఆంధ్ర రాష్ట్రం మీద మీ నాయకురాలికి ఎందుకు సవతితల్లి ప్రేమ అనిచెప్పి నేను మిమ్ములను అడుగుతున్నాను. మీకు ధైర్యం లేదా అని నేను అడుగుతున్నాను. మీ నాయకురాలికి చెప్పలేరా అని అడుగుతున్నాను. మీరు పోయినా కూడా ఇంటర్వ్యూ దొరుకుతుందో లేదో తెలియదు కాని, మీకు ధైర్యం వుంటే మీ నాయకురాలిని కన్విన్సు చేసి తరువాత ఇక్కడ ఫైట్ చేయండి, ప్రజలు హర్షిస్తారు, మేము కూడా హర్షిస్తాము. ఏదో పాయింట్ మీద మాట్లాడడం కరెక్టు కాదు. నేను వ్యక్తిగతంగా మీ నాయకురాలిని క్రిటిసైజ్ చేయడం లేదు. ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం చేస్తావుంటే నేను అయితే సమాధానం చెప్పవలసిన బాధ్యత వుంది. మీ లీడర్‌కు కూడా వుందని చెప్పి నేను తెలియచేసుకుంటున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ అంటే సోనియాగాంధీగారికి సవతితల్లి ప్రేమ వుందని ముఖ్యమంత్రిగారు సెలవు ఇచ్చారు. నేను అడుగుతున్నాను ముఖ్యమంత్రి ఆంధ్ర రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను పరామర్శించాలని కనీస ఇంగితజ్ఞానం మీకు లేకపోయినా ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా సోనియాగాంధీగారు వచ్చారు. ఇవ్వాళిది కాదు 3 1/2 సంవత్సరాల క్రితం మెదక్, వరంగల్ జిల్లాలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులయొక్క భార్యలను పరామర్శించారు.

మ.12.00

ఆమె వారికి ధైర్యం చెప్పడమే కాకుండా, ఎన్ని రకాలుగా సహాయం చేయాలో అన్ని రకాలుగా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పి, ఆత్మహత్యల జోలికి పోవద్దని ధైర్యం చెప్పింది. ఆమె అదేపనిగా ఇక్కడకి వచ్చి, ఆత్మహత్యల జోలికి పోవద్దని, మనోధైర్యం చెపితే మన ముఖ్యమంత్రి గారు '' రైతులు ఆత్మహత్యలు చేసుకొంది రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా'' గురించేనని అన్నారు. ఈయన రైతుల ప్రాణాలకు విలువ కట్టిన ముఖ్యమంత్రి అని తెలియజేస్తున్నాను. రైతుల ప్రాణాలకు విలువ కట్టారు. గడచిన నాలుగు సంవత్సరాల నుండి ఎక్స్‌గ్రేషియా ఇచ్చే కార్యక్రమాన్ని ఆపినా, నేడు భారతదేశంలో ఆత్మహత్యలు చేసుకొంటున్న ప్రతి నలుగురిలో ముగ్గురు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన వారే ఉన్నారంటే సిగ్గుతో తల దించుకోవాల్సిన అవసరం ఉందా, లేదా అని అడుగుతున్నాను. ఈ విషయం నేను చెపుతున్నది కాదు. మీ మద్దతుతో కేంద్రంలో ఉన్న బి.జె.పి. ప్రభుత్వం రాజ్యసభలో ప్రభుత్వం తరఫున చెప్పిన జవాబు అని తెలియజేస్తున్నాను. నేటికీ ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. ''రాష్ట్రంలో రైతులకు పిచ్చిపట్టి ఆత్మ హత్యలు చేసుకొంటున్నారు'' అని ఈ రాష్ట్రానికి సంబంధించిన మంత్రి గారు అంటున్నారు. పిచ్చిపట్టింది ఎవరికి అధ్యక్షా, చెప్పిన మంత్రికా, లేక రైతులకా అని అడుగుతున్నాను. ఈ సంవత్సరం ఒక్క అనంతపురం జిల్లాలోనే 120 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొంటే, ప్రతి రోజు లక్షల రూపాయలు ఖర్చు చేసి హెలీక్యాప్టర్‌లో దేశమంతటా తిరిగి వచ్చే ముఖ్యమంత్రి గారు, ఒక్కసారైనా అనంతపుర్ జిల్లా రైతులు ఆత్మహత్యలు ఎందుకు చేసుకొంటున్నారో పరిశీలన చేశారా అని అడుగుతున్నాను. శ్రీమతి సోనియా గాంధీ గారు, స్వయంగా ఢిల్లీ నుండి ఇక్కడకి వచ్చి పార్టీ తరఫున వసూలు చేసిన సొమ్ము నుండి రూ 30 వేలు చొప్పున ఒక్కొక్కరికి ఇచ్చారు. ఈ ఘనకీర్తి ఆమెది. ఈ రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను

పూర్తిగా విస్మరించి, ఒక్క ఎ(ర ఏగాణి నైనా వారి కుటుంబాలకు ఇవ్వాలన్న ఆలోచన కూడా చేయలేదని మనవి చేస్తున్నాను. నేడు వీరు, ఆమెకు ఈ రాష్ట్ర రైతాంగం పట్ల ఆలోచన లేదని అనడమన్నది తప్పు, పాపం, దుర్మార్గం అని తెలియజేస్తున్నాను. ఆవిడ మౌంట్ అబూలో కాంగ్రెస్ పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రుల సమావేశానికి అధ్యక్షత వహించి సమావేశాన్ని నిర్వహించారు. ఆయా ప్రాంతాల సమస్యలను బట్టి, ప్రత్యేక పరిస్థితులను బట్టి, ఆయా రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయం ఎక్కువగా వస్తోందా, తక్కువ వస్తోందా అన్న విషయాలు తెలుసుకోవడం ఆమె తక్షణ కర్తవ్యం. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై వివక్షత చూపకుండా, అన్ని రాష్ట్రాలకు సరైన న్యాయం జరగాలని, ఒక పార్టీ ఒక రాష్ట్రములో ఉన్నంత మాత్రాన ఆ రాష్ట్రంపై వివక్షత చూపకూడదాదని ఆమె అన్నారు.

గత సంవత్సరం రాష్ట్రంలో ఏర్పడ్డ కరువుని దృష్టిలో పెట్టుకొని, రాష్ట్రంలోని అన్నార్తుల నిమిత్తం, ఏ రాష్ట్రం సాధించని విధంగా 31 1/2 లక్షల టన్నుల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం నుండి ఈ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిందని చెప్పుకొన్నారు. నేడు రాష్ట్రంలో గత సంవత్సరం కంటే కూడా రెట్టింపు కరువు ఉంది. మరి నేటి పరిస్థితులకు ఎందుకు స్పందించడం లేదని అడుగుతున్నాను. బియ్యం నిల్వలతో గోడౌన్స్ నిండిపోయి, మగ్గిపోతున్నాయని అన్నార్తుల అన్నార్తిని తీర్చమని సుప్రీమ్ కోర్టు చెపితే, ఆ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యాన్ని ఇస్తే, ఆ బియాన్ని వీరు ఏమి చేశారంటే, పంది కొక్కుల్లా దోచుకు తిన్నారు. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. మామూలు సాధారణ శాసనసభ్యులే కాదు......

(అంతరాయం)

ఈ సమావేశాలు అయ్యే లోపు, పనికి ఆహార పథకం పై ఒక ప్రత్యేక మైన డిబేట్ ఏర్పాటు చేసుకొందాము. అప్పుడు చర్చిద్దాము. శాసనసభ్యులైతేనే మి, మంత్రులైతే నేమి, శాసనసభ్యురాళ్ల భర్తలు, ఒక్కరా, ఇద్దరా అందరికి ఇదే పని. ఏ మాత్రం ఇబ్బంది పడకుండా, అన్నార్తులకు చెందాల్సిన బియ్యాని దోచుకు తింటున్నారు. అలా దోచుకు తిన్నదంతా కూడా అరిగి పోతున్నది. కేంద్ర ప్రభుత్వం కరువు వచ్చినప్పుడు డబ్బు ఇస్తే అన్యాక్రాంతమౌతోందని బియ్యాన్ని ఇస్తే దాన్ని కూడా తింటున్నారు.

( అంతరాయం )

డా.ఎన్. జనార్ధనరెడ్డి :-మీ పులివెందలలో.......

( అంతరాయం )

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు(కడియం) :- మీరు దోచుకు తిన్నారు. సిగ్గులేదు. రోజుకో లారీ పట్టుపడున్నట్లు పేపర్‌లో వస్తోంది. సిగ్గులేదు. You are the only Minister.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు కూర్చోండి.

( అంతరాయం )

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు :- రోజుకో లారీ దోచుకు తింటున్నారు. నేను రుజువు చేస్తాను. ఒక మంత్రి గా ఉండి ఎందుకు ఊరికే మధ్యలో లేస్తారు. సిగ్గుపడాలి.

( అంతరాయం )

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- ఒక రాష్ట్ర మంత్రిగా మీరు (డా.ఎన్.జనార్ధనరెడ్డి ) ప్రవర్తించడం లేదు. ఆ విధంగా మీరు మాట్లాడడంలేదు. పులివెందలలో ఇర్రెగ్యులారిటీలు జరిగితే మీరు బ్రహ్మండముగా యాక్షన్ తీసుకోండి. ప్రభుత్వం మీ చేతుల్లో ఉంది. యాక్షన్ తీసుకోలేనంత చేత కానివాళ్లా. ప్రభుత్వం మీది, యాక్షన్ తీసుకోండి.

డా.ఎన్. జనార్ధనరెడ్డి :- తీసుకొంటాము.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- తీసుకోండి. ప్రభుత్వం మీ చేతుల్లో ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ముఖ్యమంత్రి గారు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- నేను ఈల్డ్ కావడం లేదు. మీరు నన్ను అడగాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సభా నాయకుడు మాట్లాడతానని అడిగినప్పుడు అవకాశం ఇవ్వాలి.

(అంతరాయం )

శ్రీ కాగిత వెంకటరావు (మల్లేశ్వరం):- ఒక్క ప్రతి పక్ష నాయకుడే మాట్లాడాలా.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- సోనియా గాంధీ గారు ఎక్కడ మాట్లాడినా, నేను ఎక్కడ మాట్లాడినా అన్నార్తులకు సంబంధించిన బియ్యాని దోపిడీకి గురిచేయవద్దనే అంటున్నాము. వీరు బీహార్ స్కాం గురించి మాట్లాడారు. రూ.3600 కోట్ల విలువ చేసే బియ్యంలో ఏదో 15,20 శాతం బియ్యం మాత్రమే మిసప్రాప్రియేటైనట్లు ఈ ప్రభుత్వమే ఒప్పుకొంది. అది మామూలే అని అన్నారు. అంటే, ఏడెనిమిది వందల కోట్ల రూపాయల విలువైన బియ్యం మిసప్రాప్రియేటైతే, మీకు లెక్కలేదు. బీహార్‌లో జరిగిన స్కామ్ సొమ్ము ఎంతో చూసుకోండి. రూ.3600కోట్లలో 20 శాతం మిసప్రాప్రియేటైతే, ఇది మామూలే, సర్వ సాధారణమే అంటే ఎట్లా?
మ.12.10

ఏడు వందల కోట్ల రూపాయల మిసప్రాప్రియేషన్ స్కామ్ అంటే మీకు లెక్కే లేదు.అధ్యక్షా, ఇది ఎలా వుందంటే ఏదో సామెత చెప్పినట్లు...... ఏనుగులు తినే వారికి పీనుగులు ఒక లెక్కా అని. అదేపనిగా పెట్టుకున్న మీకు సోనియా గాంధీని గురించి గాని మరొకరి గురించి కాని మాట్లాడవద్దని కోరుతున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరాలు )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: రాజశేఖర రెడ్డి గారూ, ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, .........

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: నో.... అధ్యక్షా, ఐ యామ్ నాట్ ఈల్డింగ్.... మేము మాట్లాడిన తరువాత వారిని మాట్లాడమనండి.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: ఏం మాట్లాడుతున్నారు? అధ్యక్షా ఎందుకు భయపడుతున్నారు? మీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడవచ్చు. మేము మాట్లాడతామంటే భయపడుతున్నారు. మీరు పందికొక్కులన్నా మేం వినాలా? మీరే ఆలోచించుకోవాలి ఏం మాట్లాడుతున్నారో....

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు శ్రీ జక్కంపూడి రామ మోహన్ రావు, డా.ఎమ్.తిప్పేస్వామి, శ్రీ ధర్మాన ప్రసాద రావు శ్రీ ఎన్.వరదరాజుల రెడ్డి ప్రభృతులు స్పీకర్ పోడియమ్ దగ్గరకు వెళ్లి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: ఈ రౌడీయిజమ్ ఏమిటండీ?.....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: నన్ను చెప్పనిస్తారా...... లీడర్ ఆఫ్ ది హౌస్ కాని, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ కాని మాట్లాడాలనుకొని ఎప్పుడు చేయి ఎత్తినా అనుమతించాలని మన రూల్స్‌లో వున్నది కదా.....

( పోడియమ్ వద్ద నున్న కాంగ్రెస్ సభ్యులందరూ తిరిగి తమస్థానాలకు వెళ్లారు)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా,......

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, నో..... ఐ యామ్ నాట్ ఈల్డింగ్.... (అంటూ అకస్మాత్తుగా స్పీకర్ పోడియమ్ వద్దకు వెళ్లి వెంటనే తమ స్థానం వద్దకు తిరిగి వచ్చారు)

శ్రీ జక్కంపూడి రామ మోహన్ రావు: అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతున్నపుడు ఆయన అనుమతి లేకుండా ముఖ్యమంత్రి మాట్లాడడానికి అవకాశమివ్వడం ఇదేం సంప్రదాయం?

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ప్లీజ్ టైమ్ వేస్ట్ చేయకండి..... రూల్స్ ప్రకారం సభా నాయకుడు కాని, ప్రతిపక్ష నాయకుడు కాని ఎప్పుడు మాట్లాడాలనుకున్నా వారికి అవకాశమివ్వాలి.

శ్రీ జక్కంపూడి రామ మోహన్ రావు: వాళ్లు ఎప్పుడు మాట్లాడాలనుకున్నా అవకాశమివ్వ వచ్చు. కాని ప్రతిపక్ష నాయకుడు మాట్లాడడం పూర్తయిన తరువాత అప్పుడు మాట్లాడమనండి. ముందు ప్రతిపక్షనాయకుడు చెప్పేది పూర్తి కానివ్వండి.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్(డోర్నకల్): అధ్యక్షా, మమ్మల్ని మాట్లానివ్వరా? మా గొంతు నొక్కేస్తారా?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ........

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు శ్రీ జక్కంపూడి రామ మోహన్ రావు స్పీకర్ పోడియమ్ దగ్గరకు వెళ్లి సభా సాంప్రదాయాలను పాటించని ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, వారేమో ఇష్టమొచ్చినట్లు మాట్లాడతారు. దానికి సమాధానం చెప్పడానికి ప్రయత్నిస్తే మాట్లాడనివ్వరు. ఇదేం పద్ధతి? ఇంత రౌడీయిజమా?

మ.12.20

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

(స్పీకర్ పోడియం వద్దనున్న కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం .)

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఐ యామ్ ఆన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్. అధ్యక్షా, హౌస్‌లో డీసెన్సీ అండ్ డెకోరమ్ మెయిన్‌టెయిన్ చేయడం చాలా ఇంపార్టెంట్. అపోజిషన్ లీడర్ తాను మాట్లాడుతున్నపుడు డీసెన్సీ , డెకోరమ్ మెయిన్‌టెయిన్ చేయాలి. డిగ్నిటీ ఆఫ్ ది హౌస్‌ను అప్‌హోల్డ్ చేయవలసిన బాధ్యత కూడా ఆయన మీద వుంది. ఆయన కూడా డిగ్నిటీ మెయిన్‌టెయిన్ చేయాలి. తాను ఏదైనా మాట్లాడుతున్నపుడు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సమంజసం కాదు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

వారు నోటికి వచ్చినట్లు మాట్లాడడం భావ్యం కాదు. మనం ఈరోజు చాలా ముఖ్యమైన సబ్జెక్ట్ మీద చర్చిస్తున్నాం . ఈ విషయానికి సంబంధించి ఏవైనా సూచనలు, సలహాలు ఇచ్చినా, ఏవైనా లోపాలు వుంటే చెప్పినా, ప్రభుత్వం వాటిని తప్పకుండా పరిగణలోకి తీసుకుంటుంది. ఆవిధంగా చేయకుండా, ఏవిధమైన డీసెన్సీను మెయిన్‌టెయిన్ చేయకుండా, ఇక్కడ వున్న వాళ్లంతా దొంగలు అన్న విధంగా మాట్లాడుతున్నారు. అంతే గాకుండా సాక్షాత్తు అపోజిషన్ లీడరే పోడియం వద్దకు దూసుకరావడం ఎక్కడా చూడలేదు. డెప్యూటీ స్పీకర్‌గారు ఇచ్చిన రూలింగ్‌ను ఖాతరు చేయకుండా హౌస్‌ను డిస్టర్బ్ చేయాలని ప్రయత్నించడం దురదృష్టకరం . మనకు కొన్ని సాంప్రదాయాలున్నాయి, కౌల్ అండ్ షక్టర్ బుక్‌ను ఫాలో అవుతున్నాం, హౌస్ రూల్స్‌ను ఏర్పాటు చేసుకున్నాం . లీడర్ ఆఫ్ ది హౌస్ లేక అపోజిషన్ లీడర్ లలో ఎవరైనా ఇంటర్‌వీన్ కావాలనుకుంటే జనరల్‌గా వారికి స్పీకర్‌గారు అవకాశం ఇవ్వడం జరుగుతుంది. అపోజిషన్ లీడర్ మాట్లాడుతూ, నేను ఈల్డ్ కాను, నా ఇష్టం వచ్చినట్లు మాట్లాడతానంటే అది మంచి పద్ధతి కాదు. డెప్యూటీ స్పీకర్‌గారు రూలింగ్ ఇచ్చారు. ఎందుకంటే every floor leader has got a right to interfere whenever he wants. That is an established convention. That is an established law. That cannot be objected by anyone. I request the Hon'ble Speaker to permit the Leader of the House to express his views on whatever has been spoken by the Leader of the Opposition ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ పోడియం వద్దకు వచ్చి ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయడానికి ప్రయత్నించడం మంచి సాంప్రదాయం కాదు. Every floor leader has got a right to express his opinion. How can you object?

మేడమ్ స్పీకర్ః   దయచేసి అందరూ వెళ్లి కూర్చోండి.  మీకు కూడా మాట్లాడడానికి అవకాశం ఇస్తాను.   కరువు మీద డిస్కస్ చేయాలని మీకు లేదా?   దయచేసి కూర్చోండి.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావుః  మాటిమాటికి లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌ను అవమానపరచాలని ముఖ్యమంత్రిగారు లేచి మాట్లాడడానికి ప్రయత్నించడం ఏవిధంగా సమంజసం?   మన స్టేట్ గురించి మాట్లాడమంటే వేరే రాష్ట్రాల గురించి, మౌంట్ ఆబూ గురించి వారెందుకు మాట్లాడుతున్నారు?   మేము పద్ధతిగానే మాట్లాడుతున్నాం, ఎటువంటి అన్‌పార్లమెంటరీ లాంగ్వేజీ యూజ్ చేయడం లేదు.  సబ్జెక్టును ఎక్కడెక్కడికో తీసుకెళుతున్నారు.

మేడమ్ స్పీకర్ః  కరువు మీద డిస్కస్ చేయాలని మీకు లేకపోతే ఇక నేనేమీ చేయలేను.   ఇది మంచి పద్ధతి కాదు.   వాట్ ఈజ్ దిస్?  దయచేసి వెళ్లి కూర్చోండి.

శ్రీ నోముల నరసింహయ్యః   అధ్యక్షా, నేను ఒక సజెషన్ ఇస్తాను.   కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెళ్లి కూర్చోవాలని  రిక్వెస్ట్ చేస్తాను.  రూలింగ్ పార్టీ వాళ్ల నుంచి కూడా ఇంటరప్షన్స్ వస్తున్నాయి.  వాళ్లకు కూడా మీరు చెప్పండి.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి(వాయల్పాడు)ః   అధ్యక్షా, రూలింగ్ పార్టీ వాళ్లు ఇంటరప్షన్స్ సందర్భంలో అసెంబ్లీలో పేపర్లు చదువుతున్నారు.   రూలింగ్ పార్టీ వాళ్లే ఈవిధంగా చేయడం మంచి పద్ధతి కాదు.

శ్రీ నోముల నరసింహయ్యః   అధ్యక్షా, ప్రభుత్వానికి కరువు మీద డిస్కస్ చేయాలనే ఉద్దేశ్యం లేనట్లు కనిపిస్తోంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకసిర)ః    అధ్యక్షా, పొద్దస్తమానం ఈవిధంగా వాళ్లు ఇంటరప్ట్ చేస్తే ఎలా?    మాట్లాడిన నాలుగు నిముషాలలో పది సార్లు ఇంటరప్ట్ చేస్తే ఎలా?   మేము మాట్లాడిన విషయాలను నోట్ చేసుకుని, తర్వాత రిప్లై ఇవ్వమని చెప్పండి.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి(ప్రొద్దుటూరు)ః    అధ్యక్షా, కరువు మీద చర్చ చేయడానికి ప్రభుత్వానికి ఆసక్తి లేదు.   ఆకలి చావులతో రైతులు, రైతు కూలీలు నాశనమై పోవాలని ప్రభుత్వం కోరుకుంటోందా?

మ. 12.30

కరువు మీద చర్చ జరగాలని వారికి లేదు..... ప్రజలు ఆకలితో చచ్చిపోతున్నారు....

శ్రీ నోముల నర్సింహయ్య ః  మీరు అవకాశం ఇస్తే మేము రిక్వెస్ట్ చేస్తాము. ఇటువైపు నుంచి ఇంటరప్షన్స్ వస్తున్నాయి, దానిపై మా అభిప్రాయం చెప్పనివ్వండి....

మేడమ్ స్పీకర్ ః  చెపితే వారు కూర్చుంటారా?

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి ః  మైక్ ఇస్తే కూర్చుంటాం.

మేడమ్ స్పీకర్ ః నాకు టర్మ్స్ డిక్టేట్ చేయడం ఏమిటి? It is not proper to say like that. ఇంతవరకు లీడర్ ఆఫ్ ది హౌజ్ మాట్లాడేటప్పుడు లీడర్ ఆఫ్ ది అపొజిషన్ లేస్తే నేను అవకాశం ఇవ్వలేదా? అదేవిధంగా లీడర్ ఆఫ్ ది అపొజిషన్ మాట్లాడేటప్పుడు లీడర్ ఆఫ్ ది హౌజ్ ఏదైనా చెప్పాలంటే చెప్పనివ్వండి. ఎందుకు మీకు ఇంత పట్టుదల? వారు చెప్పేది వారు చెపుతారు, మళ్లీ మీరు చెప్పేది మీరు చెప్పండి. మీరు చెప్పినట్టు నేను నడవాలా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః పది నిమిషాలలో నాలుగుసార్లు లేస్తే ఎట్లా? ఆ టైం అంతా మా ఎకౌంట్‌లో వేస్తారు మీరు....ఎందుకు అంత భయం? నిద్రలో కూడా సోనియా గాంధీనే వాళ్లకు... ఇది క్వశ్చన్ అవర్ కాదు కదా వెంట వెంటనే సమాధానాలు చెప్పడానికి. మేము మాట్లాడిన తరువాత చెప్పమనండి...

మేడమ్ స్పీకర్ ః మీకు బాగా అలవాటైంది, లీడర్ ఆఫ్ ది హౌజ్ మాట్లాడుతుంటే ఇటు వైపునుంచి లేస్తారు, ఇటువైపునుంచి మాట్లాడితే అటు వైపు లేస్తారు. ఒకరు మాట్లాడుతుంటే ఇంకొకరు లేవకుండా వుంటే బాగుంటుంది. కాని అట్లా చేయరు కదా? When they want to say something, they can say that. They got the right to do so.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః ఫస్ట్ ఆ వైపు చెప్పండి.

మేడమ్ స్పీకర్ ః మీకు డిస్కషన్ అవసరం లేదా? మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను కదా? మాట్లాడండి.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డిః అధ్యక్షా,.........

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డిః మైక్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ః రూల్స్‌లోనే వుంది, కూర్చోండి.........when the leader of the House wants to say sanctiong, let him say, Then leader of the House can continue his speach

శ్రీ వై. రామకృష్ణుడు ః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. మన సాంప్రదాయం ప్రకారంగాని, లేదా కౌల్ అండ్ షక్దర్ ప్రకారంగాని రూల్స్ క్లియర్‌గా వున్నాయి. మీరు 1983 వ సంవత్సరంనుంచి ఈ హౌజ్‌లో వున్నారు, మేము కూడా చాలా మందిమి ఈ హౌజ్‌లో 1983 నుంచి ఉన్నాము. బహుషా రాజశేఖర్‌రెడ్డిగారు కూడా 1978 నుంచి ఉన్నారు. ఎప్పుడైనా అపొజిషన్ లీడర్ మాట్లాడేటప్పుడు ఏదైనా ఇన్‌కన్వీనియన్స్ మాటలు మాట్లాడుతుంటే ఫ్లోర్ లీడర్స్ లేచి మాట్లాడడానికి కూడా అవకాశం వుంటుంది, లీడర్ ఆఫ్ ది హౌజ్ మాట్లాడడానికి మన సాంప్రదాయం ప్రకారం అవకాశం వుంటుంది. అదేవిధంగా లీడర్ ఆఫ్ ది హౌజ్ మాట్లాడేటప్పుడు అపొజిషన్ లీడర్ ఇంటర్వీన్ కావాలనుకొన్నప్పుడు అందుకు ఎవరూ ఆబ్జక్షన్ చెప్పవలసిన అవసరం లేదు. కౌల్ అండ్ షక్దర్‌లోని పేజ్ నెంబర్ 140 లో క్లియర్‌గా వుంది. " Leader of the House deals with procedural matters regarding the business of the House and advises the House in every difficulty as it arises. For that purpose, he should present either in the House or in the room and have the right to address the House, whenever he likes." అందువల్ల రాజశేఖర్‌రెడ్డిగారికి తెలియకపోవడం కాదు, తెలిసివుండీ ఈవిధంగా ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఈరోజున ఈ ఇష్యూపై మాట్లాడుతున్నప్పుడు శాసన సభ్యులు అందరు ఈ డిబేట్‌ను ఆపుచేయాలనే ఉద్దేశంతో పోడియం దగ్గరకు రావడం మంచిది కాదు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు వారు భయపడవలసిన పని లేదు. గవర్నమెంటు ఏమి చేయబోతున్నదో వారు చెపుతున్నారు. అదేవిధంగా ఈ రాష్ట్రం పట్ల మీరు సవతి

తల్లి ప్రేమ చూపుతున్నారని మాట్లాడితే మీకు బాధ కలుగవచ్చుకాని వున్న వాస్తవాలు మాట్లాడేటప్పుడు ఇబ్బంది పడవలసిన అవసరం లేదు. So, let us continue the discussion and we are ready to reply to any point raised by them. దగ్గర దగ్గర గంటనుంచి ఈ హౌజ్‌ను స్టాల్ చేసే ప్రయత్నం మంచిది కాదు. ఈరోజు ప్రజలందరూ చూస్తున్నారు. ఈరోజు వీళ్లు ఏమి మాట్లాడుతున్నారు, సభలో ఏం జరుగుతుంది, మాకు ఏమి రిలీఫ్ ఇస్తారని వారు ఎదురుచూస్తున్నారు. అందువల్ల ఈ విధంగా స్టాల్ చేయడం మంచిది కాదు. ప్రజలు మిమ్మల్ని తప్పుగా అర్థం చేసుకొంటారు. I, therefore, personally request them to resume their seats and co-operate with the Chair in transacting the business.

మ.12.40

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి – మీరు ఇంటరప్టు చేయవద్దు – అలా అయితేనే మేము కూర్చుంటాము .

( పోడియం వద్దనున్న సభ్యులు తిరిగి తమస్థానాలలోకూర్చున్నారు .)

డా . వై .ఎస్ . రాజశేఖర రెడ్డి – అధ్యక్షా, మొత్తం – ఇన్‌సిడెంటు జరిగినప్పుడు మీరు లేరు. కాబట్టి ..... Let me bring to your notice the thing happened then. అధ్యక్షా, let me first express my regrets for walking into the well. Madam Speaker, I have the proud privilege of being a Member of this House and any other House, from the year 1978. Therefore, నేను ఏదో కావాలనిగాని, ఇంటెన్షనల్‌గాగాని వెల్‌లోకి వచ్చే ఉద్దేశ్యం కాదు . గాని, ఒక విషయం మీతో చెప్పాలి అధ్యక్షా --- మీరు, ఒక్కొక్కరికి సంబంధించిన టైమ్ కాలుక్యులేట్ చేసేటప్పుడు ఇంటరప్షన్స్ కూడా మెంబర్సుకు ఇచ్చిన టైమ్‌లో కలిపి కాలుక్యులేట్ చేస్తారు కదా?

మేడమ్ స్పీకరు – తరువాత చెప్పుతాను ......

డా .వై .ఎస్ . రాజశేఖరరెడ్డి – ఇవాళ డిష్కషన్ మొదలు పెట్టిన తరువాత మంత్రిగారు ఇంటరప్టు చేశారు – కూర్చున్నాను . I wanted him to say whatever he likes to say. So, I had yielded. యీల్డు అయిన తరువాత కూడా మళ్లీ ముఖ్యమంత్రిగారు లేచారు . ఫర్‌దర్‌గా ఇంకొకసారి ముఖ్యమంత్రిగారు లేచారు . ఇంటరప్టు చేశారు . నాకు తెలిసినంతవరకు – లీడర్ ఆఫ్‌ది హౌసుగాని, లీడర్ ఆఫ్‌ది అపొజిషన్‌గాని మాట్లాడేటప్పుడు ఎవరు అయినా ఇంటరప్టు చేయాలని అనుకుంటె, .....

Dr. N. JANARDHANA REDDY : Intervening is different from interruption.

(Interruptions from Congress Benches)

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి – ముఖ్యమంత్రిగారు ఆ విధంగా ఇంటరప్టు చేశారు . ఇంటరప్షన్ చేయడానికి నేను అవకాశం ఇచ్చి, నేను యీల్డు అయిన తరువాత కూడా, సభా సంప్రదాయాన్ని పూర్తిగా ఉల్లంఘించి– భారతదేశంలోనే ఒక ప్రముఖమైన పార్టీ నాయకురాలి గురించి డెరిగెటరి స్టేటుమెంట్సు చాలా మాట్లాడారు అధ్యక్షా . అయినా ఆ సబ్జెక్టుకు

సంబంధించి మాత్రమే నేను జవాబు చెప్పాను తప్ప --- We did not in any way come in the way of proceedings of the House. బేసిక్‌గా ఒకసారి ఈల్డు అయ్యాను. అలాగే, రెండుసార్లు, మూడుసార్లు యీల్డు అయ్యాను– వారు మాట్లాడారు. ఇది ధర్మం కాదు అధ్యక్షా. ఎప్పుడు కాని, ఎక్కడగాని, లీడర్ ఆఫ్‌ది అపొజిషన్‌గాని, లీడర్ ఆఫ్‌ది హౌసుగాని మాట్లాడేటప్పుడు ఇంటరప్టు చేసే సంప్రదాయం ఎప్పుడు అయినా వుందా? మాట్లాడే మెంబరు యీల్డు అయిన తరువాతనే జరుగుతుందా? మరో విధంగా జరగదు. కాని, ఏ విధంగా వుందంటె, ముషాయిరా లాగా నేను ఒక పాట పాడిన తరువాత ఆయన ఒక పాట పాడడం లాగా వుంది. పాయింటు టు పాయింటు కు మాట్లాడడం – జవాబు చెప్పడం ఇది క్వశ్చన్ అవర్ కాదు. మేము మాట్లాడేటప్పుడు ముఖ్యమంత్రిగారు పాయింట్సు నోటు చేసుకోవాలి. డిస్కషన్‌కు సంబంధించిన పాయింట్సు నోటు చేసుకోవాలి. ఆయన డిస్కస్ చేయడానికి ఏంపుల్ అపార్చునిటి వుంది. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటె, లీడర్ ఆఫ్‌ది అపొజిషన్ మాట్లాడేటప్పుడు ముఖ్యమంత్రిగారు లేస్తూనే మా మైకును ఎవరు కట్ చేస్తారో తెలియదు. This is not a point by point debate. At the end of the Debate, the Chief Minister have ample opportunity left with to answer the points. But, ముఖ్యమంత్రిగారు లేస్తూనే మా మైకులు కట్ అవుతుంది – ముఖ్యమంత్రిగారి మైకు వస్తుంది. ఇదెక్కడి న్యాయం. Madam Speaker, I am not casting any aspersion to the Chair. Please clarify my point. మీకు తెలుసు అధ్యక్షా, మీరు విదేశాలకు వెళ్లి వచ్చారు. ఎక్కడ అయినా, ప్రపంచంలో, ఏ సభలో అయినా ఇటువంటి సంప్రదాయం వుందా?

ఇవాళ రెండు,మూడుసార్లు కూడా ఈవిధంగా ఇంటరప్షన్‌కు యీల్డు అయిన తరువాత కూడా, మళ్లీ కావాలని మీరు అంటె యీల్డు అవుతాను అధ్యక్షా ....కాని, ఇది పద్ధతి కానే కాదు. లీడర్ ఆఫ్‌ది అపొజిషన్ మాట్లాడేటప్పుడు ముఖ్యమంత్రిగారు లేస్తూనే మైకు కట్‌కావడం సంప్రదాయమా? మీరు విదేశాలలో స్పీకర్సు కాన్ఫరెన్సుకు పోయారు, ఎక్కడ అయినా ఇటువంటి సంప్రదాయం వుందా? మీరు తెలియచేయండి అధ్యక్షా.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు – నేను ముందుగా మాట్లాడినప్పుడు గౌరవసభ్యులు శ్రీ మైసూరారెడ్డిగారు చెప్పిన తరువాత దానిపై క్లారిఫికేషన్ ఇచ్చాను. ఇప్పటికే, ప్రతిపక్ష నాయకుడి హోదాలో వుండి, మంత్రులను, ఎంఎల్‌ఏలలను అందరిని పట్టుకుని పందికొక్కులు అని మాట్లాడడం అది ఏమాత్రం అర్థం కావడం లేదు.

(ఇంటరప్షన్)

అందుకని అధ్యక్షా, నేను ఇంటరప్టు చేయడం కాదు, ఇంటర్‌వీన్ కావాలి అనుకున్నాను. ఇది హుందాతనంగా వుండదు అని చెప్పాను. డిప్యూటీ స్పీకరుగారు అవకాశం ఇవ్వడం జరిగింది. ఈ హౌసులో నాకు తెలిసినంతవరకు ఏ ప్రతిపక్ష నాయకుడు కూడా పోడియంలోకి రావడం ఇంతవరకు ఎవరూ చేయలేదు. రాజశేఖరరెడ్డిగారు ఆయనకే ఆ ఘనత దక్కింది. రాజశేఖరరెడ్డిగారికి రెండు రకాలుగా వ్యక్తిత్వాలు వున్నాయి. మామూలుగా ఎంతో కంట్రోలు చేసుకునే ప్రయత్నం చేసి, మారిపోయినట్లు ప్రయత్నం చేస్తున్నారు. నిజమైన స్వరూపం బయటకు వచ్చినప్పుడు కంట్రోలు చేయలేకపోతుంది. అందుకని ఈ నిజమైన రూపం ఆయనకు వచ్చింది – ఆయన పోడియంలోకి వచ్చింది చూసి, మేము బయపడి పోయాము. ఒక హుందాతనం ఇప్పుడే కాదు ఎప్పుడూ కావాలి. ఒక హౌసులో ప్రతిపక్ష నాయకుడిగా మెంబర్సుకు చెప్పాల్సిందిపోయి ఆయనే దౌర్జన్యంగా రావడం ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదు. ఒక లీడరు ఆఫ్‌ది హౌస్‌గా ఇంటర్‌వీన్ కావాల్సి వచ్చినప్పుడు హౌసు లో చెప్పాల్సినప్పుడు స్పీకరుగారు రూలింగు ఇచ్చిన తరువాత కూడా అడ్డు పడడం న్యాయం కాదు. రాజశేఖరరెడ్డిగారిని చూస్తే, నాకు అర్థం కావడం లేదు. ఏమి మాట్లాడుతాడో, ఎటు తిరుగుతాడో అర్థం కావడం లేదు. ఇక్కడ కూర్చోవాల్సి వస్తుంది అంటె ప్రజల కోసం ఇక్కడ వున్నాం కాబట్టి, దయచేసి

భాష మార్చుకోండి? మైసూరారెడ్డిగారు మాట్లాడారు – రాష్ట్రానికి అన్యాయం జరిగినప్పుడు పార్టీలకు అతీతంగా, అందరూ కలసికట్టుగా రావలసిన అవసరం వుంది . అందుకని ఆ మాటచెప్పాను . ఒక మాట మీరు అన్నారు . సోనియా గాంధిగారిని కించపరచే విధంగా మాట్లాడారని అన్నారు . మీరు రికార్డు చూడండి, వారిని ఒక్క మాట కూడా కించపరచే విధంగా మాట్లాడితే నేను క్షమాపన చెప్పడానికి సిద్ధంగా వున్నాను . ఈ రాష్ట్రానికి అన్యాయం చేసే పరిస్థితి వస్తే ఎవరిని లెక్క చేయను . తప్పకుండా ఈ రాష్ట్ర ప్రజానీకం కోసం – అదే మాదిరిగా చెప్పుతున్నాను . ఆనాడు సోనియాగాంధిగారు మమ్మల్ని అన్నారు . ఇటీవల ప్రతిపక్షనాయకురాలిగా ప్రధానమంత్రిగారిని కలిసారు . వారు పరిపాలిస్తున్న నాలుగు రాష్ట్రాల గురించి మాట్లాడాలి . దేశం గురించి మాట్లాడాలి . ఆరు రాష్ట్రాలలో వున్న కరువు గురించి మాట్లాడాలి . చత్తిస్‌ఘడ్, ఢిల్లి, మహరాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, రాజస్తాన్‌లో కరువు వుంది . కరువును జాతీయ విపత్తుగా డిక్లేర్ చేయాలని మీ నాయకురాలు మాట్లాడితే మీరు ఒక్కరు అయినా తప్పు పట్టలేదు . కాని, ఆంధ్రప్రదేశ్‌లో సమస్యలున్నాయి, కరువు వుందని ఒక్కరు కూడా చెప్పలేకపోతే ఏమి చెప్పాలో నాకు అర్థం కావడం లేదు . మళ్లీ – మాట్లాడితే ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ డబ్బులు ఇచ్చారు – వివక్ష చూపారుఇది మంచిది కాదని మా మీద దుష్ప్రచారం చేయడం జరుగుతోంది . ఆంధ్ర రాష్ట్రంలో ఇక్కడ ప్రతి ఒక్కరూ కూడా ఒక్కటి కావలసిన అవసరం వుందని తెలియచేస్తున్నాను . మీరు కాంగ్రెసుకావచ్చు , బిజెపి కావచ్చు , సిపిఎం కావచ్చు, కాని అందరూ ఒకటి అయి, రాష్ట్ర ప్రజల కోసం పోరాడవలసిన అవసరం వుంది . వేరే రాష్ట్రాలను చూసి నేర్చుకోవాలని తెలియచేస్తున్నాను .

మ. 12.50

వేరే రాష్ట్రాల గురించి నేర్చుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజున ప్రతిపక్షనాయకురాలు ఆ విధంగా చేస్తే, ఇక్కడ వీరు కూర్చుని ఇంకొక విధంగా పనికి ఆహార పథకం విషయంలో అడ్డం కొడుతున్నారు. ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమం జరగరాదనే ధ్యేయంతో చేస్తున్నారు. పనులలో తప్పు ఉంటే దాని మీద యాక్షన్ తీసుకుంటాము. పనులలో తప్పులు ఉంటే చెప్పమని అన్నాము. దాని మీద చర్య తీసుకుంటాము. మా వారే తప్పు చేస్తున్నారు అన్నట్లు వారు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ వారు కూడా తప్పు చేశారు. మా వాళ్ల కంటే ఎక్కువ తప్పులు వారి వద్దనే ఉన్నాయి. ప్రతిపక్షనాయకులు మాట్లాడుతున్నారు. రాజశేఖర రెడ్డి గారి తోటకు రోడ్డు వేసుకున్నారు. ఏం చెప్పాలి? ఆయన వీకర్ సెక్షనా? ఈ పథకం వారి తోటకు రోడ్డు వేసుకోడానికి కాదు, పేదల కోసం పెట్టారు. ఆ విధంగా మిస్‌యూజ్ చేసి, '' నేను మాత్రం బ్రహ్మాండం, మిగతా వారే తప్పులు చేస్తున్నారు'' అంటే ఏమనాలి? రోశయ్యగారు ప్రధాన మంత్రి గారికి లెటర్ వ్రాస్తారు. ఆయన అందరు ముఖ్యమంత్రులకు లెటర్స్ వ్రాసి రెచ్చగొడతారు. పనికి ఆహార పథకం మీద హనుమంతరావుగారు ఢిల్లీలో ధర్నాలు చేస్తారు. కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ టీమ్ వస్తే, వారి ఎం.ఎల్.ఎలు వారికి మెమొరాండం ఇస్తారు. ఇవన్నీ కాదని కోర్టులకు పోతారు. రాష్ట్రంలో ఎక్కడయినా వర్క్స్‌లో తప్పు ఉంటే చెప్పండి, యాక్షన్ తీసుకుంటాము అంటే అది కాకుండా '' ఇంట్లో ఎలుకలున్నాయని ఇల్లు తగలబెట్టుకునే'' పరిస్థితి ఉందంటే, ప్రజలు వారిని నమ్మరు. తప్పులుంటే కరెక్ట్ చేసుకుందాము. పనికి ఆహార పథకంలో తప్పులు చేస్తే అందరి మీదా చర్య తీసుకుంటాము. పార్టీలకు అతీతంగా అందరి మీదా చర్య తీసుకుంటాము. ఎవరు తప్పు చేసినా చర్య తీసుకుంటాము. వదిలిపెట్టే ప్రసక్తే లేదు. అంతే కానీ ఈ రాష్ట్రానికి అన్యాయం చేసే పరిస్థితి చెయ్యవద్దని మనవి చేసుకుంటున్నాను.రాష్ట్ర ప్రజలు వాచ్ చేస్తున్నారు. ఇప్పటికయినా సరే రాష్ట్ర ప్రజల కోసం ముందుకు పోవడానికి రాష్ట్రాన్ని పరిగణనలోకి తీసుకుని మాట్లాడాలని కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి సభలలో కొందరు తెలివి తప్పి పోవడం, మూర్ఛ పోవడం మామూలుగా జరుగుతోంది. అదృష్టవశాత్తు ఇక్కడెవరికీ శోష రాలేదు. ముఖ్యమంత్రి గారు అన్నారు. నేను వెల్ లోకి వచ్చి, దౌర్జన్యం చేశానని అన్నారు. నేను వెల్ లోకి వచ్చి ఎంత వరకూ దౌర్జన్యం చేశాను చెప్పండి.

(ఇంటరప్షన్స్)

మీరూ చూశారు. అందరూ చూశారు. ముఖ్యమంత్రిగారికి నన్ను చూస్తే భయమట. ఆయన రామారావుగారిని చూసే భయపడలేదు. మమ్మల్ని చూసి ఎందుకు భయపడతారు? మమ్మల్ని గురించి కానీ రామారావుగారి గురించి కానీ భయపడే పని లేదు. అన్నార్తులైన రైతులకు, రైతు కూలీలకు భయపడండి. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతు కూలీల కుటుంబాలకు సంబంధించిన విధవలకు, అన్నమో రామచంద్రా అని అడుగుతున్న వారికి భయపడాలి. వారి ఉసురు తగులుతుందేమోననే ఆలోచనకు భయపడాలి. అంతే కానీ పార్లమెంటరీ సాంప్రదాయాల గురించి ఇక్కడ గల చాలా మంది కంటే నాకు బాగా తెలుసు, I am sorry to say. ఇదే హౌస్‌లో ఇంతకు ముందు కూడా మాట్లాడాను. '' ఆయన వీకర్ సెక్షన్‌కి సంబంధించిన వారా, ఆయన తోటకు పనికి ఆహార పథకం కింద రోడ్డు వేయించుకున్నారు'' అన్నారు.దీని గురించి ఇంతకు ముందు కూడా ఇక్కడ చెప్పాను. వినండి ముఖ్యమంత్రి గారూ. ''రాజశేఖర రెడ్డిగారు వీకర్ సెక్షన్ మనిషా'' అన్నారు. పనికి ఆహారం పథకంలో తోటకు రోడ్డు వేసుకోవడం కాదు. వాటర్ కన్సర్వేషన్ కోసం నా తోట వద్ద పని జరిగినప్పుడు వేశారన్నాను. అది తప్పయితే, ఆ పని శాంక్షన్ చెయ్యడం తప్పయితే, చేసిన వారిని అనండి. చేసిన పనిలో క్వాలిటీ విషయంలో తప్పు జరిగితే చేసిన వారిని అడగండి. ఊరికే పని శాంక్షన్ చేసి, ఎగ్జిక్యూట్ చేస్తే, పనిలోతప్పు జరిగితే, ఫ్రాడ్ జరిగితే చర్య తీసుకోండి. ప్రభుత్వం మీది. అధికారులున్నారు. తప్పు చేసిన వారి మీద చర్య తీసుకునే శక్తి మీకు లేదా? అసమర్థులా? సరే. విషయానికి వద్దాము. ముఖ్యమంత్రిగారు అన్నారు. ఎక్కడయినా పొలాలు ఎండిపోతుంటే ......

( డా. ఎన్. జనార్ధన రెడ్డి నుండి అంతరాయం)

వారి పొలాలు ఎండిపోతే బావులలో, బోర్స్‌లో నీరు లేక ఎండిపోవచ్చు కానీ కరెంటు సక్రమంగా రాక ఎండిపోవడం కాదు అని వారు సెలవిచ్చారు. నేను ఇంతకు ముందే చెప్పాను. ముఖ్యమంత్రి గారి మాదిరిగా రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో తిరగడానికి నాకు అవకాశం లేదు. కానీ కొంత తిరిగినప్పుడు కనిపించినవి చెబుతాను. సెప్టెంబర్, 29వ తేదీన తుంగతుర్తి నియోజక వర్గంలో తిరుమలగిరి వద్ద నోముల వీరయ్య అనే రైతు నేను ఆ దారిలో పోతుంటే కనపడ్డాడు. ఒక బలహీనమైన రైతు. చాలా దిగాలుగా తాను, తన భార్య, కూతురు తన వరి పొలంలో నిలబడి ఉన్నారు. వారిని చూశాను. కారు ఆపి, వారి పొలంలోకి నడిచి వెళ్లాను. ఎందుకు చెబుతున్నానంటే నడిస్తే బురద అవుతుంది. అక్కడకు నడిచి వెళ్లే పరిస్థితి ఉందంటే బురద కూడా లేదు. సబ్‌స్టేషన్ ఆ పొలానికి 100 గజాల దూరంలో ఉంది. పొలం నుండి సబ్‌స్టేషన్ కనిపిస్తుంది. పరిస్థితి ఏమిటంటే, వీరయ్య అంటారు, వారిది కూడా మన నోముల నర్సింహయ్యగారి ఇంటిపేరే – ఆయన అంటారు, తనకున్న కమతం రెండు ఎకరాలని, దాదాపు రు. 25 వేలు సొసైటీ నుండి కాకుండా బయట అప్పు చేసి పొలంలో పెట్టానని అన్నారు. ఏ రోజునా కరెంటు రెండు గంటలు కూడా రావడం లేదని, పగలు కానీ రాత్రి కానీ ఇంటికి సంబంధించిన వారు ఉంటూనే ఉన్నారని చెప్పారు. 24 గంటల పాటూ పొలంలోనే ఉన్నా, పొలాన్ని రక్షించుకునే పరిస్థితి లేదని చెప్పారు. సబ్‌స్టేషన్ కళ్ల ముందే ఉన్నా, సబ్‌స్టేషన్‌కు కూడా కరెంటు రావడం లేదని అంటున్నారని, మా పరిస్థితి ఏమిటని, పొలం ఎండిపోయిన తరువాత బ్రతికి ఏం ప్రయోజనమనీ అన్నారు. ఇంచుమించు ఆత్మహత్య చేసుకునే పరిస్థితిలో ఉన్నారు. నేను వారికేవో నాలుగు మాటలు చెప్పి నచ్చచెప్పాను. దేవుడి దయ వల్ల వర్షాలు వస్తాయని, అధైర్యపడవద్దనీ చెప్పాను. సెప్టెంబర్ 30వ తేదీన నల్గొండ జిల్లాలోని దేవరకొండలో 'తారువ్య' అనే ఎస్.టి రైతు భార్య మేము అటు వైపున ప్రయాణిస్తుంటే మా వద్దకు వచ్చి చెప్పింది. కేవలం అప్పటికి ఆరు రోజుల క్రితం అంటే 24వ తేదీ నాడు తన భర్త పొలానికి వెళ్లి అక్కడ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పింది. వారికున్న రెండు ఎకరాల భూమికి సంబంధించి, వరి పొలానికి రు. 18 వేలకు పైబడి అప్పు తెచ్చి, పెట్టుబడి పెట్టారు. కేవలం కరెంటు రాని ఒకే ఒక్క కారణంతో పొలం నిట్టనిలువునా ఎండిపోయిందని, ఈ రోజు కరెంటు వస్తుంది, ఈ రోజు వస్తుందని చెప్పి ప్రతి రోజూ ఎదురు చూశామనీ, పొలం ఎండిపోతుంటే, రాత్రయినా పొలానికి కరెంటు వస్తుందేమోనని అతను వెళ్లి, ఆ రోజు కూడా రాకపోతే, ఇంక బతికేం ప్రయోజనం లేదనే ఒకే ఒక ఆలోచనతో పురుగుల మందు తాగి చనిపోయారని చెప్పింది.

మ.1.00

30 వ తారీఖున నాకు చెప్పింది. నన్ను ఏమి చేయమంటారు? నాకు ఒక కూతురు, కొడుకు ఉన్నారు. ఇద్దరూ చిన్న పిల్లలు. వారు పనులు చేసే పరిస్థితులలో లేరు. నాకు ఉన్న పొలం కూడా అప్పుల వారు తీసుకు పోతారు నేను ఎలా బ్రతకను అని ఒక షెడ్యూల్డ్ కులానికి చెందిన మహిళ చెప్పిన మాటలు వింటే నిజంగా కడుపు తరుక్కు పోయింది. మనం ఏదో ఇక్కడ మాట్లాడుకోవడం, ప్రభుత్వం తప్పులు చేసింది అని మేము అనడం, మేము తప్పు చేయలేదని మీరు చెప్పడం కాదు. సమస్య చాలా తీవ్రంగా ఉంది. మేము అనడమే కాదు. ఇంత భయంకరమైన పరిస్థితులు ఉన్నాయని ప్రతి రోజు వార్తా పత్రికలలో పుంఖాను పుంఖలుగా వస్తున్నాయి. నేను ఏదొ ఈ రెండు సంఘటనలు చెప్పడం కాదు. అబద్ధాలను, సత్య దూరాలను చిత్రీకరించే ప్రయత్నం చేసినా అది ఇక్కడ చెల్లు బాటు కాదు. కాని ఉన్న వాస్తవాలను ప్రజలకు సంబంధించిన ఇబ్బందులను ఈ సభ ద్వారా ప్రపంచ దృష్టికి,ఈప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చి ఉన్న పరిస్థితులను రెట్టిపై చేయవలసిన బాధ్యత ఉందని మేము మీకు చెప్పకపోతే రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా మా బాధ్యతలను మేము నెరవేర్చినట్లు కాదు.

కరవుతో ఆత్మహత్య చేసుకుంటున్న బలహీన వర్గాల వారు, ఎస్.సిలు, ఎస్టిలు, సన్నకారు, చిన్నకారు, సాధారణ రైతులు తనకు ఉన్న యావత్ పెట్టుబడులు పెట్టి అవి ఎండకు ఆవిరైపోతే, గంగలో కలసిపోతే ఏం చేస్తాడు? తాను చచ్చిపోతే భార్యా బిడ్డలు బ్రతక లేరని తెలిసి కూడా, వారిని ఆదుకునే దిక్కు ఉండదని తెలిసి కూడా అతను ఆత్మహత్య చేసుకుంటూ ఉంటే వీటిని మనం సీరియస్‌గా తీసుకోకపోతే ఇది న్యాయం కాదు. ఇదంతా ఎందుకు జరిగింది? మీరు తప్పని సరిగా రోజుకు 9 గంటలు కరెంటు ఇస్తామని అన్నారు. మీరు చేసిన వాగ్దానం పైన, హామీ పైన వారు పైర్లు వేసుకుంటే – అధ్యక్షా, నేను అడుగుతున్నాను. మీకు ఏదో ఒక విధంగా మీకు సంబంధించిన పబ్లిసిటీ మీకు ముఖ్యం. ఆగస్టు 15 వ తేదీ నుంచి అన్ని గ్రామాలకు 24 గంటలు నిరంతరం కరెంటు ఇస్తామని ముఖ్యమంత్రి గారు, సుబ్బారాయుడు గారు ఇద్దరూ కూడా పేపరు ప్రకటనలు ఇచ్చారు. నేను అడుగుతున్నాను – పవర్ దండిగా ఉంటే, పవర్ కావలసినంత ఉంటె 24 గంటలూ ఇవ్వండి. కరెంటు తక్కువ ఉన్నప్పుడు ఎక్కడ ఇవ్వాలి, ఎక్కడ ఇవ్వవలసిన అవసరం ఉంది, ఎక్కడ లేదు అన్న విషయాన్ని ఆలోచన చేసుకోవలసిన పరిస్థితి మీకు ఉన్నదా, లేదా? మీరు ఆగస్టు 15 వ తేదీ నుంచి నిరంతరం 24 గంటలు ఇచ్చే కార్యక్రమం చేస్తాము అని అంతకు ముందు నెల రోజుల నుంచే ఎనౌన్స్ చేశారు. ఆగస్టు నుంచి మనకు వర్షా కాలం, వర్షాలు బాగా వస్తాయి హైడల్ ప్రాజెక్ట్స్ పూర్తి ప్రొడక్షన్‌లో ఉంటాయని తప్పనిసరిగా ఇవ్వాలనే ఆలోచనతో చేశారు. అది తప్పు అనడం లేదు. కాని మీరు అనుకున్న మేరకు వర్షాలు లేవు. మీరు చెప్పిన మాట నిల బెట్టుకోవాలని ఉన్న హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులలో ఉన్న నీరు పూర్తిగా తీసి వేశారు. వాటిలో ఉన్న నీళ్లు అంతా తీసి వేసైనా సరే ఎలక్ట్రిసిటీ జనరేట్ చేయాలి అనుకున్నారు. మొదలు పెట్టారు. రెండు, మూడు రోజులు బాగానే ఇచ్చారు. రావలసిన వర్షాలు రాలేదు. ఉన్న నీళ్లు అయిపోయాయి. ఇప్పుడు ఏమి చేయాలి? ఇప్పుడు ఏదో ఒక విధంగా రైతులకు సంబంధించి 9 గంటలైనా కరెంటు ఇచ్చే కార్యక్రమం చేయవలసిన అవసరం ఉందన్న ఆలోచన మీకు రాలేదు. అది ప్రధానంగా మీకు కనపడలేదు. రైతుకు 9 గంటలు ఇచ్చినా హెచ్‌పి కి రు.450, 550 లో స్లాబ్ రేటు ఉంది. రెండు గంటలు ఇచ్చినా రు. 400 లో 500 లో స్లాబ్ రేటు ఉంది. కాని ఎక్కడైక్కడైతే మీటర్ తిరుగుతుందో, కమర్షియల్ కాని, డొమెస్టిక్ కాని, ఇండస్ట్రీస్ కాని వీటికి సంబంధించిన అన్ని మీటర్లు కరెంటు ఎంత ఎక్కువ ఇవ్వగలిగితే అంత ఎక్కువగా ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఆదాయం వస్తుందని చేశారు తప్ప రైతు ఏ విధంగా నష్టపోతున్నారో ఆలోచన చేయలేదు. రైతు తను పెట్టిన పెట్టుబడులు పోతే అతను ఏమైపోతాడు, అతను బ్రతకడానికి అవకాశం ఉండదే అన్న ఆలోచన ఎందుకు చేయలేదు? నథింగ్ అదర్‌వైజ్. మీకు ప్రధానంగా అది కనపడలేదు. మీటర్ ఎక్కడ తిరుగుతుందో అక్కడ ఆదాయం వస్తుందని ఆలోచన చేశారు. ఇది తప్పు అన్న విషయం గమనించండి.

మొత్తం మీద కరవు రావడానికి కారణం వాతావరణంలోని ఇబ్బందులు. వర్షాలు సరిగా రాకపోవడం, ఉన్న వనరులను సక్రమంగా వాడుకోకపోవడం జరిగింది. ఆగస్టు 15 నుంచి ఉన్న నీరు వదిలేశారు. కనీసం సెప్టెంబర్ మాసంలో నీరు ఇవ్వలేదు. నాగార్జునసాగర్ కెనాల్స్ క్రింద రైతులకు నీరు ఇవ్వవలసిన అవసరం ఉందని ఆ ప్రాంతానికి సంబంధించిన రైతులు గట్టిగా ఉద్యమాలు చేస్తే, నల్గొండ జిల్లాకు సంబంధించిన శాసన సభ్యుడు ప్రభుత్వ దృష్టిని గట్టిగా అటు మళ్లించాలని కృష్ణమ్మతల్లికి తల నీలాలు సమర్పించారు. ఇంత చేసినా ఏమైంది? ఆ ప్రాంతానికి ఎన్నికైన ప్రజాప్రతినిధులు, ఆర్. శ్రీనివాస్, రైతుల గురించి ప్రభుత్వం పైన వత్తిడి తీసుకు రావడానికి తన వీలయినంత ప్రయత్నం చేశాడు. ప్రభుత్వం అయితే ఖచ్చితంగా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఏ మేరకు నీళ్లు ఇవ్వగలుగుతాము, ఉన్న పరిస్థితులు ఏమిటి అన్న ఆలోచన చేయకుండా వత్తిడులు వచ్చాయి కాబట్టి రెండు, మూడు లక్షల ఎకరాలకు కుడి, ఎడమ కాలువల క్రింద నీళ్లు ఇచ్చిన తరువాత మొదటి తడి నారు మళ్లు వేసుకున్న తరువాత చేతులు ఎత్తివేశారు. వేసిన మళ్లు నిట్టనిలువునా ఎండిపోయాయి. ప్రతి ఎకరానికి కనీసం మూడు నుంచి నాలుగు వేలు రైతులు పెట్టుబడులు పెట్టారు. బీద రైతు పెట్టిన పెట్టుబడి నిట్టనిలువునా ఎండిపోతుంటే మేము కళ్లారా చూశాము. నల్గొండ జిల్లాకు సంబంధించిన శాసన సభ్యులు చాలా మంది ప్రజాప్రతినిధులు, ఎమ్‌పి లు కూడా వెళ్లి చూశాము. ఎంత బాధ అంటే కడుపు తరుక్కు పోతుంది. మొత్తం పెట్టిన పెట్టుబడి అంతా హరించుకుపోతే వారు బతకడానికి ఏ విధంగా అవకాశం ఉంటుంది అన్న విషయాన్ని గమనించుకోలేకపోతే మీ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తున్నారా? మీకు ఏది అవసరం, ఏది అవసరం లేదు అన్న విషయాన్ని చూస్తున్నారా? ప్రభుత్వంలో ఉన్న వారు ఇటువంటి ప్రతి ఆలోచనా చేయవలసిన అవసరం ఉన్నదా, లేదా అన్న విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను.
మ.1.10

(శ్రీ ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఈ సంవత్సరమైతే కొంచెము భయంకరమైన, విపరీతమైన కరవువచ్చింది. కానీ ఏ ఒక్క సంవత్సరమైనా కరవు రాకపోతే ఆశ్చర్యపడాలి. కరవు రావడంతో దానికి సంబంధించిన సహాయక చర్యలు తీసుకోవాలనే ఆలోచన నూటికి నూరుపాళ్లు ప్రభుత్వం మదిలో మెదలవలసిన అవసరం వున్నదని మనవిచేస్తున్నాను. నాకు తెలిసి ఈ మధ్య కాలంలో 2000-2001 సంవత్సరంలో బాగానే వర్షాలు పడి, పంటలు బాగానే పండాయి. అంతకు ముందు 1996వ సంవత్సరంలో బాగానే వర్షాలు పడ్డాయి. పంటలు బాగానే పండాయి. అది తప్ప ఈ పది సంవత్సరాలలో ఎనిమిది సంవత్సరాలు ఇదే విధమైన పరిస్థితి వుంటే అలాంటి పరిస్థితులను అధిగమించడాకి ప్రభుత్వం ఏ మేరకు ఆలోచన చేస్తుందనే విషయాన్ని గమనించుకోవలసిన అవసరం వుందా, లేదా? ఒకవేళ ప్రభుత్వానికే గమనం లేకపోతే చెప్పవలసిన అవసరం, బాధ్యత మాకు వుందా, లేదా అనేది వారే సెలవివ్వాలి. ముఖ్యమంత్రిగారు ఏమో వీలున్నప్పుడల్లా విజన్ 2020 గురించి మాట్లాడుతారు. తమకు చాలా దూరదృష్టి వున్నదంటారు. ఈ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేయాలి, ఈ రాష్ట్రంలో బీద తనాన్ని పూర్తిగా లేకుండా చేయాలి, ఈ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి కావలసిన విధంగా ఉద్యోగం కానీ, వారికి బ్రతుకుతెరువు కానీ వుండేటట్లు చూడవలసిన అవసరం వున్నది, అదే తన దృష్టి, తన ఆలోచన అంటారు. విజన్‌కు సంబంధించిన అర్థాన్ని శంకరనారాయణగారి ఇంగ్లీషు, తెలుగు డిక్షనరీలో చూశాను. విజన్ అంటే వారు చెప్పిన అర్థం దృష్టి, చూపు, ఛాయ, మాయ, మనస్సు దృష్టి, స్వప్న దర్శనం, దర్శన కోణం, సాక్షాద్దర్శం. ఇందులో ఛాయ, మాయ, మనస్సు దృష్టి, స్వప్న దర్శనం ఇవన్నీ మాయలు చేయడం ముఖ్యమంత్రిగారికి బాగా వర్తిస్తుంది. అలాగే సి.డి.లలోను, ఇంగ్లీషు, తెలుగు డిక్షనరీలలోను కూడా స్వప్న దర్శనం అనే పద్ధతిలో చెప్పారు. హి ఈజ్ డ్రీమింగ్ ఫర్ ఎ బెటర్ స్టేట్. అందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఆలోచన వుండవలసినదే. కానీ ఈ రాష్ట్రంలో 75 శాతం పూర్తిగా గ్రామాలలో రైతులు, రైతు కూలీలు, చేతి వృత్తుల వారు వున్నారు. వారి ఆర్థిక, సాంఘిక పరిస్థితులలో మేలు జరగనంత వరకు, నూటికి డెబ్బది ఐదు శాతం ప్రజలు ఆర్థికంగా బాగు పడనంతవరకు ఏ విధంగా మిగిలిన రంగాలు బాగు పడతాయనే ఆలోచన ఎందుకు చేయడం లేదు? వాళ్లకు కొనుగోలు శక్తి పెరగాలి. వాళ్లకు కావలసిన పెట్టుబడులు ఏర్పాటు చేయాలి. వాళ్లు సక్రమంగా పండించుకోవలసిన పంటలకు ఎన్ని

రకాలైన మేళ్లు ప్రభుత్వం చేయగలుగుతుందో అన్ని రకాలైన మేళ్లు ఖచ్చితంగా చేసేటట్లు ఏర్పాటు చేయించాలి. అన్నిటికంటే ఎక్కువ ప్రాధాన్యత వుండాలి.

ముఖ్యమంత్రిగారు చైనా గురించి ప్రతి రోజు మాట్లాడుతూనే వుంటారు. చైనా గురించి మాట్లాడేటప్పుడు గడచిన మూడు దశాబ్దాలు వారు వ్యవసాయ రంగానికి, సేద్యపు నీటి రంగానికి ఇచ్చిన ప్రాధాన్యతను ఎందుకు ఉదాహరణగా తీసుకోవడం లేదు? వాళ్లు అవసరమైన మేరకు డెపిసిట్ ఫైనాన్సింగ్‌కైనా పోయి వాళ్లకున్న మొత్తం ప్రాజెక్టులన్నిటిని కూడా 15 సంవత్సరాలలో పూర్తి చేసుకుని, వాళ్లకున్న పర్ ఎకర్ ప్రొడక్టివిటీని విపరీతంగా పెంచుకున్నారు. వాళ్ల ప్రొడెక్టివిటీ మనకంటే 250 శాతం పెరిగింది. మనం ఏమో ఎక్కడ వేసిన గొంగళి అక్కడేవుంది అన్నట్లుగా, వున్నచోటే నిశ్శబ్దంగా వున్నాము. దీని గురించి ఆలోచన చేయవలసిన అవసరం లేదా అని అడుగుతున్నాను. చైనా అంత దూరం ఎందుకు. మన ప్రక్కన వున్న తమిళనాడు రాష్ట్రం మొన్న మొన్నటి దాకా కూడా మన దగ్గర నుంచి బియ్యం తీసుకున్నారు. ఇవాళ మాత్రం మీ బియ్యం మాకు అవసరం లేదు, బియ్యం లో మేము స్వయం సమృద్ధి సాధించామని అంటున్నారు. వాటికి సంబంధించిన ప్రొడక్టివిటీ రేట్స్, బియ్యంలో మనలను అధిగమించారు. కనీసం వాటిని గురించి కూడా మనం ఎందుకు ఆలోచన చేయడం లేదని నేను అడుగుతున్నాను. ఎప్పుడైతే వ్యవసాయ రంగం బాగా అభివృద్ధి చెందగలుగుతుందో అప్పుడే మిగిలిన అన్ని రంగాలు కూడా అదే విధంగా పెరుగుతాయి. టాటానో, బిర్లానో, రిలయన్స్ వారో, వారు ఒక్కరే పెరిగితే, వారు ఒక్కరే ఆర్థికంగా సంపాదించుకుంటే రిలయన్స్‌కు సంబంధించిన వార్షిక ఆదాయం టర్నోవర్ కాదు సుమా వట్టి లాభం ఒక్కటే సంవత్సరానికి నాలుగు వేల కోట్ల రూపాయలైతే వాళ్లు ఒక్కరే నాలుగు వేల కోట్ల రూపాయల ఫ్యాన్లు కానీ లేకపోతే ఏర్‌కండిషన్లు కానీ, లేకపోతే టి.వి.లు కానీ, సైకిళ్లు కానీ మరొకటి కానీ కొనలేరు. వాళ్లు ఒక్కరు పెరిగితే లాభం లేదు. గ్రామాలలోని బీద ప్రజలు ఆర్థికంగా ముందుకు వెళ్లినప్పుడే అందరికి మేలు జరుగుతుంది. ఈవన్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కుడా పెరగడానికి అవకాశం వున్నది. అగ్రికల్చరల్ ఇండస్ట్రీ బాగా వున్నప్పుడే దాని సర్వీసు పెరుగుతుంది. దాని గురించి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఆలోచన చేయడం లేదని నేను అడుగుతున్నాను.

రాష్ట్రంలో మొత్తం మీద దాదాపు కోటి హెక్టార్లు వ్యవసాయ భూమి అయితే అందులో 45 శాతం భూమికి ఏదో ఒక విధమైన ఇరిగేషన్ ఫెసిలిటీస్ వున్నాయి. మిగిలిన 55 శాతం పూర్తిగా మెట్ట వ్యవసాయం. నా కళ్లారా చూసాను. గడచిన కొన్ని సంవత్సరాలుగా రోజూ చూస్తూనే వున్నాము. మెట్ట వ్యవసాయం చేసుకోవడం పూర్తిగా లాటరీ ఆడటమో, జూదం ఆడడం లాగా వున్నది తప్ప మరేమీ కాదు. ఏ కొంచెము కూడా వేసిన విత్తనాలు, మన పెట్టుబడులు వెనక్కు వస్తాయనే నమ్మకం ఏ కొంచెము కూడా రైతాంగాకి లేకుండా పోయిందనే విషయాన్ని ప్రతి ఒక్కరు ఒప్పుకోవాలి. అలాంటి పరిస్థితులలో 55 శాతం పూర్తిగా మెట్ట వ్యవసాయం అయితే దానిని ఆదుకోవలసిన అవసరం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వుందా, లేదా అని అడుగుతున్నాను. వర్షాలు ఏదో ఒక టైమ్‌లో వస్తున్నాయి కానీ సరియైన సీజన్‌లో రావడం లేదు. రామరాజ్యంలో వర్షాకాలంలో ప్రతి నెలకు మూడు వర్షాలు వచేవట. ఇది ఏదో రామరాజ్యం కాదని మరొక రాజ్యం అని నేను ఇప్పుడు మాట్లాడడం లేదు. మొత్తం మీద పర్యావరణం బాగా దెబ్బతిన్నది. ఈ సంవత్సరం జూన్ నెల మొదటి తారీఖు నుండి 13వ తారీఖు వరకు వర్షాలు పడ్డాయి. మెజారిటీ ప్రాంతాలలో విత్తనాలు వేసుకున్నారు. కానీ జూన్ నెల 15వ తారీఖు నుంచి 35, 40 రోజు పూర్తిగా వర్షాలు పడకపోతే మరి మెట్ట వ్యవసాయంతో ఎలా బ్రతకగలరనేది ఆలోచన చేయకపోతే ఎలా అని అడుగుతున్నాను. ఈ 55 లక్షల హెక్టార్లను ట్యాప్ చేయగలిగితే మంచిది. గ్రౌండ్ వాటర్ ఎవైలబిలిటీ చాలా వున్నది. ఆ గ్రౌండ్ వాటర్‌ను రైతు అవసరమైన మేరకు పైరుకు తీసుకోవచ్చు. ఆ ప్రయత్నం ప్రభుత్వం ఎందుకు చేయడం లేదని అడుగుతున్నాను. ఆ మేరకు చేసినా ఆ ప్రాంతాలకు సంబంధించి ఆర్థిక విప్లవం మాదిరి వస్తుంది. ఆ కార్యక్రమాన్ని గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదు?

ఈ రాష్ట్రంలో గడచిన 20 సంవత్సరాలలో మేజర్, మీడియం ఇరిగేషన్‌కు సంబంధించి కాల్వల ద్వారా, మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన చెరువుల ద్వారా చేసే వ్యవసాయం మొత్తం మీద 9 లక్షల ఎకరాలు తగ్గిపోయింది. మరి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమో గడచిన 7 సంవత్సరాలలోను 8 వేల కోట్ల రూపాయలు పట్టి సేద్యపు నీటి రంగానికి ఖర్చు పెడుతున్నామని అంటున్నారు. మరి ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 9 లక్షల ఎకరాలకు నీటిపారుదల తగ్గితే అది వారి ఘనకీర్తా అని నేను అడుగుతున్నాను. మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే ఈ 20 సంవత్సరాలలో కేవలం బోర్ బావుల క్రింద, మామూలు బావుల క్రింద 27 1/2 లక్షల ఎకరాలు అడిషనల్‌గా సాగుదల క్రిందకు వచ్చింది. దీని ఘనత ఎవరికి రావాలి? నూటికి నూరు పాళ్లు రైతుకే రావాలి. ఆ రైతు బావి త్రవ్వుకున్నాడు. బోర్ వేసుకున్నాడు. ప్రభుత్వం ఏమో గడచిన 7 సంవత్సరాలలో 8 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 9 లక్షల ఎకరాలలో అంతకుముందు పారుతున్న నీటిపారుదల సౌకర్యాన్ని తగ్గించి వేస్తే రైతు ఏమో తనకున్న చాలా తక్కువ పెట్టుబడితో 27 1/2 లక్షల ఎకరాలు క్రొత్తగా వ్యవసాయం క్రిందకు తీసుకువస్తే ఆ రైతుకు మీరు చేస్తున్నది ఏమిటి? కనీసం 9 గంటలు కరెంటు ఇస్తామని ఇచ్చారా? ఎన్నికలు వచ్చిన ప్రతి సారీ 9 గంటలు కరెంట్ ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెబుతారు. 1996వ సంవత్సరంలో, 1998వ సంవత్సరంలో మరియు 1999వ సంవత్సరంలో చెప్పారు. ఎన్నికల ప్రణాళికలలో వున్నాయి. ప్రతి సంవత్సరం 50 వేల లక్షల క్రొత్త ఎలక్ట్రికల్ పంపు సెట్లను ఎనర్జయిజ్ చేస్తామని, క్రొత్త ఎలక్ట్రికల్ కనెక్షన్స్ ఇప్పిస్తామని అంటున్నారు. రైతు ఎక్కడైనా ఇల్లీగల్‌గా కానీ , టాప్ చేసిన విషయంలోను, రెగ్యులరైజ్ చేసారు. అంతో, ఇంతో తప్ప, మీ అంతకు మీరుగా ఇరిగేషన్ కనెక్షన్ కొరకు అప్లికేషన్ పెట్టుకున్న వాళ్లకు ఏ మేరకు మీరు చెప్పిన విషయాన్ని నిర్వర్తించారు? ఇప్పుడున్న 24 లక్షల పంపు సెట్లు చాలవని అడుగుతున్నాను. ఈ రాష్ట్రం నిజంగా ప్రయోజనం చెందాలంటే 30 రోజులు,40 రోజులు, 50 రోజులు పైరు వేసిన తరువాత పైరును కాపాడుకోడానికి కనీసం 1 లేదా 2 తడులు అయినా సరే తప్పనిసరిగా నీరు ఇప్పించే కార్యక్రమాన్ని చేయకపోతే ఇది దుర్మార్గం అవుతుంది, పాపం అవుతుంది. ప్రభుత్వం చేయగలిగే కార్యక్రమాన్ని చేయకపోతే తప్పే అని మనవిచేస్తున్నాను.

మ.1.20

అందుకే ప్రతి విషయంలో యిక్కడ రాష్ట్ర ప్రభుత్వం అదే పని చేస్తోంది. మెట్ట సేద్యం అంటే చాలామందికి లెక్కలేని వ్యవహారంగా వుంది. ప్రతిరోజూ చచ్చేవాడికి ఎవడు ఏడుస్తాడు? డ్రిప్ యిరిగేషన్‌కు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా పూర్తిగా మెట్ట ప్రాంతానికి ఉపయోగపడే చోట 90 శాతం డ్రిప్ యిరిగేషన్‌లో సబ్సిడీ యిస్తున్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత సబ్సిడీని 90 శాతం నుండి 25 శాతానికి తగ్గించడం జరిగింది. ఈరోజు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ'' 25 శాతం సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం యిస్తే , నేను 25 శాతం కలిపి మొత్తం 50 శాతం సబ్సిడీ యిస్తాను'' అని అన్నారు. మాటల్లో తప్ప, చేతల్లో ఎక్కడా కనబడడంలేదు. మెట్ట వ్యవసాయానికి సంబంధించి గట్టి, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేయకపోతే, ఈ రాష్ట్రం బ్రతికి బట్ట కట్టగల పరిస్థితి లేదు. ముఖ్యంగా మెట్ట ప్రాంతానికి చెందిన రైతాంగానికి,ఒక సంవత్సరం పైరు సరిగా పండకపోతే, బర్రెల పెంపకం కానీయండి, గొర్రెల పెంపకం కానీయండి, పౌల్ట్రీ కానీయండి, వీటిలో ఏదో ఒకటి తమ పెరట్లో పెట్టుకోవడానికి చిన్న చిన్న యూనిట్స్‌గా చేసుకోవడానికి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టి, వారిని నిలబెట్టవలసిన అవసరం వుంది. మెట్ట ప్రాంత రైతాంగం గురించి ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, సేద్యపు నీటిరంగంలో మేజర్ ప్రాజెక్టులు కట్టే కార్యకమాల పట్ల మీరు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రపంచ బ్యాంకుకు మీరు యిచ్చిన వాగ్దానాల ప్రకారం , ప్రపంచ బ్యాంకుకు మేజర్ ప్రాజెక్టులు అంటే యిష్టం లేదు కనుక చిన్న చిన్న ప్రాజెక్టులు కట్టుకోండి. ''నీరు-మీరు'' లాంటి కార్యక్రమాలు చేయండి. ''నీరు –మీరు'' కార్యక్రమం ద్వారా యింకుడు గుంతలు, కాంటూర్ కందకాలు, చెక్ డ్యామ్స్ కట్టడానికి రు. 2400 కోట్లు ఖర్చు చేశారు. ఆ డబ్బంతా ఏమయిందో చెప్పగలుగుతారా అని అడుగుతున్నాను. వర్షాలు బాగా పడినప్పుడు భూగర్భనీటి మట్టం బాగా వుంటుంది. ఈ ఏడాది ఇప్పటికే 4000 బోర్స్ డ్రై అయినాయి. ''నీరు – మీరు'' కార్యక్రమం చేయండి, మంచిదే. నేను కాదనడం లేదు. But this cannot be

an alternative for major River Irrigation Projects. ఆ కార్యక్రమం మీరు చేయాలి. కానీ చేయకుండా నెగ్లెక్ట్ చేస్తున్నారు. దయచేసి మీ ఆలోచనా విధానం మారాలని మనవి చేస్తున్నాను.

గడచిన ఆరు సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగారు చేసిన వాగ్దానాల గురించి చెప్పదలచుకున్నాను. ఒక రాష్ట్ర ప్రభుత్వ అధినేతగా ముఖ్యమంత్రి స్వయంగా చేసిన వాగ్దానాలు, అంతకుముందున్న రాష్ట్ర ముఖ్యమంత్రులు చేసిన వాగ్దానాలు, వీటన్నింటిని నిలబెట్టుకోవలసిన అవసరం వుంది. ప్రజా ప్రాముఖ్యత గల వాగ్దానాలకు సంబంధించి, ప్రజల అవసరాలను బాగా తీర్చగలిగిన కార్యక్రమాలకు సంబంధించిన వాగ్దానాల విషయంలో మీరు చెప్పిన మాట నిలబెట్టుకోవలసిన అవసరం వుందని గట్టిగా చెబుతున్నాను. మేము ఏది మాట్లాడినా, మేము అపోజిషన్‌లో వున్నాము కాబట్టి, విమర్శించే ఆలోచన తప్ప మరొకటి లేదు అని ఆయనగారు లెక్కలు చెబుతున్నారు. గడచిన ఏడు సంవత్సరాల కాలంలో నాలుగువేల వాగ్దానాలను చేశారట. అందులో 45 శాతం నుండి 53 శాతం వరకు గల వాగ్దానాలను వారు పూర్తి చేశారట. 15 శాతం వాగ్దానాలు ప్రాసెస్‌లో వున్నాయట. 30 శాతం వాగ్దానాలకు సంబంధించి, చేయడానికి యిబ్బందులు వున్నాయట. చేయడానికి వీలుకావడం లేదట. కావలసింది లెక్కలు కాదు. డిటెయిల్డ్‌గా ఒక్కొక్క జిల్లాకు వెళ్లి చూశాము. ముఖ్యమంత్రిగారు ఒక్కొక్క జిల్లాలో చేసిన వాగ్దానాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ల దగ్గర రికార్డ్ ఏమి వుందనేది కూడా చూశాము. ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ కార్యక్రమాల సందర్భంగా చేసిన వాగ్దానాల వరకే రికార్డు వుంటుంది తప్ప ఎన్నికల వాగ్దానాలకు సంబంధించి వారి దగ్గర రికార్డులు వుండవు అని అన్నారు. ఉదాహరణకు మేము ప్రకాశం జిల్లాకు వెళ్లినప్పుడు చూశాము. వెలుగొండ అనే ప్రాజెక్టుకు పునాది రాయి వేశారు. దానికి సంబంధించిన వాగ్దానం కలెక్టర్స్ దగ్గర వున్న లిస్టులో లేదు. దాదాపు ప్రతి జిల్లాలో ఇదే పరిస్థితి వుంది. ముఖ్యమైన ప్రాజెక్టులకు సంబంధించి ముఖ్యమంత్రిగారు చేసిన వాగ్దానాలేవీ కలెక్టర్స్ చేసిన టేబ్లాయిడింగ్‌లో లేవు. ప్రజలకు బాగా ఎక్కువగా అవసరమైన కార్యక్రమాలు చేయాలి. వాగ్దానాల లిస్టు చెప్పి 4 వేలలో 2 వేలు చేశామనడం కాదు. ఒక చోట మురికి కాలువకు పై కప్పు వేయడమో, మరొక చోట మరుగుదొడ్లు కట్టడమో కాదు. ఫైనాన్షియల్ యిన్వాల్వ్‌మెంట్ పూర్తిగా లేనివి, ఎక్కువగా లేనివి చేశామనడం కాదు. ప్రజలకు చాలా అవసరమైన కార్యక్రమాల విషయంలో ఏమేరకు యింటరెస్ట్ చూపుతున్నారు? ప్రజలను మోసం చేసే ప్రక్రియ చేపడుతున్నారు మీరు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన మీకు వుందా, లేదా? మహబూబ్‌నగర్ జిల్లాకు కూడా వెళ్లాము. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించి, సంవత్సరాలు గడిచిపోతున్నా సాధించిందేమీ లేదు. 1999 సంవత్సరంలో ఎన్నికల ఎనౌన్స్‌మెంట్ రావడానికి నెల రోజుల ముందు కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పునాదిరాయిని ముఖ్యమంత్రి స్వయంగా వేశారు. మూడు సంవత్సరాలుగా ఆ పథకం గురించి మాట్లాడవలసిన అవసరం లేదా? ''మహబూబ్‌నగర్ జిల్లాను నేను దత్తత తీసుకుంటాను'' అని వారు అన్నారు. మీరు దత్తత తీసుకుంటున్నారో లేక మీరే దత్తత వెళ్లి అక్కడి నుండి తీసుకొచ్చుకుంటున్నారో, నాకైతే తెలియదు. నెట్టెంపాడు ప్రాజెక్టును గురించి మీరు చాలాసార్లు వాగ్దానాలు చేశారు. కానీ దాన్ని గురించి పూర్తిగా పట్టించుకోవడం లేదు. భీమా లిఫ్ట్ గురించి సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ కూడా వుంది. 20 టియంసి వాటర్ ఎలకేట్ చేయబడిన ప్రాజెక్ట్ అది. దాన్ని గురించి సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. యస్ఆర్‌యస్‌పి ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు సంబంధించి 1993సంవత్సరంలో అప్పుడున్న ముఖ్యమంత్రిగారు, అప్పుడున్న ప్రధానమంత్రిగారు పునాది రాయి వేశారు. దానికి సంబంధించిన అన్ని క్లియరెన్సులు వచ్చాయి. మీరు ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో రు. 20 కోట్లో, రు. 100 కోట్లో చూపుతున్నారు తప్ప ఎర్ర ఏగానీ కూడా ఖర్చుపెట్టడం లేదు. యస్ఆర్‌యస్‌పి ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు సంబంధించి అప్పటి ప్రధానమంత్రి పునాది రాయి వేసినా, దాన్ని పూర్తి చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అవునా, కాదా అని అడుగుతున్నాను. యస్ఆర్‌యస్‌పి స్టేజ్-2కి సంబంధించి అదిలాబాదులో రామారావుగారు పునాది రాయి వేశారు. మరొకసారి 1996లో నల్గొండ జిల్లాలోని తిరుమలగిరిలో మీరు ఎలక్షన్స్‌కు ముందు పునాది రాయి వేశారు. దానికి సంబంధించి ఏ కార్యక్రమం చేపట్టకుండా రెండు సంవత్సరాలపాటు ఆగారు. స్థానికంగా వున్న కాంగ్రెస్ మాజీ శాసనసభ్యుడు వందలమంది వాలంటీర్స్ నుండి రక్తం సేకరించి, ఆ రక్తాన్ని పునాదిరాయిపై ప్రోక్షించారు. ఆ రకంగా రక్త ప్రోక్షణ ద్వారా ప్రభుత్వంయొక్క కళ్లు తెరిపించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ప్రభుత్వం కళ్లు తెరవడం లేదు, పట్టించుకోవడం లేదు.

(ఇంటరప్షన్స్)

డా. యస్. అరుణ: ఎక్కడైనా ఆవిధంగా రక్త ప్రోక్షణ చేస్తారా? ఏమి మాట్లాడుతున్నారు మీరు?

చైర్మన్: రాజశేఖర రెడ్డిగారూ త్వరగా ముగించండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, మీరూ చూశారు. నేను సాఫీగా అరగంట మాత్రమే మాట్లాడగలిగాను. నాకు మరొక గంట టైమ్ కావాలి. కావాలంటేరేపు పెట్టుకుందాము.

చైర్మన్: రేపు తీసుకుందాము. నేను సభను రేపు ఉదయం 8.30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

( సభ 12.11.02 తేదీ, మంగళవారం ఉదయం 8.30 గంటలకు సమావేశమగుటకు గాను వాయిదాపడింది.)